
EMESCO

ఎమెస్కో సంప్రదాయ సాహితి

సారంగు తమ్మయ

వైజయంతీ విలాసము

స్వామి శివశంకర స్వామి సరళ పీఠికతో



Blank Page

ంటింట సరస్వతీ పీఠం :

ంధ్రప్రదాయ సాహితి—13

సారంగు తమ్మయ

వైజయంతీ విలాసము

(విప్రనారాయణ చరిత్రము)

ప్రకాశక :

శ్రీ స్వామీ శివశంకర స్వామీ

గౌరవ సంపాదకులు :


బొమ్మకంటి వేంకట సింగరాచార్య


బాలాంత్రపు నళినీకాంతరావు

ఓ
యం. కేపోచలం అండ్ కో
మదరాసు మచిలీపట్నం సికేంద్రాబాద్

POCKET BOOKS
EMESCO

ESS 13




3
కుటుంబ
సభ్యుల
పేర్లు
రాయండి

4

ESS. 13

EMESCO SAMPRADAAYA SAAHITI :
(EMESCO CLASSICS)

VYJAYANTHEE VILAASAMU

by

SAARANGU TAMMAYA

Publishers :

M. Seshachalam & Co.,
EMESCO POCKET BOOK
First Edition : June 1971

Cover Design :
BAPU

Printers :

WELDUN PRESS
MADRAS-21

Distributors :
ANDHRA PRADESH BOOK DISTRIBUTORS
Rastrapathi Road, Secunderabad.

Soft Cover Rs. 2.50
Library Edition Rs. 4.25

క

విషయానుక్రమణిక

ప్రకాశిక	9-10
ప్రవేశిక	11-44
పరిష్కరణము-పాఠ నిర్ణయము.	45-52
ప్రథమాశ్వాసము :	53-83

అవతారిక : ఇష్టదేవతా స్తుతి (53), పన్నిద్ద రాశ్వారులకు నతి (55), గురు వందనము (55), సుకవి నందనము (55), కుకవి నిందనము (55), కృతికర్త వంశాభివర్ణనము (56), స్వప్న సాక్షాత్కారము (59), షష్యంతములు (60).

కథా ప్రారంభము : (62), శ్రీరంగ క్షేత్ర మహిమ (62), మండగుడి యగ్రహార ప్రశస్తి (65), నారాయణాహ్వయుడగు శ్రీవైష్ణవ గృహము (66), వైష్ణవి భిక్షకు యతీంద్రుని యాక్షేపము (67), సంతానము లేమికి నాచార్యపత్ని సంతాపము (68), ఆచార్య పత్నికి స్వప్నమున శ్రీరంగని సాక్షాత్కారము (69), విప్రనారాయణ జననము (69), శ్రీవైష్ణవాచార విమల బుద్ధి (70), రంగనాథునికి విప్రనారాయణుని పుష్ప మాలా కైంకర్యము (71), విప్రనారాయణుఁడు స్వయముగఁ బెంచిన పావన తులసీ వనము (72), విప్రనారాయణుని శ్రీధర సేవా రతి (73), వసంత శోభ (73), గ్రీష్మబుతు భీష్మత (75), 'భూ వసతి నున్న రతిదేవి దేవదేవి' (76), మధుర కళా ప్రియ మధురవాణి (76), మధురా నగరీ ప్రశస్తి (77), దేవదేవీ మధురవాణుల సింగారము

(78), చోళ రాజాస్థానిలో దేవదేవి వీణా వాదన వైదుష్యము (79), దేవదేవి నృత్య ప్రదర్శనము (80), చోళ భూపతి యొనర్చిన భూరి సన్మానము (82), ఆశ్వాసాంత పద్య గద్యములు (83).

ద్వితీయాశ్వాసము : 84-114

విప్రనారాయణుని సుమారామ రామణీయకము (85), దేవదేవి మధురవాణులు విప్రనారాయణునకు ప్రొక్కుట (86), దేవదేవి పరిహాసము (87), మధురవాణి మందలింపు (87), విప్రనారాయణుని విటు నొనరింతు నని దేవదేవి ప్రగల్భములు (88), దేవదేవీ మధురవాణుల పన్నిదములు (89), అంధకార వర్ణనము (90), చంద్రోదయ వర్ణనము (92), విటీ విటుల వినోదములు (92), సూర్యోదయ వర్ణనము (93), విప్రనారాయణుని వంచింప దాసరిసానియైన దేవదేవి (94), దేవదేవి కల్లబొల్లి పలుకులు (96), వేశ్యా గర్హణము (98), దేవదేవి వైరాగ్యాభినయము (101), వేశ్యను జేరఁదీయుట వినాశ హేతు వని విప్రనారాయణుఁడు దేవదేవిని నిరాకరించుట (103), దేవదేవి వేశ్యావృత్తి నేవగించుకొనుట (103), విప్రనారాయణుఁడు తన పుష్ప మాలా కైంకర్యమున దేవదేవి సాయ మంగీకరించుట (104), ఆచార్య సేవా మహత్త్వము (106), దేవదేవి కైంకర్యము (107), దేవదేవిపై విప్రనారాయణుని కృపా పరాయణత (108), దేవదేవి శృంగార చేష్టలు (110), విప్రనారాయణుని మనోజ వికారము (111), వర్షాకాల వర్ణనము (112), ఆశ్వాసాంత పద్య గద్యములు (113).

తృతీయాశ్వాసము : 115-144

దేవదేవి యాకర్షణకు లోనైన విప్రనారాయణుఁడు (116), విప్రనారాయణుఁడు పంచాయుధ ,గురు కైంకర్యమునకు దేవదేవి

నాహ్వానించుట (116), దేవదేవి మృషా నిషేధములు (117), విప్రనారాయణుఁడు దేవదేవికి భాగవత సేవా మహా త్వము నుపదేశించుట (119), పరమ భక్త పణ్యాంగనా శృంగారము (119), దేవదేవికి విప్రనారాయణుని సపర్యలు (123), పంతము దీర్చుకొని యింటికిఁ బయనమైన దేవదేవి (124), విప్రనారాయణుని దయనీయ విరహావస్థ (124), దేవదేవి విప్రనారాయణుని దన యింటికిఁ గొనిపోవుట)125), వేశవాటీ వినోదములు (126), దేవదేవి యింట విప్ర వటుని విట వర్తనము (129), శరద్ఋతు విలాసము (130), లక్ష్మీదేవి పండుగ (131), దేవదేవీ వృద్ధ మాతల మంతనములు (132), పండుగ కానుక పెట్టని విప్రనారాయణుని వేశ్యామాత వెడలనడచుట (134), విప్రనారాయణుఁడు తులసి తోఁటకు మరలి వచ్చుట (136), విప్రనారాయణుని విరహ యాతన (137), రంగనాథునితో విప్రనారాయణుని మొఱ (140), భక్తుని యార్తి దీర్ప రంగనాథుఁడు వటు రూపమున వెడలుట (142), ఆశ్వాసాంత పద్య గద్యములు (143).

చతుర్థాశ్వాసము : 145-172

విప్రనారాయణుని శిష్యుఁడ ననుచుఁ గపట వటుఁడు వేశ్య మాతకు బంగరు గిన్నె నొసంగుట (146), వేశ్యమాత సంతోషాతిశయము (146), విప్రనారాయణుని దేవదేవి యింటికిఁ దోడితేరఁ గావేరి పయనము (150), విప్రనారాయణుని ప్రమదాతిరేకము (152), దేవదేవి యింటికి విప్రనారాయణుని రాక (153), దేవదేవి నయగారములు (154), వృద్ధవేశ్య ప్రియోక్తులు (154), విప్రనారాయణునికి వేశ్యల వివిధోపచారములు (155), శ్రీ రంగనాథాలయములోని సువర్ణ పాత్రాపహరణము (156), బంగారు పాత్రకై

తలవరి యన్వేషణము (157), అగసాలెవాఁడు దెలిపిన యాచూకి (158), దేవదేవి యింట సువర్ణ పాత్రము పట్టువడుట (159), జియ్యరు సమ్ముఖమున వేశ్యల సాక్ష్యము (161), విప్రనారాయణుని వాఙ్మాలము (161), వేశ్యమాత యంగలార్పు (162), ధర్మసభలో న్యాయ నిర్ణయము (163), విద్వత్సభా జనులు విప్రనారాయణునకు దేశ బహిష్కరణ శిక్ష విధించుట (164), శ్రీరంగని సాక్షాత్కారము (166), విప్రనారాయణ కృత రంగస్తవము (168), శ్రీరంగనాథుని లీలా వినోదము (169), వైష్ణవోత్తములు విప్రనారాయణునకు బ్రహ్మరథము పట్టుట (169), విప్రనారాయణుని సన్నుతి (170), శ్రీరంగనాథుని యనుగ్రహము (170), దేవదేవికి వైరాగ్య నిష్ఠ కలుగుట (171), ఆఖ్యానాంత పద్య గద్యములు (171).

ప్రకాశిక

ఎమెస్కో సంప్రదాయ సాహితీ ప్రచురణలలో ఇంతవరకు తెలుగు సాహిత్యంలో సువిఖ్యాతమైన పన్నెండు కావ్యాలు వెలువరించాము. మన ప్రాచీన సాహిత్యంపట్ల ఆధునిక సాహిత్య రసజ్ఞుల ఆసక్తిని, అభిరుచిని పునరుజ్జీవింపజేయటం అవసరమనీ, 'దేశభాషలందు తెలుగు లెస్స' అన్న అనుపమ ఖ్యాతికి ప్రధాన హేతువులైన ప్రాచీన కావ్యాల పరిచయం నవసాహిత్యకులకు ఆవశ్యకమనీ, దానివల్ల వారి సాహితీ రసజ్ఞత పరిపుష్టమై, తెలుగు పలుకుబడుల ఒడుపులు, ఒయ్యారాలు వారు చక్కగా గ్రహించి ఆనందించగలరనీ విద్వన్మిత్రులు మాకు చిరకాలంగా చేస్తూ వచ్చిన సూచనలను అనుసరించి ప్రారంభించిన ఈ సంప్రదాయ సాహిత్య ప్రచురణలు మేము ఆదిలో ఆశించిన మేరను మించి సహృదయామోదం పొందుతూండటం విశేషం. వివిధ పత్రికలలో వెలువడిన సమీక్షలు, సాహిత్యస్నేహితులెందరో పంపిన అభినందన లేఖలు, అన్నింటికన్నా ఈ పుస్తకాలు చురుకుగా పంపకం కావటంలో పాఠకులు, పుస్తక విక్రేతలు చూపుతూన్న ఉత్సాహం - ఈ ప్రచురణల అగత్యాన్ని, ఆదిలో సాహితీహితైషులైన విద్వాంసులు చేసిన సూచనలోని ఔచితిని నిస్సంశయంగా ధ్రువపరచటం మరొక విశేషం.

సంప్రదాయ సాహితీ ప్రచురణలను అభినందించిన కొందరు మిత్రులు మాకు కొన్ని సూచనలు కూడా చేశారు. ఈ కావ్యాలు టీకా తాత్పర్యాలతో ప్రచురిస్తే చాలినంత భాషాజ్ఞానంలేని పాఠకులకు కూడా ఉపయోగకరంగా ఉంటాయని కొందరు, కనీసం కొన్ని కఠినపదాలకైనా అర్థాలు (లఘుటీక) ఇవ్వటం మంచిదని మరికొందరు సలహా ఇచ్చారు. పీఠికలు ఆయా కాలాల్ని, కవుల్నిగురించి ప్రత్యేక

కృషి చేసిన భిన్నభిన్న విద్వాంసులచేత వ్రాయించటం మంచిదన్నది మరొక సలహా. ఈ ప్రచురణలయందు ఆదరభావంతో చేసిన ఈ సూచనలకు కృతజ్ఞులం.

అయితే, ఈ ప్రచురణల ఆశయం సాధ్యమైనంత తక్కువ వెలకు, సులభంగా చేతబట్టి చదువుకొనటానికి వీలయిన ముచ్చటైన చిన్ని సంపుటాలుగా, ముఖ్యంగా నవసాహిత్యకులకు అనువుగా, విస్తృతంగా పంపకం చేయటం - అని ఆదిలో మేము చేసిన వివరణ దృష్ట్యా ఈ సూచనల ఆచరణీయతను పరిశీలించవలసి ఉంది.

సంప్రదాయ సాహితి ప్రథమ దశకము :—(1. మనుచరిత్రము, 2. వసుచరిత్రము, 3. ఆముక్తమాల్యద, 4. పాండురంగ మాహాత్మ్యము, 5. శృంగార నైషధము, 6. పారిజాతాపహరణము, 7. శ్రీ కాళహస్తి మాహాత్మ్యము, 8. ప్రభావతీ ప్రద్యుమ్నము, 9. విజయ విలాసము, 10. హర విలాసము) - ప్రచురణ పూర్తి చేసి, వాటిపట్ల పాఠకలోకంలో వ్యక్తమయిన ఆసక్తిని పురస్కరించుకొని. ఇలాగే ఈ పరంపరలో ఇతర మహాకవుల ప్రముఖ కావ్యాలుకూడా నెలనెలా ప్రకటించ బూనుకున్నాము. ఈ ప్రణాళిక ప్రకారం పిల్లలమఱ్ఱి పిన వీరభద్రకవి శృంగార శాకుంతలము, మొల్ల రామాయణం ప్రచురించి, ఇప్పుడు సారంగు తమ్మయ వైజయంతీ విలాసము, అందిస్తున్నాము. దీని తరువాత పింగళి సూరన కళాపూర్ణోదయము రెండు సంపుటాలుగా ప్రకటించబోతున్నాము.

ఈ ప్రచురణలకు సదా మీ సహకారం ఆశిస్తూన్న

భవదీయుడు,

యం. యన్. రావు.

ప్రబోధిక

శ్రీ స్వామీ శివ శంకర స్వామి

.....

1

వైజయంతీ విలాసము హృదయంగమ మైన కావ్యము.

ఇందు ఋషులచరిత్ర గాని, రాజర్షి చరిత్ర గాని, మహా వీరుని వృత్తాంతము గాని లేదు; సామాన్యమానవుని జీవితములో ముఖ్య మైన మూడునాలుగు ఘట్టములు మాత్రము వర్ణింపబడినవి.

సామాన్యముగా ప్రబంధములలో కథా కథనము కుటిలముగా నడచి ఉపాఖ్యానములతో, అవాంతర కథలతో నిబిడీకృత మై ఉండును ఏ తాత్పర్యమున ఆ విధానము కానుపింపదు. కథా కథనము, వస్తు నిర్దేశము మొదలు నిర్వాహణము వరకును ఋజు సరణిలో నడచును. నడుమలో ఋతు వర్ణనము లున్నను కథోన్మీలనమునకు ఉద్దీపకము లై, సుదీర్ఘ ములు కాక, విసువు పుట్టింపక, సరసముగనే సాగి పోవును. కథావిధానమునకు ఆదిమధ్యాంతములు సమ ముగా నుండి తుదకు ఏకవాక్యత సమకూరును.

మానవతా చిత్రణము

భక్తిశృంగారములు బాగుగా పోషింపబడినవి. ప్రబంధము అద్భుతరస పర్యవసన్నమై తాత్పర్యార్థ ప్రధానమొచున్నది. కావ్యములో మానవత (Humanism) మనోహరముగా చిత్రింపబడి సంభావ్యశ్రేణి దాటిపోకుండ సామాన్యమానవుల హృదయములకు అత్యంతము హత్తుకొనును.

కావున ఈ కాలమున ఎల్లవారికిని - ముఖ్యముగా - యువతీ యువకులకు ఇందలి సందేశము అవశ్యశ్రవణీయము. ధర్మగ్లాని కలిగినపుడు జీవితము నెట్లు మలచుకొనవలెనో దీనినిబట్టి గ్రహింపవచ్చును. ఈ ప్రబంధమున కావ్యచమత్కృతులే కాక స్పష్టముగు సందేశము స్ఫురించును. ఇట్టి యుత్తమకావ్యము సంప్రదాయ సాహితిలో చేర్చి, ఉత్తమశ్రేణిలోసమకూర్చిన ప్రకాశకులు ప్రశంసా పాత్రులు.

2

ఇందలి కథానాయకుడు పురాణపురుషుడు కాడు, కల్పితపురుషుడు కాడు, యథార్థముగా లోకములో తిరుగాడిన సామాన్య మానవుడే. మహాభక్తుడని ప్రసిద్ధిపొందుటచే ఈతనికి ఆళ్వారు అను బిరుదము వచ్చెను. మహాభక్తు లని ప్రసిద్ధి చెందిన పన్నిద్దరను

ద్రవిడభాషలో ఆళ్వారు లందురు. విప్రనారాయణుడు (కథానాయకుడు) పన్నిద్దరు ఆళ్వారులలో చేరినవాడు.

భక్తాంఘ్రి రేణువు

1. పూదత్తాళ్వారు, 2. పొయ్‌గైఆళ్వారు, 3. పేయాళ్వారు, 4. తిరుమళిశై యాళ్వారు, 5. నమ్మాళ్వారు, 5. కులశేఖ రాళ్వారు. 7. తొండరడిప్పొడి ఆళ్వారు, 8. పెరియాళ్వారు, 9. ఆండాళ్, 10. తిరుమంగై యాళ్వారు, 11. తిరుప్పా ణాళ్వారు, 12. మధురకవి-వీరు పన్నిద్ద రాళ్వారులు. ఇందు తొండరడిప్పొడి ఆళ్వారే విప్రనారాయణుడు. తొండరడిప్పొడి యనగా భక్తాంఘ్రిరేణువు. చిన్ననాటనుండి ఈతడు భక్తులగు పెద్దల పాదములకు సాష్టాంగదండప్రణామ మాచరించు నపుడు "మీ పాదరేణువును నే" నని చెప్పి మొసచుం డుటచే ఈ పేరు వచ్చినది.

ఈతని చరిత్రము ప్రాచీన గ్రంథములలో నిబద్ధమైనది. విప్రనారాయణుడు క్రీ. పూ. రమారమి 3000 సంవత్సరముల క్రిందటి వాడని ద్రవిడ గ్రంథములలో నున్నది. కాని గవేషణ తత్పరు లైన ఆధునిక వైష్ణవ చరిత్రకారులు ఆళ్వారులు క్రీ. శ. ద్వితీయశతాబ్ది కోవలివా రవి కొందరును, క్రీ. శ. ఐదునుండి ఎనిమిది శతాబ్దులలో పరిఢిల్లినవారని కొందరును చెప్పుచున్నారు. విప్రనారాయణుడు క్రీ. శ. ఏడవశతాబ్దిలో వాడని ఐతిహాసికుల నిర్ణయము.

ఆళ్వారుల చరిత్రలు వర్ణించు గ్రంథములు :
శ్రీరామానుజుల సమకాలికుడు ఎవరో దివ్యసూరి చరిత్రము అను గ్రంథము సంస్కృతమున రచించెను. రెండవది గురుపరంపరా ప్రభావము. ఇది సంస్కృత ద్రావిడభాషా మిశ్రమమై, మణిప్రవాళ శైలిలో క్రీ. శ. 14 వ శతాబ్దిలో రచింపబడినది. ద్రవిడ భాషలో మణవాళ మహాముని కృత ఉపదేశ రత్న మాల అను గ్రంథము 14 వ శతాబ్దిలోనిది. అఖండ విఖ్యాతి గణించిన ప్రపన్నామృత మను సంస్కృత గ్రంథము 1554—1614 వరకు రాజ్యము చేసిన వేంకట పతి రాయలు కాలమున రచింపబడినది.

ఆంధ్రమున విప్రనారాయణ చరిత్రము

ఆళ్వారుల చరిత్ర ఆంధ్రభాషలో పరమయోగి విలాసము అను పేర వెలసియున్నది. తాళ్ళపాక చిన్నన్న కవి ద్విపదలో పరమయోగి విలాస మను పేర 1545 లో గ్రంథము రచించినాడు. ఇందలి నాల్గవ ఆశ్వాసములో విప్రనారాయణ చరిత్ర నిబద్ధమైనది. ఆవల 1564 లో తిమ్మభూపాలుడు రచన చేసినాడు. చెదలువాడ మల్లన కవి విప్రనారాయణ చరిత్రము 1585 లోను, సారంగు తమ్మయ కవి వైజయంతీ విలాస మను పేర విప్రనారాయణ చరిత్రమును 1600 ప్రాంతమునను రచించినారు. యక్షగాన రూపమున కూడ విజయరాఘవనాయక భూపాలుడు విప్రనారా

యణ చరిత్ర రచించినాడు. అతడు 1633—73 కాల
ములో తంజావూరు రాజ్యమును పరిపాలించినాడు.

3

ప్రపన్నామృతమున 93-94 వ అధ్యాయములలో
విప్రనారాయణ కథ కలదు. మల్లన కవి దాని
ననుసరింపలే దని స్పష్టము. వైజయంతీ విలాస కర్త
ప్రపన్నామృతము నాధారము చేసికొని కొంత మార్పు
లతో రచన కావించినాడు. తాళ్ళపాక చిన్నన్న దివ్య
సూరి చరిత్రమునుగాక ద్రావిడ గ్రంథమును చూచి—

"పనుపడ ద్రవిడ ప్రబంధంబు జూచి
తెనుఁగున రచియింపు ద్విపదరూపమున"

అని శ్రీ వేంకటేశ్వరస్వామివారు తన కాజ్ఞ యిచ్చినట్లు
వ్రాసినాడు.

చిన్నన్న కథనము

ఆంధ్ర కథారచనములో తాళ్ళపాక చిన్నన్న
కథనమే ప్రమాణ మని ఎన్నవచ్చును. విప్రనారా
యణ చరిత్రకును వైజయంతీ, విలాసమునకునుగల భేద
ములను చూడవచ్చును.

విప్రనారాయణ చరిత్రము	వైజయంతీ విలాసము
వసంతర్తు వర్ణనము లేదు— (మూలగ్రంథమున లే దని)	వసంతర్తు వర్ణన మున్నది

విప్రనారాయణ చరిత్రము	వైజయంతీ విలాసము
దేవదేవి చరిత్రము, వేసవి వర్ణనము	వేసవి వర్ణన, దేవదేవి చరిత్ర
నారాయణుడు తమ్ము చూడనే లేదని దేవదేవి పంతము వేయుట	దేవదేవి మ్రొక్కినను నారాయణుడు చూడలేదు
నారాయణుడు, దేవదేవియువేరు వేరు కుటీరములలో నుందురు	ఇరువురు ఏకకుటీరమున నివసింతురు
నారాయణుడు దేవదేవీ సమాగమమున ధీరనాయకుడు	నారాయణు డిందు అధీర నాయకుడు
శ్రీరంగనాథస్వామి బ్రహ్మచారిగా వచ్చి తన పేరు కాంతో పయంతు డని చెప్పును	ఇందు స్వామి తనపేరు రంగడని చెప్పును
నారాయణుని భక్తి, సహజ వైరాగ్యముల వర్ణన - అతని ప్రాబోధకీ స్తుతి - శ్రీమాలికా రచన	విశేష శృంగార వర్ణన - స్తుతి, మాలికా రచనల ప్రస్తావన లేదు.

మల్లనకవి చిన్నన్న గ్రంథమునే నైకొని పద్య కావ్యము రచించె ననవచ్చును. ఈతడు ప్రబంధ పరమేశ్వరుని వంశములోనివా డై ప్రౌఢ మైన కవిత్వము చెప్పినాడు. మల్లన శ్రీవైష్ణవాచారుడైనను వైష్ణవ సంప్రదాయమును సమీచీనముగా రచించుచు, వైష్ణవాచార పారిభాషిక పదములను బాగుగా ప్రయోగించినాడు.

కవి మతము

సారంగు తమ్మయామాత్యుడు వైష్ణవుడా? మాధ్వుడా? ఇంటి పేరునుబట్టి మాధ్వుడని ఒకానొక విద్వాంసుడు వ్రాసినాడు. ఆయాధార మొక్కటే చాలదు అద్దేపల్లి అను గృహనామము కలవారు చాతుర్వర్ణ్యమున నున్నారు. మాధ్వ సంప్రదాయమునకు చెందిన సిద్ధాంతము గాని, పక్షపాతము గాని ఇందు కానరావు. కవి గోలుకొండకు కరణముగానున్న తమ్మయ మంత్రియే యైనచో నియోగి యనియు, వైష్ణవము స్వీకరించినవాడనియు చెప్పవచ్చును. గోలకొండ నవాబు మహమ్మదు షాహీ (1581-1611) కాలమున ఈ కవి కరణముగా నుండెను.

విజయరాఘవ నాయకుని కృతి యక్కగాన రూపమున నుండుటచే దానిని పరిశీలింప నక్కర లేదు. అందు విప్రనారాయణుని విచారణ విజయరాఘవనాయకుని కడనే జరిగినట్లు చెప్పబడినది. రంగము మన్నారు గుడికి మారినది. దీనినిబట్టి ఉపోద్ఘాతభాగము రాజు రచించినదే. మిగిలినది ఆయన రంచినదా కాదా యను సంశయము కలుగుచుండును.

ప్రధానకథ. అన్నిటియందును ఇంచుమించు సమానమే. కాని రుచిభేదమును బట్టి ఆయా కవులు కొలది మార్పులు చేసినారు. ఆ మార్పులలో దేని కది సముచితమే యనిపించును.

4

ఇష్టదేవతా ప్రార్థనాదికము, షష్ట్యంతములు ముగిసిన పిమ్మట వైజయంతీ విలాసమున నస్తునిర్దేశము శ్రీరంగపుర వర్ణనతో ప్రారంభమైనది. పదునొకండు పద్యములలో పురవర్ణనము గావించి కవి మండగుడియను కావేరీ తీరాగ్రహారమున నారాయణుడను వైష్ణవ బ్రాహ్మణుడును, లక్ష్మి యను ఆయన ధర్మపత్నియు కాపుర మున్నారన్నాడు. ఆ పుణ్యదంపతులకు సంతానము లేదు. ఒకనాడు మధ్యాహ్న సమయమున ఒకానొక యతివరుడు – మాధుకరవృత్తిచే జీవించువాడు – వారి ఇంటికి చేరెను. ఇల్లాలు భిక్షము తెచ్చి సమర్పింప బోగా, అనపత్యాల కడనుండి భిక్షము స్వీకరింప నని యతి పలికెను. ఆమె ఈషద్వ్యాపారముతో "మహాత్మా! శ్రీవైష్ణవ గృహములో దేవపూజానంతరము అతిథి భాగముగా నేను విభజించి యుంచిన ఈ విష్ణు ప్రసాదమును మీరు ప్రాకృతాన్నమువలె నిరాకరింప దగునా? తాము అన్ని ధర్మములు తెలిసినవారే!" అని విన్నవించెను. యతి కొంచెము యోచించి మాధుకరము స్వీకరించి వెడలిపోయెను.

కావ్య నామ సార్థక్యము

ఆవల నింటికి వచ్చిన భర్తకు ఇల్లాలీ వృత్తాంతము నివేదించెను. అతడు ధర్మపత్ని నూరడించెను. ఆ

తెల్ల వారు జామున వైష్ణవుడు స్వప్నము కాంచెను. అందు శ్రీ మహా విష్ణువు నలుపు తెలుపు రంగుల పూలదండ తెచ్చి గృహిణి కిచ్చెను. ఆ మాలిక వైజయంతి - విష్ణు కంఠము నలంకరించునది. తన్మాలి కాంశ ప్రభావమున ఆ ఇల్లాలు త్వరలోనే గర్భము దాల్చి కాలక్రమమున పుంశిశువును కనెను. నామ కరణ సమయమున ఆతనికి విప్ర నారాయణు డని పేరు పెట్టిరి. వైజయంతీ మాలి కాంశమున కథా నాయకుడు జన్మించిన వాడగుటచే ఈ కావ్యమునకు వైజయంతీ విలాస మని కవి పే రుంచినాడు.

బాలుడు సామాన్యుడు కాడు. ఉపనయ నానంతర మితడు గురువుల కడ వేద వేదాంగములు, శాస్త్రాదులు నభ్యసించి సహజముగా విష్ణు భక్తి గల వాడగుటచే వైష్ణవులు కానబడి నప్పుడు వారికి సాష్టాంగ దండ ప్రణామ మాచరించి "నేను తొండరడిప్పొడి" నెడి వాడు. నారాయణుడు ద్రావిడు డగుటచే ద్రవిడ భాషలో నితనిని 'తొండరడిప్పొడి' అనెడివారు. ఇతడు పెరిగి పెద్దవా డై సద్గుణగరిష్ఠు డై శ్రీవైష్ణవాచార ప్రకారము నడచు కొనుచు అష్టాక్షరీమంత్ర జప పరాయణు డయ్యెను.

తాను మాలికాంశమున జన్మించిన వాడగుటచే ఆలయములోని భగవానునకు మాలిక లర్పించవ లె నను బుద్ధి పొడమగా నాతడు తోమాలలు కట్టి శ్రీరంగనాథస్వామి వారికి సమర్పించు చుండెను.

విప్రనారాయణుని యారామము

ఇట్లు కొంతకాలము గడవగా ఒకనాడాతనికి "వీరివారి తోటలనుండి పూలు కోసికొని వచ్చుట కూలి మాత్ర మగును. పూర్ణఫలము కలుగ" దను భావము కలుగగా శ్రీరంగనాథాలయమున పశ్చిమ దిక్కున కావేరీ తీరమున శ్రీమకుట ద్వీపములో పూదోట వేయవలె నని ఆతడు సంకల్పించెను. అచ్చటి బ్రాహ్మణ గృహస్థులకడ సుక్షేత్రము కొని, దానిని చక్కగా దున్నించి, విత్తనములు చల్లి, ఎరువులు వేసి, కావేరీ నీరము ఏతమున నెత్తుచు తోట తడుపు చుండెడివాడు. జాజి, చేమంతి, విరవాది, కురువేరు, కుందము, వాసంతిక, గేదంగి, కరవీరము మొదలగు పుష్పములు ఆరామమున పూచెడివి. తోట చుట్టును కంచె వేయించి అందలి పురో భాగమున తులసితోట నిర్మించి పుష్పవాటికను వృద్ధిచేయుచుండెను

నారాయణుడు ఉదయమున సంధ్యా ద్యనుష్ఠానములు కావించి, స్వాధ్యాయము పరించి, దేవతలకు హోమము బ్రవేల్చి, తోమాలలు కట్టి శ్రీరంగనాథస్వామివారికి సమర్పించి, మధ్యాహ్న సమయమున మధుకరము కావించి భోజనము చేయును. ఇట్లు కాలము గడచు చుండ ఆతని యారామము నలరించుటకో యన వసంత ఋతువు వచ్చినది. వసంతము క్రమముగా గ్రీష్మముగా

మారినది. కవి కొలది పద్యములతో ఈ ఋతు
ద్వయమును సరసముగా వర్ణించినాడు.

5

ఆ సమయమున శ్రీరంగధామములో దేవదేవి యను
వారాంగన యుండెను. ఆ చక్కనిచుక్కకు పురు
షాకర్షణ శక్తి మెండు. ఆమె అక్క మధురవాణి
నృత్తగీత వాద్య కళలలో ప్రసిద్ధి కెక్కినది. ఇరు
వురును మేళము సమకూర్చుకొని, చోళవిభు డైన
నిచుళాధిపతిని సందర్శించు కోరికతో, మధురకుబయలు
దేరి, క్రమముగాఆ మహా నగరము చేరి వేశ్యావాటికలో
విడిది చేసిరి.

మరునాడు వారు రాజాస్థానమునకు బోయి, ప్రభువు
నకు కైవారము చేసి, నిర్దిష్ట ప్రదేశమున గూరుచుండి
వీణా వాదనము గావించిరి. రాజు ప్రసన్నుడై వారలకు
బహుమతు లొసంగెను.

మధురవాణి దేవదేవిని చూపుచు, "మహాప్రభూ,
ఈమె శ్రీరంగనాథ స్వామివారి గుడిపాత్ర. నేటి
సాయంకాలము నాట్యమునకు అనుజ్ఞ దయచేయ
వలయు" నని విన్నవించెను. రాజు సమ్మతింపగా,
వారు అనుకూలమైన మేళముతో ప్రదోషానంతరము
ఆలయమునకు బోయి వివిధ గతుల నృత్యము చేసిరి.
చోళరాజు సంతసించి అమూల్యాభరణాదులు, 1116

దీనారములు బహూకరించెను. ఈ ఘట్టమున పద్యము లన్నియు రమణీయములు.

6

వారు రాజసన్నిధిలో సెలవు తీసికొని ప్రయాణముచేసి శ్రీరంగము చేరి ఎండవేళ విశాలవటవృక్షచ్ఛాయలో కొంతతడవు విశ్రమించి పొద్దు చల్లబడినపిమ్మట మేళమును బంపివేసి సమీపమున గానబడిన ఆరామములో ప్రవేశించిరి.

విప్రనారాయణ వర్ణనము

ప్రతిమాస పవన మండిత మైన మస్తంబు
పెడతలఁ దూలాడు పిల్లసిగయు
తులసి నెత్తమ్మి పూసల గొప్ప పేరులు
విపుల రంధ్రము లైన ప్రేఁగు జెవ్వులు
నదుపీఁది గల నిల్వు నామంబు పచ్చలు
శోభితం బగు తిరుచూర్ణ రేఖ
పెన్నూలి ప్రాఁతఁ గీళ్కొన్న కోపీనంబు
వితతంపు నీర్కావి పేష్టువులును

గలిగి పద్మాసనస్థుఁ డై కన్ను మోడ్చి
భగవ దారాధనై క తత్పరత నున్న
శ్రీమ దష్టాక్షరీ మంత్ర చింతనా ప
రాయణుం డైన విప్రనారాయణుండు.

అనుష్ఠానము ముగించి బయలు దేరునప్పటికి ఈ అప్పచెల్లెళ్ళు ఎదురుగా కొలది దూరమున నిలిచి

ఆయనకు నమస్క-రించిరి. నారాయణుడు వారిని గమ నించక తలవంచుకొని వెడలిపోయెను.

దేవదేవి నిరసన భావము

తొత్రము కల దేవదేవికి కోపము వచ్చినది. ఆమె మధుర వాణితో—

మ్రొక్కిన నెవ్వ రేమనఁడు, మో మటు వెట్టుక చక్కఁబోయె, నీ దిక్కును జూడఁడాయె, నొక దీవనమాటయు నాడఁ డాయె, వీఁ డెక్కడివైష్ణవుండు! మన మేటికి మ్రొక్కితి మమ్మ, యక్కటా! నెక్కొని వెట్టిబుద్ధిమెయి నిద్దుర వోయినవాని కాళ్ళకున్!

మధురవాణి ఇట్లు పలికినది: "ఆయన నిన్ను చూచిన నేమి? చూడకున్న నేమి? ప్రొద్దున్నే నమస్కరించుట మనవిధి. అది శ్రేయస్కరము, జేష్ఠునకు నీవు మ్రొక్కినపుడు ఆయన పలుకునా? అట్లే ఈ భూదేవుడు కూడ. బ్రహ్మచర్య[illegible], జపము, అగ్నిహోత్ర మును, హరి దినోపవాసము, కృష్ణచింతనము ఇతనికి ముఖ్యము. ఈయన మహావిరక్తుడు."

దేవదేవి చిరునగవుతో "జితేంద్రియులైన పరా శరుడు, కౌశికుడు మొదలగు ఋషులు స్త్రీలకు వశవర్తులైనారు. వారికన్న ఈతడు మొనగాడా? ఈత డేమి శుకుడా? హనుమంతుడా? వినాయకుడా?

ఇటువం టయ్యెలె కారా
చిటుకు మనకయుండ సందె చీకటివేళ

ఘట చేటీ విటు లై యి
క్కటకంబున దిరుగువారు కంజదళాక్షీ :

ఇతడు శ్రీరంగేశునకు పూలచేరులు సమర్పించుట భోజ నార్థము. ఏదో కూలికి చేయుచున్నట్లు కనబడు" ననెను.

అప్ప చెల్లెండ్ర పందెము

మధురవాణి బ్రాహ్మణుని మహిమ వర్ణించెను.
దేవదేవి ఉత్తేజితయై "జితేంద్రియుడు, నిష్ఠాగరిష్ఠుడు. అని తెగ పొగడుచున్నా వితనిని. వ్రతభంగము గావించి విటునిచేసి ఇంటికి గొనివచ్చెదను. పందెము వేయుదువా?" యనెను

"నీవు కాదు, ఈ పట్టణమున ఏ వేశ్యాపుత్రి అయినను ఈ మహానుభావుని విటుని చేసి తెచ్చినచో దానికి నేను సిళ్ళ, కట్టలు మోయుదును."

"అక్కా, నీకు నేను నీరు, కట్టలు మోసినను తప్పలేదు. నీవు నాకు పరిచారిక వగుట సమ్మతము కాదు. వేరొక పందెము వేయుము."

"ఈ వైష్ణవోత్తమువి నీవు విటుని చేసినచో నేను వేశ్యావృత్తి మానుకొందును. నీవు ఓడినచో వృత్తి మానుకొమ్ము."

ఇరువురును సమ్మతించిరి. సూర్యాస్తమాన మైనంతనే వారు పట్టణములోని నిజగృహమునకు బోయిరి.

ఇచ్చటి సూర్యాస్తమయ వర్ణనము, వేశ్యావాటికా వర్ణనము, జార వర్ణనము చాల సరసముగా నున్నవి.

దేవదేవి దాసరి వేషము

మరునాడు దేవదేవి తన ఆభరణాదులు తొలగించి దాసరివేషము దాల్చెను.

నడిముక్కుమీద సన్నపు నాభి నామంబు
నడుమ మంజిడికావి నిడుదరేఖ
అలతివీనుల విచ్చుటాకుల దుద్దులు
సిగవేసి ముడిచిన చిన్ని తులుము
జనుదోయి నిటియ గట్టిన చుట్టుపయ్యెద
క్రొత్త దోమిన దంత కోరకములు
త్రికముపై నెగగట్టు దిగగట్టు దువ్వాల్వ
నేలపై జీరాడు ప్రేలు గచ్చ
కంతపార్శ్వంబున సగంబు గానిపించు
తులసి తామరపూసల వలుదసరులు
పూని నిక్కుంపు దాసరిసానివోలె
విప్రనారాయ ణారామవీథి జొచ్చి—

మధ్యప్రదేశమున పట్టెనామములు పెట్టి ఉట్టిలో పెట్టిన గుమ్మడికాయవలె కూరుచుండి మాలిక లల్లు చున్న నారాయణుని చూచి పుడమికి నుదురు సోక మ్రొక్కి ఆమె కైమోడ్పుతో నిలువగా చూచి నారాయణుడు "నీ వెవరు? పేరేమి? ఏమి పనిమీద వచ్చితివి?" అనెను.

''శూద్రకులము దానను. ఒక రింటి దాసినికాను. ఒకని మగనాలిని కాను. అన్యవర్ణముల వారికిని బ్రాహ్మణులు గురువులు. మీవంటి హరిభక్తులకు, విజితేంద్రియులకు పాదసేవ చేయుటకై వచ్చితిని. నా కెవ్వరును లేరు'' అని యామె విన్నవించెను.

''తల్లి, తండ్రి, అన్నదమ్ము లెవరును లేక ఆకసము నుండి ఊడిపడితివా? ఇన్నాళ్లు ఎచట నుంటివి? ఈ విరక్తికి కారణ మేమి?''

వేశ్యాపుత్రి కపటవైరాగ్యము

''స్వామీ, నాజన్మము నికృష్ట మైనది. నేను పడ్డ పాట్లు ఇన్ననిచెప్పలేను. కాంచీనగరములో ఒకానొక వేశ్యాపుత్రికను నన్ను దేవదేవి యందురు. చిన్న తనమునసే నృత్య, వాద్య సంగీత విద్య లభ్యసించితిని. నేను వేశ్యావృత్తి నవలంబించిన తరి ధనికులు, ప్రభువులు మా యంగణమున పడిగాపు లుండెడివారు ఆ రోజులలో నా మందిరమున కనకవర్షము కురిసెడిది. అట్టి గణన మాని భిక్షావృత్తి నేను అవలంబించితి వని తా మదుగవచ్చిరి'' అని దేవదేవి వేశ్యావృత్తిలోని మాయలను, మర్మములను, హేయమార్గములను, వేశ్యా మాత స్వభావమును విపులముగా వర్ణించి ''ఒకానొక వైష్ణవోత్తముడు ఏకాదశిరాత్రి శ్రీమద్భాగవత పురాణము చెప్పుచుండగా పింగళోపాఖ్యానము విన్నాను. అప్పటినుండి పింగళను గురుస్థానమున నుంచుకొని

వృత్తి మాని విష్ణుసేవ చేయుచు, పుణ్యక్షేత్రములు గాంచుచు, శూద్రాన్నము విసర్జించి మాధుకరవృత్తి నవలంబించి, బ్రాహ్మణాన్నము భుజించుచు, ఒక్కొక్కప్పుడు సజ్జనుల యింట స్వయంపాకము చేసికొనుచు కాలము గడపితిని. నాలు గక్షరములు నేర్చినదాన నగుటచే పడుపుకూడు పడక ఇట్లైనాను.''

''శ్రీ వైష్ణవులకు వేశ్యాసహవాసము తగదు. మమ్మా లోకులు ఆవల నేమందురో!''

''పడుపుకూటివిూద నోత పుట్టి గుండె రాయిచేసి కొని వచ్చితిని. భోగేచ్ఛయే యున్నచో ఇంటనే యుండెడిదానను గదా! ఎవ రైనను మనసు దిటవు చేసికొన్నచో సానియింట కాపుర ముండవచ్చును- అను సామెత మీరు వినలేదా?''

బ్రాహ్మణుని యంగీకారము

అప్పటికి బ్రాహ్మణుడు మెత్తపడి తనలో 'ఈమె రూపము గలది. తలచుకొన్నచో సంపాదింప గలదు నిజముగా గాఢవిరక్తి పొందియే భిక్షాన్నవృత్తి స్వీకరించినది. ఇట్టిది చేయుసేవ వలదన రాదు. తోటపనిలో ఈమె నాకు చేదోడు వాదోడుగా నుండగలదు. ఒకరికంటె ఇద్దరున్నచో శ్రీరంగస్వామి కైంకర్యము నిర్విచారముగా సాగును కదా' అనుకొని ఆమెతో ''నీ శరీరము సుకుమార మైనది. తోటపని చేయునపుడు నీకు శ్రమ కలుగదు గదా? నీకు మాధుకరా

న్నము తెచ్చి పెట్టగలను. దానితో తృప్తి పడ గలవా?''

''జాత్యభిమానము, దేహాభిమానముపోయినవి. మాధుక రాన్న మలవాటే. మీ వంటి పెద్దల చెప్పు చేత లలో నుండి పనులు చేయుట మంచిది. పూవులు కోసి చక్కని దండలు కట్టగలను. మడులకు నీరు పెట్ట గలను. ఇంటిలో పని లన్నియు చేయగలను. మీరు నన్ను సరిదిద్దుచున్నచో అన్నియు నేర్వగలను. మీరు నాపాలి శ్రీరంగనాథులు. ఆచార్యసేవ దేవతాసేవ. భూదేవసేవకన్న మిన్న. ఇలు తీర్చిదిద్దెదను. స్నానము చేయించెదను. మీ వస్త్రము లుదికి పెట్టెదను. వలయు సేవ లన్నియు చేయుదును.''

దేవదేవి యాకర్షణము

బ్రహ్మచారి విశ్వసించి, సంతోషించి ఆమె దాస్య మంగీకరించెను. దేవదేవియు చెప్పినట్లే అన్ని పనులు చేయుచు ఆతనికి విశ్వాసము కలిగించెను. ఆమె చాటుగా చేయు కొన్నిపనులు బ్రాహ్మణునకు తెలియవు. అత డామెను మెచ్చుకొని ''పనికొరకు నీ వెచటకును పోవలదు. పెరుమాళ్ళ కోవెల ప్రసాదము నాకు వచ్చుచుండును. దానిని నీకు పెట్టుదు'' నని ప్రసాద మామె కిచ్చుచు మాధుకరముచే తాను బ్రోట్టి పోసికొనుచుండెను.

ఆమె సదా ఆతని సమీపమునన్నే మెలగుచు ఆతని మానసము స్వాధీనము చేసికొనుటకై వేషము

మార్చుచు, సరసోక్తు లాడుచు సంగీతము పాడుచు క్రమక్రమముగా బ్రహ్మచారి హృదయ క్షేత్రమున మోహబీజములు నాటినది. కాలక్రమమున హావభావములతో, శృంగారచేష్టాదులతో ఆతని మనస్సు నాక్రమించుకొన్నది.

"ఆ విప్రోత్తము వజ్రపంజరనిభం బై నిశ్చలం బైన స
ద్భావం బంగన సాహచర్య గుణసంపర్కంబునన్ లోహ మై,
గ్రావం బై, దృఢదారు వై, తరుణవృక్షం బై, ఫలప్రాయ మై,
పూ వై, తన్మకరంద మై, కరగెఁ బోఁబో నీళ్ళకుం బల్చనై!"

ఆతడు మదనావస్థ పా లయినట్లు గ్రహించిన పిదప 'బోడిదాసరి తన వలలో చిక్కకున్నా' డని ఆమె లోలోన సంతసించుచుండెను.

వర్షర్తు వర్ణన

క్షింతలో వర్షర్తువు వచ్చెను. బాగుగా గమనించుటచే కవి వర్షాకాలమును పది పద్యములలో ప్రౌఢిమతో వర్ణించినాడు.

ఒకరాత్రి అఖండ వర్షము కురిసెను. నారాయణుడు కుటీరములోపల చిన్ని అరుగుపైపరుండి, మోచేతినుకులుపడగాలేచి, తలుపు తెరచి బయట తిన్నెపై పరుండియున్న దేవదేవిని లోనికి బిలిచి తన మనోరథము నామెకు తెలుపదలచెను, కాని ఏమనునో యని సంశయించుచు "వాకిట చలిలో పండుకొన నేల? లోపల వెచ్చగా నున్నది, రమ్ము" అని యామె నాహ్వానించెను.

'ఇంతకాలము ఈయన నన్ను దగ్గరకు రమ్మని గాని, స్పృశించి గాని ఎరుగడు. నేడు లోనికి రమ్మను చున్నాడు. నన్ను పరీక్షించుట కేమో' యని ఆమె తలపోయుచుండగా బ్రాహ్మణుడు తన వాంఛను వ్యక్తీకరించెను.

ఆమె అతనికి వెర్రి ఎత్తింప నెంచి "స్వామీ, నేను మీ పాదముల నాశ్రయించినపుడే నా మాన ప్రాణములు మీ కధీనము లైనవి. మీరు బ్రహ్మచారులు, అందును వైష్ణవులు. అంఘ్రిభవురాల నగు నన్ను స్పృశించుట దోషము కాదా?" అనెను. ఆతడు ఏవేవో నిదర్శనములు చూపెను.

విప్రుని పతనము

ఆమె "మిమ్ము నేను తాకినను మీకు నష్టము లేదు. మీరు నన్ను తాకినచో మీ బ్రహ్మచర్యమునకు ఆరూఢపతన దోషము సంభవించును. నేను వైష్ణవాపచారమును చేయజాలను" అనెను.

"అపచారము కాదు, ఉపచారమే యగును. భగవత్సేవకంటె భాగవత సేవయు, తద్దాసుల కైంకర్యమును చేసినచో శ్రీరంగేశ్వరునికి సేవ చేసినట్లే యగును."

ఆమె మందహాసము చేసి అంగీకారము చూపెను.

ప్రథమవారము యోగ్య డెట్లు భ్రష్టు డగునో దానిని కవి సవివరముగా, సరసముగా ఈ తావున వర్ణించినాడు.

ఇట్లు కొన్నిదినములు గడవగా 'నే వచ్చిన పని సఫల మైనది. ఇక నిచట నుండ నేల? ఇతడు నైష్ఠిక బ్రహ్మ చర్యనము మాని నిరంతరము నా సపర్యలకు దిగినాడు. ఇక ఇతనిని మా ఇంటికి గొనిపోవచ్చును' అని దేవ దేవి ఒకనాడు తలపోసి, బహిరంగముగా బ్రాహ్మణునితో "స్వామీ, నేను మీ తిరువడిఘళ నాశ్రయించి యున్నా నని తెలిసి నా తల్లి కంచినుండి ఇచ్చటికి నన్ను చూడ వచ్చిన దట. మా అక్కగారి ఇంట నున్న దట. పోయి ఆమెను చూచి రేపు ఇచటికి మరల వత్తును" అని తెలిపెను.

వేశ్యావాటికావృత్తము

ఆ మాటల కతనిగుండె ఝుల్లు మనెను. కాళ్లు చల్ల బడెను. ఒడలు చల్ల వడెను. నారాయణుడు జాలిగా నామెతో "నేడు పోయి రేపు వత్తు నంటివి. నాలుగు జాములు గడచు నెట్లు? నిన్ను విడిచి యుండజాలను. నీ వెంటనే మీ యింటికి వత్తును" అని పలుక నామె సమ్మతించెను.

అంతట బ్రహ్మచారి తోటపెండెము గట్టిచేసి, ఆమె వెంట జనెను.

వేశ్యావాటికా వివరములు జుగుప్సాకరములు; బహుశః దాని యెడ హేయభావము కలిగించుటకు కాబోలు కవి అచ్చటి వృత్తము విశదముగా వర్ణించినాడు. అచ్చటి వృత్తమును గమనించుచు నారాయణుడు దేవదేవి యింటిలో జొచ్చినాడు.

వేశ్యకు బలము పడకట్లు. ఆ కాలపు ఉన్నత వారకాంతా శయనాగారము వర్ణింపబడినది.
వారు భోగములలో తేలియాడుచుండగా కొంతకాల మునకు శరదృతువు వచ్చినది.
దేవదేవి వైష్ణవుని జయించి విటుని గావించికొని వచ్చె నన్న వార్త విని ఆమె సోదరి మధురవాణి వేశ్యావృత్తి విడనాడినది. పండెమువల్ల ఈమె బాగు పడుట ప్రశంసార్హము.

పండుగ తగవు

శరదృతువులో పండుగ తగవులు. తమతము ప్రియు రాండ్రకు విటులు తగవులు పంపెడి పండుగ వచ్చినది. అందరికిని కానుక లందినవి. దేవదేవికి మాత్రము ఎట్టి 'పండుగ తగవు' రాలేదు.
వేశ్యామాత కుమార్తెను పిలిపించి, 'మనము తామరపాకు వలె, కుమ్మరిపురుగు వలె నుండవలెను. వలపునకు లోను కారాదు. నీ విటుని చేరి గుడ్డిగవ్వ లేదు, నీ విటుడు బికారియని తెలిసినచో మనకు తలపంపు లగును, వినిచి వేగమే గెంటివేయుము' అని బోధింపగా కూతురు సీయిష్ట మనెను.
"చూడు నా ప్రతాప" మని వేశ్యామాత వైష్ణవుని వీడకు బోయెను.

ఇచట వేశ్యామాత వర నము నవ్వుపుట్టించును. ఆమె నారాయణుని వివిధవిధముల తూలనాడెను.

ఆమెతో తగవు పెట్టుకొనగూడ దని నిశ్చయించుకొని బ్రాహ్మణుడు తన తోటకు వెడలిపోయి వృక్షమూలము నానుకొని గడచిన జీవితమును పర్యాలోచించెను. కర్మక్షయమునకై శ్రీరంగనాథుడే తన జీవితము నిట్లు మలపినా డని బ్రాహ్మణుడు భావించి, పశ్చాత్తప్తుడై, ఆపదనుండి తన్నుద్ధరింపు మని గాఢభక్తితో స్వామిని ప్రార్థించెను.

బంగరు పాత్రతో రంగని రాక

భక్తుని పరితాపమును తొలగింప భగవానునకు కరుణ కలిగినది. ఆయన వామనుని వలె పటురూపము ధరించి ఆలయములోని మణిఖచితమైన సువర్ణ పాత్రను గైకొని దేవదేవి గృహమునకు బోయెను.

వేశ్యామాత అతనిని గాంచి వివిధ ప్రశ్నము లడిగెను. తాను విప్రనారాయణుని శిష్యుడ ననియు, పేర రంగ డనియు, స్వామి ఈ కనకపాత్ర నిమ్మని పంపినా డనియు చెప్పి ఆతడు గిన్నె నామె కిచ్చినాడు.

వాని నామె లోనికి గొనిపోయి, రత్నకంబళాసనము మీద సుఖాసీనుని చేసి గంధాక్షతలు, కప్పురము విడెము, పసిడిచెరగుల దుప్పటి వానియెదుట బెట్టెను.

"నేను నిత్యబ్రహ్మచారిని. మా కివి యెందులకు?"

"మీ కక్కర లేనిచో మీ అయ్యగారి కిండు."

"మా అయ్యవారు బ్రహ్మచారులు. వారికి ఈపదార్థముల నిచ్చుట అపచారము."

"మీ అయ్యగారు తొందరపడి కోపముతో చెప్పకుండ ఇక్కడనుండి వెడలినాడు. అలకలు చాలు నను. రమ్మని చెప్పవయ్యా!'

"నేను రమ్మనిచో ఆయన వచ్చునా? మీరే మీ యల్లునకు వార్త నంపుడు" అని యతడు కనబడకుండ బోయెను.

స్వర్ణకారుని రాక

తల్లి కూతుళ్లు పసిడి గిన్నెను గాంచి విశ్వసింపజాలక స్వర్ణకారుని పిలువ నంపి దానిని చూపినారు.

అతడు దానిపై శంఖచక్రాంకనములు కనుగొని, దేవస్వము అని తెలిసియు తెలియనట్లు నటించి, ఇది పదునారువన్నె పసిడి, మేలైన గిన్నె, ధనము కూడబెట్టి మీరు చేయించుకొన్నారా? ఎవరైన ఇచ్చినారా?" యనెను.

"మా దేవదేవి సోదరితో చోళనృప సన్నిధిలో గీతము వినిపించునపుడు ఓడబేహారి ప్రభువునకు ఈ గిన్నె కానుకగా ఇచ్చినాడట. ఉచితజ్ఞుడైన ఆ ప్రభువు పసిడి గిన్నె మా బిడ్డ కిచ్చినాడు" అని ఆమె పలికెను.

వేశ్యమాత మాటలు నమ్మినట్లు నటించి, తాంబూలము గైకొని స్వర్ణ కారుడు వెడలిపోయెను.

ఆవల ముసలిది యోచించి, వైష్ణవుని కడ ఇంకను బంగరు వస్తువు లుండవచ్చును, వానిని తాము హరింప వచ్చు,నని తలచి, నారాయణుని మరల రప్పింప నిశ్చయించి, కావేరి యను దానిని ఆతనికడ కంపెను.

విటుని పునరాగమనము

కావేరి చమత్కార సంభాషణతో బ్రాహ్మణుని సంశయములు తొలగించి, దేవదేవి యింటి కాతని గొని పోయెను.

దేవదేవి అతని మనస్తాపము పోగొట్టి ఊరడించెను. వేశ్యమాతయు అతనిని శాంతపరచెను. అభ్యంజనాదికమై, వస్త్రమాల్యాదులు ధరించి, బ్రాహ్మణుడు దేవదేవితో సుఖముగా కాలము గడపెను.

మరునాడు దేవాలయములో మధ్యాహ్న నైవేద్య సమయమున పసిడిగిన్నె కానబడలేదు.

అర్చకులు, దేవాలయాధికారి యగు జియ్యరుకు విన్నవించిరి.

ఆతడు కొంత విచారణ చేసి తలవరి మంటప మున నుండు దండనాయకుని కడకు బోయెను.

ఆతడు లేచి నమస్కరించి, తీర్థప్రసాదము లందు కొని, అభియోగము విని, భటులను బంపి, ఊరిలోని స్వర్ణకారులను, పంచాణమువారిని రావించి ప్రశ్నించి, కాంచన పాత్రికను జూచిన స్వర్ణకారుని వలన రహస్యము తెలిసికొని, వేశ్యా గృహమునకు భటులను బంపెను.

వారు ఇల్లు గాలించి గిన్నె కనుగొని దేవదేవిని, విప్రనారాయణుని జియ్యరు సముఖమునకు గొంపోయిరి.

విప్రనారాయణుని విచారణ

విచారణలో నారాయణుడు 'నిర్దోషి' నని చెప్పినను సభవారు వినలేదు. అందు కొంద రతనిని గేలిచేసి, చోరుడని నిర్ణయించిరి. దీనికి శిక్ష ఏమని జియ్యరడుగగా విజ్ఞానేశ్వరీయ ధర్మనిర్ణయ ప్రకారము జరిమానా, శిరోముండనము, పురనిష్కాసము అనునవి శిక్ష యని వారు చెప్పిరి. విప్రుని చంపుటకు వీలు లేదు. ధనము, శిరస్సుపై కేశములు ఇదివరకే లేవు. 'ఇక ఊరు వెడలనడచుటయే యుక్తమనిరి.

నిర్దోషి యగుటచే నారాయణుడు మిగుల దుఃఖించి' అవమానముకన్న మరణమే మేలని నిశ్చయించుకొని, ఇష్టదైవత మగు రంగనాథుని ధ్యానించెను.

అందర కాశ్చర్య మగునట్లు శ్రీరంగనాథుడు సభలో నావిర్భవించెను. నారాయణుడు సాష్టాంగదండ ప్రణామ మాచరించి స్వామిని స్తుతించెను, భగవానుడు జియ్యరుతో ''లీలా వినోదార్థము నేనే వీరిరువురిని జతగూర్చితిని. ఇతడు నా వనమాలికాంశ సంభూతుడు. ఈమె అప్సరోంగన. గిన్నె ఇచ్చినవాడను నేనే. ఇచ్చినది మరల పుచ్చుకొనరాదు'' అని నారాయణుని శరీరమున లీన మయ్యేను.

స్వామి వరము

ఎల్లరు నాశ్చర్య చకితు లైరి. అచటి వారు విప్రనారాయణునకు బ్రహ్మరథము పట్టి, అతని నూరేగించి ఆలయమున రంగనాథస్వామి సన్నిధికి గొని పోయిరి. నారాయణుడు భగవానుని సన్నుతింపగా స్వామి ప్రసన్న డై ''నీకు నా సామీప్యపదవి నిచ్చి నాను. లోకమున నీకు తొండరడిప్పొడి ఆళ్వారు అని ప్రసిద్ధి కలుగును'' అని వర మిచ్చెను.

జియ్యరు దేవదేవికి ఆపసిడిగిన్నెను, తగిన వస్త్ర భరణాదుల నిచ్చి పంపెను. ఆమె ఆవల ఆకనక పాత్రను, రెట్టింపు బంగరు కానుకలను స్వామివారికి సమర్పింప బంపెను, ఆమె విరక్తురాలై భక్తితో రంగనాథస్వామి నారాధించుచు జీవితము గడపెను.

విప్రనారాయణుడు సమస్తము త్యజించి, కేవలము రంగనాథసేవలో జీవితము గడపి ధన్యుడయ్యేను.

విప్రనారాయణుడు 45 పద్యములలో ప్రాచీన తమిళ భాషలో 'తిరుమాలై' అను స్తోత్రము రచించినాడు. అందు 23-40 పద్యములలో తనచరిత్ర సూక్ష్మముగా సూచించినాడు. ఈ స్తుతియేగాక "తిరుప్పల్లి యెళుచ్చి" అను రచనకూడ చేసినాడు. అందు పది గీతికలు కలవు. శ్రీవైష్ణవ క్షేత్రములలో గర్భాలయ ద్వారములు తెరవకపూర్వము ఈ సుప్రభాత గీతికలు పాడుదురు.

ఈతడు భక్తుడే గాక కవి. లోకమున కవికి వేశ్యాసంగమము సంభవించు నన్న నానుడి కలదు. అది ఈతనిపట్ల సంపూర్ణముగా వర్తించినది

జారుపాటునకు కారణములు

ఒక దృష్టితో చూచినచో విప్రనారాయణుడు దోషి కాడు. దుష్టులకు దూరముగానుండి ఏవిధ మగు చాంచల్యము లేక భగవత్సేవలో జీవితము గడపు చున్నవానికి హఠాత్సంభవముగా ఆపద సంభవించినది. అమాయికుడగు బ్రహ్మచారి లోకవృత్తము నెరుగక మోసపోయి క్రమముగా కామవాంఛకు లోనయ్యెను. అది సహజమే.

ఆమె పరభార్య కాక సామాన్య వనిత. అది కూడ కొంతవరకు జారుపాటునకు కారణ మైనది. దేవదేవి నిష్కారణముగా ఇతనిని వంచింప ప్రతిజ్ఞ చేసినది. అం దామెమోదింపవలసిన దేమియును లేదు.

తన ప్రతిన ఆతనికి బహిరంగముగా తెలిసినచో కొంత విలువ యుండెడి దేమో.

తెలిసి గాని, తెలియక గాని చేసినకర్మ అనుభవింపక తప్పదు. కావున బ్రహ్మచారికి పరిభవము తప్పలేదు. పశ్చాత్తాపము వలన పాపము తొలగునను ధర్మసూత్రప్రకారము బ్రహ్మచారి నిర్మలుడైనాడు.

జీవితములో పెద్ద గండము తప్పినపిదప, మానవంతు లగువారు సామాన్య విషయములను విడనాడి, ఉదాత్త చరిత్రలకై ఉద్యమింతురు. విప్రనారాయణుడిందులకు తారాకాణము.

కేవలము దూరముగా నుండి ప్రపంచజ్ఞానము లేనిచో ప్రమాదముల కవకాశ మున్నది. అందుచే లోకవృత్తమును గ్రహించుట మేలు.

ఎన్ని తీయని మాటలు చెప్పినను దుష్టులను దూరముగా నుంచుచో దోషారోపణ కవకాశ ముండదు.

బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థములను చక్కగా నడుపుచో మానవునకు జీవితములో ఒడుదొడుకులు, జారుపాటులు సంభవించుట కవకాశము తక్కువ.

విప్రనారాయణ చరిత్రమును బట్టి చూచినచో మానవుడు-అందును సాధకుడు- భ్రష్టుడైపోవుట ప్రధానము

కాదు. "బ్రహ్మకైన పుట్టు రిమ్మ తెగులు" అను నానుడి కలదు. పురాణ వాఙ్మయములో తపోధను డెవ్వడైనను ఘోరముగా తపస్సు చేయునపుడు ఇంద్రు నకు బెదరు పుట్టును. ఆ మహాతపస్వి ద్రష్టిమను సడ లించుటకై తన పరివారములోని అచ్చర నొకదానిని బంపి ఆ నిష్ఠాగరిష్ఠుని భ్రష్టుని చేయుమని కోరుచు డును. వారు సామాన్యముగా అచిరముగనో, ఆలస్య ముగనో లొంగిపోవుచుందురు. తన పదవికి గండము తప్పె నని ఇంద్రుడు శాంతి నొందుచుండును. జితేంద్రి యుల మతి చెడగొట్టుట అనూచాన విధానముగా కాన వచ్చుచున్నది.

కావ్య పరమార్థము

ఈ కావ్యములోని నాయకుడు భక్తుడు – మహా సాధకుడు కాడు. అయినను బహుకాలము అంగనా సాహచర్య సంపర్కములవలన జీవ అయినాడు. ఇందు మానదర్పిత అయిన మగువ – అందును సామాన్య వనిత–నిష్కారణముగా ప్రతిజ్ఞ చేసి, పట్టుపట్టి తాను దీనావస్థకు లోనై, చచ్చిచెడి తుదకు ఒకవిధ మైన విజ యము కాంచినది. అది ఏపాటి జయము? దేహాభి మానములను నివేదన చేయుటచే కలిగిన తాత్కాలిక జయము.

ఇట్టి స్థితిలో ఆ సాధకుడు గాని, భక్తుడు గాని, జీవితములో మలుపు తిరగని పట్టమున మరింత భ్రష్టు డగును. అట్టియెడ ఏదో ప్రాబ్దలము - ప్రధానముగా దైవిక మైనది - వాని యుద్ధరణమునకై ఉద్భవిత మగును. పారమేశ్వరిక మగు ప్రభావము జైవ మాంద్యమును ఛిన్నాభిన్నము గావించి, వ్యక్తి నుద్ధరించును.

ఉద్ధరణాత్పూర్వము జీవికి ఆవేదన, ఆక్రోశము, భగవద్గుణానుసంధానము మొదలగు క్రియా విశేషములు రేకెత్తును. అనంతరము ఆత్మోద్ధరణము జరుగును. ఈ సత్యమును వివరించుటకే కావ్యము కల్పింపబడినట్లు తోచును.

సాధకుడు చిరకాలమునకు లోబడినాడా? అచిరకాలములోనే లోబడినాడా? అనునది ప్రధాన విషయము కాదు. కొందరు హఠాత్సంభవ మైన పతనము చాల నయ మందురు. చాలమంది పరిశోధన జరుగుచున్నను బహు కాలము తాళజాలుటయే ద్రఢిమకు తార్కాణ మనియు, కావున ప్రశంసనీయ మనియు పలుకుదురు. అభిరుచి భేదమును బట్టి ఈ తారతమ్యము ప్రశంసకు గాని, గర్హణమునకు గాని తావల మగుచుండును.

అద్భుత రస పోషణము

భగవంతుడు సభలో చప్పున పాఠ్యాత్కరిం

చుట కన్న ప్రభువునకు స్వప్నసందర్శన మిచ్చి, సత్యము బోధించుట శ్లాఘ్య మనియు, సహజ మనియు కొంద రందురు. భగవల్లీలా విధానములో ఈ నాటకము జరుగుచున్నపుడు, భగవానుడు ప్రత్యక్ష మైనా డన్న నేమి? స్వప్నగతు డైనా డన్నచో చాలవరకు సంభావ్యశ్రేణిలోని సంఘటనగా తోచవచ్చును. ప్రత్యక్షమే యయ్యె నన్నపుడు అద్భుతరస పోషక మగును. దేని స్వారస్యము దానిది. ఉభయములును ఉత్తమములే.

10

త్రయ్యయ కవి సంస్కృతాంధ్రములలో కృషి చేసినవా డనియు, పౌరాణిక ప్రబంధ కవుల మార్గములు మన నము చేసినవా డనియు, ద్రావిడ సంప్రదాయము నెరి గినవా డనియు, కరణ మగుటచే లోకజ్ఞు డనియు తోచును.

వర్ణనములు బిగువుగా చేయవలసినచోట సంస్కృత గుంఫనలను, సరళముగా చెప్పవలసిన స్థాన ములలో జాను తెనుగును సముచితముగా ప్రయో గించినాడు.

ఉత్తమ కవు లవలంబించు ప్రసిద్ధ వృత్తముల లోను, ఉపజాతులలోను కథ నడిపినాడు. కావ్య ములో రెండుమూడు తావుల మహాప్రస్థరను, ఆశ్వా

సాంత పద్యములలో మాలిసీ వృత్తమును మాత్ర మల్లినాడు. మొత్తము 565 గద్య పద్యములలో గద్య భాగము అయిదవవంతు ప్రయోగించినాడు. గద్యాలును దీర్ఘములు గాక అలతి అలతి కథాసంధికి తోడ్పడునవే. శబ్దార్థాలంకారములు సందర్భోచితముగా నుప యోగించినాడు. ఆయా సందర్భములనుబట్టి కొన్ని యెడల సంస్కృతము, కొన్ని యెడల ఆంధ్రము అంద ముగా జొనిపినాడు.

మనోజ్ఞ వర్ణనలు

సంభాషణలలో చాల చాతుర్యము, హాస్యము ప్రదర్శించుటయే గాక ప్రకృతి వర్ణనము, మానవ శరీర వర్ణనలు మనోజ్ఞముగా కావించినాడు. ముఖ్య ముగా విప్రనారాయణుని, దేవదేవిని, చోళనృపాలుని, ఆరామమును, ఋతువులను, దాసరిసానిని, వేశ్యావాటి కను, వేశ్యమాతను, బ్రాహ్మణ వటువును, జియ్యరును, దండనాయకుని, శ్రీరంగనాథస్వామిని వర్ణించు పట్టులు గణనీయములు.

స్వర్ణకార వృత్తాంతమును, న్యాయస్థాన విధాన మును, విప్రనారాయణుడు నిర్దోషి యని తెలిసినపిదప వైష్ణవులు చేసిన సత్కారమును కన్నులకు కట్టిన ట్లుండును.

కవి సముచితస్థానములలో స్వభావోక్తి సంభృతము చేసినాడు. సామెతలు, జాతీయములు, ద్రావిడ శబ్దములు తగినట్లు వాడినాడు.

ఈ కథను ఇందు పేర్కొన్న నలుగురు కవులే కాక, ఇతరులుకూడ శ్రవ్యకావ్యముగనో, దృశ్యకావ్యముగనో రచించినారు. ఇంతవరకు లభ్యమైన గ్రంథములలో సారంగు తమ్మయామాత్యుని కావ్యమే సరసమై, సహృదయ హృదయాహ్లాదియై, సర్వజన సమ్మోదకారియై విరాజిల్లుచున్నది.

సాహితీ సమితి :

ఒంగోలు, మే 14, 1971.

పరిష్కరణము - పాఠ నిర్ణయము

పరమ యోగు లని ప్రసిద్ధి గాంచిన పన్నిద్ద రాళ్వారులలో ప్రాతఃస్మరణీయుడు విప్రనారాయణుడు. ఇతడు శ్రీ విష్ణుమూర్తి వైజయం త్యంశమున జనన మంది, శ్రీరంగనాథునికి మాలికా కైంకర్యము నత్యంత భక్తి ప్రపత్తులతో గావించుచుండెను. విధి విలాసముచే నితనికి దేవదేవి యను వారకాంతామణితో సాహచర్య మేర్పడి, దేవ విత్తాపహరణ నింద వెన్నుంచెను. తుదకు శ్రీరంగని మహిత కృపకు బాత్రుడై విప్రనారాయణుడు ధన్యుడయ్యెను. ఇతని యీ గుణ గానమే వైజయంతీ విలాసము.

ఇట్టి యసదృశ భక్తి శృంగార కావ్యమును సారంగు తమ్మ కవి రస బంధురముగ సంతరించెను. దీనిని సంస్కరించి పరిష్కరించుటలో మాకు నుపయుక్తము లైన ప్రతులు:

1. బ్రహ్మశ్రీ శతావధాని పురాణం సూర్యనారాయణ శాస్త్రులచే బరిష్కృతమైన ప్రతి, వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండు సన్స్, చెన్నపురి, (1909).

2. వావిళ్ల ప్రెస్, మదరాసు (1966)-ప్రతి.

3. మదరాసు ప్రభుత్వప్రాచ్య లిఖిత గ్రంథాలయము నందలి వ్రాత ప్రతులు.

వై వ్రాత ప్రతులలో సరసములు, సందర్భోచితము లైన యపూర్వ పాఠము లనేకములు గనుపట్టినవి. వానిలో గొన్ని ప్రధాన పాఠములుగను, మరికొన్ని పాఠాంతరములుగను స్వీకరించితిమి. వానిలో గొన్ని:

ఇందు మొదటి పాఠము పూర్వ ముద్రిత ప్రతిలోనిది. రెండవది వ్రాత ప్రతిలోనిది.

అవ-6. (1) పరాంకుర వృత్తి

(2) పరాంకుశ వృత్తి

కవి యీ పద్యమున విష్వక్సేన స్తుతి గావించినాఁడు. విష్వక్సేనుఁడు సేనాపతి. శత్రువులకు 'అంకుశము' వలె నుండుట యతని ధర్మము. విష్వక్సేనాంశ సంభూతులైన నమ్మాళ్వారులకు 'పరాంకుశ ముని' యను బిరుద నామ ముండుట గమనార్హము. పరాంకుర వృత్తి యర్థ రహిత మైనది.

1-14. (1) పారంపర్య సమాగ తాద్వయ

(2) పారంపర్య సమాగత ద్వయ

శ్రీవైష్ణవులకు 'ద్వయ' మంత్రము చాల ముఖ్యము. అది వంశ పారంపర్యముగ నుపదిష్ట మగును. నిత్యానుసంధాన మంత్ర ములలో దీనికిఁ బ్రముఖ స్థానము. ఇది నారాయణాష్టాక్షరీ వ్యాఖ్యా రూప ద్వయోపనిష త్ప్రతిపాదిత మంత్ర రత్నము. ఇందే 'ద్వయ మంత్ర' ప్రసక్తి యన్యత్ర కాననగును (2-93).

1-65. (1) చోళ, విభునిఁ జోళాధిపతిఁ గాంచు వేడ్క-

(2) చోళ, విభుని నిచుళాధిపతిఁ గాంచు వేడ్క-

చోళవిభుఁడు, చోళాధిపతి - ఈ రెండును సమానార్థక ములు. ఇందు రాజు పేరు గానరాదు. నిచుళుఁడను రాజు చోళ దేశాధిపతి. "నిచుళేంద్రుఁడను చోళ న్యపతి ముందరను" అను తాళ్ళపాక చిన్నన్న పరమయోగి విలాస ప్రయోగము 'నిచుళ' నామమును ధ్రువపఱచుచున్నది. ఇట్లే 4-22 లోని 'నిఖిలేశుఁడు' అను చోట 'నిచుళేశుఁడు' అను పాఠము స్వీకృత మైనది.

2-35. (1) పెఱ చోటులన్ మెత్త, విరుల తూపు లేసి

(2) పెఱచోటు లుమ్మెత్త, విరుల తూపు లేసి

సూర్యుఁ డస్తమించెను. చీఁకటు లావరించెను. మన్మథుఁడు వెట్టి చెఱకు క్రోలకు మరులు తీవ యెక్కిడి, యుమ్మెత్త పూఁదూపులఁ బువ్వుఁబోండ్లపై నేసి, మరులు గొలిపెను. మర్లు తీవ= మర్లు మాతంగితీఁగ, ఇందు విల్లు, నారి, తూపు - ఇవి యన్నియు సహజముగనే యున్మా దాపాదకములు. ఇఁక నవి మన్మథునికి సాయము లైన వన్నచోఁ జెప్పవలయునా? 'మెత్త విరుల తూపులు' అను పాఠమున సారస్యము మృగ్యము.

2-38. (1) పాడు గోడలు నదీ సదనంబులు

(2) పాడు గోడ లసతీ సదనంబులు

ఈ పద్యమున విటీ విటుల సంకేత స్థలములు చెప్పఁబడినవి. నదీ సదనము లన్నియు విటావాసములే యని చెప్పలేము, అసతి= కులట. కులటల యిండ్లు 'చీఁకటి తప్పు'లకుఁ గడుఁ బ్రసిద్ధములు. అట్టే "గటి కుటీరముల్" అను పాఠముకంటె "ఘట కుటీరముల్" అను పాఠము సందర్భోచితము. ఘట కుటీరములు = సుంకరుల యిండ్లు.

3-36. (1) ప్రయ్యలు చేసెఁ దదీయ శీలమున్
గాచిన ధైర్య వజ్రమయ కంటకమున్

(2) ప్రయ్యలు చేసెఁ దదీయ శీలమున్
గాచిన ధైర్య వజ్రమయ కంకటమున్

విప్రనారాయణుఁడు నైష్ఠిక బ్రహ్మచారి. అతని శీలము ధైర్య మనెడు వజ్ర కవచమును దొడిగియుండెను. మన్మథుఁ డా వజ్రకవచమును దన నిశిత పుష్పాస్త్రములచేఁ బొడిపొడి చేసెను. విపనారాయణుఁడు కామార్తుఁ డయ్యె నని భావము. కంకటము =

కవచము; కంటకము = ముల్లు. ముల్లును బాణ మేసి రూపుమాపుట యసంబద్ధము,

3-70. (1) పుక్కిళ్ల వీడెంపుఁ దొక్కు మెండుగఁ జేసి
కంత గర్తంబులఁ గాపుఁగట్టి

(2) పుక్కిళ్ల వీడెంపుఁ దొక్కు మెండుగఁ జేసి
గండ గర్తంబులఁ గాపువెట్టి

ఈ పద్యమున వృద్ధ వేశ్యమాతల యాకారము వర్ణిత మైనది, వీరు తాంబూలపుఁ దొక్కును బెద్ద యుండఁగఁ గావించుకొని బుగ్గల సొట్టలయందుఁ గావలి నిల్పి యుంచుకొనుట సహజము. కాని కంత గర్తమున (గొంతున) నిల్పి యుంచుకొనుట యసాధ్యము.

3-74. (1) వెండి నాళంబుఁ బటికంపు గిండి చెంబు

(2) వెండి కాళంజి పటికంపు గిండి చెంబు

ఈ పద్యమున దేవదేవి పడకటింటి వైభవము వర్ణితమైనది. అందలి భోగ సామగ్రులలో 'వెండి కాళంజి' యొకటి. కాళంజి = తాంబూలము నుమియు పాత్ర. వెండి నాళముతోఁ బని యుండదు.

3-77. (1) కుందంబుల నలుగని యర, విందంబుల నరసి

(2) కందంబులు నరిగిన నర, విందము లలరించి

వర్షఋతువు కడచనెను. శరదృతు వేఁతెంచెను. అరవిందము లలరెను. శ్రీరంగని పూజ కమరెను. వర్షర్తువు కమలఫులకుఁ జెడ్డ కాలము. శరత్తున తామరలు తామరతంపరలై వికసించును. ఇది కవి సమయము. కందములు = జలదములు.

4-3. (1) విజన కాలాశ్రయీ, కృతవటుండు

(2) విలస ద్భుజాబ్జారి, దేవటుండు

విలసత్ = ఒప్పుచున్న, భుజ = (రెండు) బాహువులయందును, అబ్జి = శంఖముయొక్కయు, అరి = చక్రముయొక్కయు, దేవటుండు = తత్తచిహ్నములు గలవాఁడు. ఇది మాయా వటుఁడైన శ్రీరంగనాథునికి విశేషణము. వైష్ణవులకుఁ దత్త శంఖ చక్ర ముద్రా ధారణము విహితము.

4-116. అరియు శీతాంశు సోదరియును నజుఁడును

వాలు నిల్లాలుఁ దొల్చూలు నగుచు

ఈ పద్యమున ప్రతి పాదమందును 'అనుప్రాసము' కాన నగును. కాని 'అజుఁడును' అనుచోట నా నియమ భంగము కలిగినది. అక్కడ 'హరియును' అని వ్రాత ప్రతి పాఠము. హరి శబ్దమునకు విష్ణు వని ఊధ్వ్యర్థమున్నను నానార్థములలో 'బ్రహ్మ' యను నర్థమును గలదు. ఇట్లైన, అరి = సుదర్శన చక్రము (శత్రువు గాదు). విశేషార్థమునందు ఊధ్వ్యర్థమును విడనాడుట దోషము గాదు. ఎత్తుగీతిలోని "కెంపు పతకంబుఁ బాదంపు సొంపు నగుచు" అనుదానికి "కెంపుఁ బదకంబుఁ బదకంబు సొంపు నగును" అని వ్రాత ప్రతి పాఠము. రంగనాథునికిఁ గౌస్తుభ మణి పదకముగను, గంగా నది పద కము (పాద జలము) సొంపును గూర్చెను. ఈ యమకమును, బద్యమందలి క్రమాలంకారమును గమనార్హములు.

4-131. ఈ పద్యము వ్రాత ప్రతిలోఁ గ్రింది రీతి నున్నది.

శా, శ్రీ రమ్యం బగు మీ మహా మహిమ కించిత్తైన వర్ణింపుచోఁ
బారంబుల్ గనలేమికిఁ సరియ సూ! బ్రహ్మాదులున్ నేను, నం
భోరాశిం జులుకన్ మునుంగుటలకున్ భూభృ త్పరాణుల్ బలేన్
శ్రీరంగేశ్వర! శాశ్వత శ్రుతి శిర స్సింహాస నాధీశ్వరా!

దీనికిఁ గ్రింది యామునాచార్యుల శ్లోకము మూలము.

శ్లో. యద్వా శ్రమావధి యథామతి వాఽప్యశక్తః
స్తౌ మ్యేవ మేవ ఖలు తేఽపి సదా స్తువన్తః।

వేదా శ్చతుర్ముఖ ముఖా శ్చ మహార్ణవా న్తఃకో మజ్జతో రణు కులాచలయో ర్విశేషఃII

(స్తోత్ర రత్నము-8)

కవి యామునుల స్తోత్రరత్నముపై నెక్కువ మక్కువ యున్నవాఁడగుటచేఁ బై శ్లోక భావమును బద్యములో నిక్షేపించు కొన్నాఁడు.

కొన్ని సాంప్రదాయక తమిళ పదములు :

2-5 వేష్టువు = దోవతి

2-115 తిరుకట్ట = చీపురుకట్ట

,, తిరుకట్టసేవ = ఇల్లూడ్చుట

,, తిరుమూళిగ = ఇల్లు

,, తిరుమంజనము = స్నానము

,, తిరుపరిటము = వస్త్రము (తిరుప్పరివట్టము)

2-121 తిరువిళకు = దీపము

2-126 ప్రసాపడి = భుజించి (ప్రసాదప్పడి)

2-128 తళిగ ప్రసాదము = పళ్ళెరపుఁ బ్రసాదము

2-131 తిరుపణ్యారము = భక్ష్యము

2-132 తిరువరంగము, పెరియకోవెల = శ్రీరంగము

3-93 తొడప = చీపురుకట్ట

3-103 తిరుమణి = నామము

3-117 పెరుమాళ్ళు = భగవంతుఁడు

4-89 పిరాటి = ప్రియురాలు

4-129 తిరువాయ్మొళి = దివ్యప్రబంధము

కవికాలమునాటి కొన్ని నుడులు :

1-1 సజ్జపూజ = గూడబుట్ట
1-5 అలుకంగన్ = చలఁగా
1-81 కేళిక = అభినయము
2-5 పిన్నలి ప్రాఁడు = మొలప్రాఁడు
2-89 సముతై యున్నట్లు = ఆనపెట్టినట్లు
2-122 లావెత్తి = బిచ్చమెత్తి
3-20 మొదలి కచ్చ = మొదటి గోచి
3-64 పలగాడి = వెలిద్వారము (పలగాణి)
,, తిరిప గూడ = తాటాకు బుట్ట
3-109 ప్రమాని లట్టువ = దుడ్డుకట్ట
3-125 గంగరేవు = నీరాటరేవు
4-7 కైరవళ్లు = కాచుతోఁజేసిన యుండలు
4-55 అపాస్తుమాటలు = దురుక్తులు
4-62 బంగారపుం గోర = బంగారు గిన్నె
4-94 దిష్ట దిబ్బెము = బలిపీఠము

కొన్ని విలక్షణ ప్రయోగములు :

1-9 చకోర చందిరుఁడు
2-100 కొంగుపటి చెందటికైన (క్త్వార్థకేకార సంధి)
3-36 వివేకి (వివేకిని)
3-55 కంచినుం డిట (ఇకార సంధి)
3-90 మనందు (మనయందు)
3-96 ఆడినకోసము (ఆడినందులకు)
3-120 ఏడది (ఎక్కడిది)

3-125 చుట్టురాన్ (చుట్టును)

4-3 ఎవ్వ రాయనవు (ఇకారసంధి)

4-12 వెఱయగారు (ఇకారసంధి)

4-37 మళ్ల (మరల)

4-55 అవజ్ఞ మాట

4-106 ఏడాదిబట్టి (ఏడాదినుండి)

ఈ పరిష్కరణమునందు స్వీకరింపఁబడిన పాఠములు, పాఠాంతరములు సహృదయామోదకము లగునని యాశయము.

సంపాదకులు

శ్రీ

వెజయంతీ విలాసము

అవతారిక

[అవతారిక : ఇష్టదేవతా స్తుతి - పన్నిద్ద రాజ్యారులకు నతి - గురు వందనము - సుకవి నందనము - కుకవి నింద నము - కృతికర్త వంశాభివర్ణనము - స్వప్న సాక్షాత్కా రము - షష్యంతములు.]

ఇష్ట దేవతా స్తుతి

శ్రీ వసుధా సుతాంఘ్రి వివ
రింప శిరీష దళోపమాన, మీ
క్ష్మావరు కేల్ నిసర్గ గుణ
కర్క-శ, మశ్మము మెట్ట బల్కె నె
ట్టీ వసుధా వరుం, డనుచు
నింతులు వల్క-గ నంట గొంచు, లో
కావను డైన పెండ్లికొడు
కస్మ దభీప్సితముల్ ఘటించుతన్. 1

చ. జను లరు దంద నా ఘను డు చాపలతం దరియంగ జూచి, లో
నినిచిన కూర్మ నీడలను నెమ్మి రహిన్ బురి విప్ప, నయ్యెడం
గనుగొనువారికిన్ గలిగె గన్నులపండు వటంచు నెచ్చెలుల్
ననువులు వల్క-, గన్గొనల నవ్వు ధరా సుత మమ్ము బ్రోవుతన్.

చ. మిహిర తనూనపా ద్యుతుల మించి, సమంచ దుదార శక్తిచే
బహి రబహి స్తమ స్తతుల బాపుచు, శేష శయాను కార్య ని

ర్వహణ సమర్థమై, యతి పరంపర బెం పెసలార్చు నమ్మహా
మహిమము, సుదర్శనం బెపుడు మత్కృతి గూర్చు బ్రసన్న
[భావమున్.

క. అమరగ నే ఘను శేష
త్వమునఁ శేషిత్వ సార్థతం బరగును ద
త్కమలాక్షుం, డట్టి సహా
స్ర ముఖుండు వచః పరంపరల్ కృప సేయున్. 4

శా. దాసుండై, సఖుడై, తురంగమయి, చిత్ర చ్ఛత్రమై, మేలుక
ట్టై, సింహాసనమై, సుమ వ్యజనమై, యంకోత్తమంబై, రమో
ల్లాసిఁ జేరి భజించు వేదమయుఁ, గల్యాణప్రదున్, గీర్తి ము
ద్రా సీమంతవతీ మనోహరు, గరుత్మంతుం బ్రశంసించెదన్. 5

ఉ. వేత్ర లతన్ ధరించి, యరవింద భవాండ చ రాచ రావళుల్
చిత్ర గతిన్ నటించుటకు శిక్ష యొనర్పుగ సూత్రధారుడై,
మిత్ర శశాంకలోచనుడు మెచ్చఁ, బరాంకుశ వృత్తిఁ జెందు, మా
సూత్రవతీశుచేఁ గవిత చొప్పడుఁగాత నిరంతరాయమై. 6

ఉ. మంజుత రోష్ఠ బింబము సమంచిత దాడిమ బీజ పంక్తి లే
కం జవిఁ జూచి పల్కఁ చిలుకఁ బ్రియముల్ చినుకఁ
[జతుర్థీ

పంజర పాలికఁ బెనుచు ప్రౌఢ వినోది, ఘటించుఁ గావుతం
గంజభవుండు మత్కృతి ముఖంబున విశ్వజన ప్రమోదమున్.

శా. వీణా తంత్రి లస ద్గుణంబులు ము దావిర్భావముఁ జేయఁగాఁ,
బ్రాణంబుఁ బలె మ్రోము డించుక సుధా ప్రాయానులాపంబులఁ
బాణిఁ కూర్చుచు, సారెసారెకు రుచుల్ పాటింపఁ బల్కించు, న
వ్వాణీదేవి నటించు మద్విమల జిహ్వా రంగ మధ్యంబునన్. 8

ఉ. మ్రోటికి నిష్కళంక ముఖ మండలిఁ జంక్రమణంబుఁ జూచి, చె
ల్వేటిది యంచు గౌరి చలియింపఁగఁ, దన్మృగ డింభమున్ జటా

జూట తటంబునఁ బొలుచు సోమునిఁ జూపి, సుధాశ గొల్పుచుఁ
బోటిని వేఁడు న గ్గిరివిభుండు గృపఁ బముఁ బ్రోచుఁగావుతన్.

పన్నిద్ద ఱాళ్వారులకు నతి

ఉ. ఏ దమవి చ్ఛిఖామణు లహీన శయానుఁ బ్రపత్తి వాసనా
స్వాదము గ్రోలుచుఁ, మలయ శైల మరుత్తులు తేఁటి రీతి, స
శ్రీదయితంబుగా సహచరిష్ణువుఁ జేయుదు, రట్టి యాదివ
ద్వాదశ సూరి వర్యుల పదంబులు మానస వీథిఁ గొల్చెదన్. 10

గురు వందనము

క. వందారు దాస జనతా
మందారుఁ, వేద శాస్త్ర మహిత ప్రజ్ఞా
బృందారక గురు, మ ద్గురుఁ,
గంధాళప్పల గురుఁ జగ ద్ధితుఁ గొలుతున్. 11

సుకవి నందనము

క. జాతుల వార్తల నుపమల
గీతులఁ బద బంధముల ధరిత్రీ తల వి
ఖ్యాతిగఁ, గృతు లొనరించు పు
రాతన నూతన కవీశ్వ రావళిఁ గొలుతున్. 12

కుకవి నిందనము

క. గణ శుద్ధియు, గుణ శుద్ధియు
గణుతింపఁగ లేనివారు కవిత లటంచుఁ
గణములు దెలుపుకొనంగా
గుణ దోషము లెంచ నేల కుకవులయందున్? 13

వ. అని ప్రధాన దేవతా నమస్కా-రంబును, ననుచితేతర పురస్కా-
రంబును, నిజ గురు వందనంబును, సుకవి నందనంబును,
గుకవి నిందనంబును గావించి, మదీయ వచో విశేషంబుల

రఘువంశ వల్లభుని బొగడం దలంచినవాఁడనై, తదీయ దాస్య విహిత ప్రచారం బగు మదీయ వంశ ప్రకారం బభివర్ణించెద:

కృతికర్త వంశాభివర్ణనము

మ. ఇల శ్రీరామున కే మహర్షి వనిలో నిష్టాప్తి చే రాక పో
కలఁ బ్రేమఁ ఘటియింపఁ, బర్వతము లై కన్పట్టు ప్రామిన్కలా
మలకంబుల్ బలెఁ గేలఁ గై కొనియె, న మ్మౌనీంద్రుఁ, డానిష్ఠురో
జ్జ్వల దుల్లోక మహా స్సమాజుఁడు, భరద్వాజుండు తాఁ
[బెంపగున్. 16

వ. ఆ ఋషిమిత్ర పవిత్ర గోత్రంబున, 16

క. శ్రీరంగ హిమవ దంతర
భూ రంగ త్కీర్తి యగుచుఁ బొగడత కెక్కెఁ
సారంగధరుఁడు, నిర్జిత
సారంగ ధరుండు కీర్తి సర్వజ్ఞుఁ డిలన్. 17

క. సారంగధరుఁడు వెలయఁగ
సారంగునివా రటంచు సచివాగ్రణులై
పేరుం బెంపును గాంచి రు
దారత న య్యభవు లనఁగఁ ద ద్వంశ భవుల్. 18

శా. ఆ సారంగధరుండు రంగ మను భార్యారత్నముం బెండ్లియై
వాసిఁ వన్నెయు రా మెలంగి కనియెఁ, వంశావనుఁ.
[బావనుఁ
భూ సమ్రా డ్గణకావతంస నిర తాభ్యుద్గీత నానా కళా
ధీ సంధాన సురేంద్ర మంత్రి, గిరి మంత్రిఁ, మంత్రి మ్ముందార
[మున్. 19

క. గిరిమంత్రి మౌళి, చంద్రమ
తరుణీమణియందుఁ గనియె, దాన కళా భా
స్కర తనయుని ధరఁ దమ్మన,
ధర ధైర్యు, ననూన శౌర్యుఁ, దత గాంభీర్యున్. 20

మ. అనఘుం డా గిరి దండనాయకుని తమ్మామాత్య్ స ద్దాన సం
జనితోదార యశో విలాసనులు నిచ్చల్ గేరు, మందాకినీ
ఘనసా రామృత హార హీర సురరా డ్గాంధర్వ గంధేభ చం
దన మందార సుధాంశు బింబముల యందంబుల్ వినిందించు
[చున్.

ఉ. త మ్మనయంబుఁ బ్రోచుటకు ధారుణీ బంధులు బంధు పారిజా
తమ్మున, రామ భ క్తిఁ గని తార్క్ష్యకు లెల్లను వీని దౌరఃచి
త మ్మునఁ, జూపులం దనిసి ధా ర్మికు లీతని దెంత మంచి వృ
త మ్మున, నా గిరి ప్రభుని తమ్మున మించె నుదంచిత స్థితిన్. 22

ఆ. తమ్మమంత్రి గాంచెఁ దిమ్మాయియందు నం
దనుల శౌర్య సింహు నారసింహుఁ,
జతుర బుద్ధి చంద్రు, సత్కళా గుణ చంద్రు,
గిరి చమూ వరేంద్రుఁ గీర్తి సాంద్రు, 23

వ. అ క్కుమార రత్నంబులయందు, 24

క. సారంగు తమ్మమంత్రి కు
మారుఁడు నరసింహమంత్రి మహి వహి కెక్కెన్,
ధారాళ దాన, శమ, దమ,
పౌరుష, గాంభీర్య, ధైర్య, పటు శౌర్యములన్. 25

సీ. ఏ మంత్రి దాతృత్వ మిన తనూభవ కల్ప
భూజాత మేఘుల కోజబంతి,
యే మంత్రి మతి లీల యిభవక్త్రి షణ్ముఖ
స్వ రధీశ్వరుల మనీషలకు సాటి,
యే మంత్రి సత్కీర్తి హిమశైల కైలాస
పర్వ తేంద్రులకు సౌభాగ్య ధాత్రి,
యే మంత్రి విక్రమం బింద్ర నందన భీమ
చర్యలకును నతి స్తారకంబు,

తే. పరఁగ నే మంత్రి తేజంబు పవన మిత్ర
భాను భవ ఫాలలోచన ప్రభల కుద్ది,
యతఁడు బుధ బంధు లోక సన్నుతికిఁ దగఁడె
మంత్రి కుల హేళి నరసింహ మంత్రి మౌళి. 26

క. సారమతి యా నృసింహుఁడు,
వారాశి గభీరుఁ డతుల వైభవమున, గౌ
రీ రమణి నీశుఁడుం బలె
నారూఢాన్వయ వరించె నక్కమ సాధ్విన్. 27

సీ. అక్షాంత శాంతి దాం త్యతుల వర్తనముల
నల యరుంధతి సాటి యక్కమాంబ,
కల్యాణ రూప సౌశీల్య లక్షణముల
నవని పుత్త్రిక పోల్కి యక్కమాంబ,
ప్రణుత పాతివ్రత్య గుణ వైభవంబున
ననసూయ పెన్నుద్ది యక్కమాంబ,
యతిథి సంతర్పణ వ్రత విధానంబుల
నన్నపూర్ణకు జోక యక్కమాంబ,

తే. యనఁగ లక్ష్మీ కటాక్ష వైభవలబ్ధి
సకల సంప త్సమృద్ధిచే జగతియందుఁ
బొగడఁ దగు నస్మదాదిక పుత్త్రి జనని,
హరి కృపాలంబ నరసయ యక్కమాంబ. 28

చ. అనఘుఁడు తన్నృసింహవిభుఁ డా సతి యక్కమయందుఁ
[గాంచె ముం,
దనుపమ వర్తనుం డగు ననంతన మంత్రి శిఖావతంసమున్,
ఘనుఁ డగు వేంకటాద్రి గణక ప్రభు సన్నుతు, నా సహోదరుల్
చనువున వామ దక్షిణ భుజంబులువోలె సహాయులై తగన్. 29

చ. ఇన సమ తేజులౌ నృపుల నెల్ల మహమ్మదుశాహి యేలు నీ
యెనుబదినాల్గు దుర్గముల నేలిన యేలిక గోలకొండఁ, ద

ద్ధన నగరస్థలిఁ గరిణికం బొనరించెడుఁ దమ్మమంత్రి యా
జనపతి రమ్ము పొమ్మనఁ, బ్రజల్ జయవెట్ట, గృహస్థు లౌననన్,

వ. అట్టి వంశంబున మహోన్నతుండ నై వివిధ భోగంబు లనుభ
వించుచు నుండ నొక్కనాఁడు రాత్రి, 31

స్వప్న సాక్షాత్కారము

సీ. రవి కోటి రుచి పెంపు రవణింపు మణి కిరీ
టంబువాఁ, డురు లలాటంబువాఁడు,
ప్రతి లేక తన జోక ఛాసిల్లు సిరి పేరి
జోటివాఁడు, సువర్ణ శాటివాఁడు,
కరుణా రసము మించు కమలాళి వర్షించు
చూపువాఁ, డెన లేని చూపువాఁడు,
పలు వన్నియల మించు తులకించు డా మూపు
వింటివాఁ, డభ్రంబు వంటివాఁడు,

తే. నగు మొగంబున నెలవంక నలిక మయిన
తిరుమణి ధరించువాఁ, డొక్క దివ్య పురుషఁ
డెదుట నిలుచుండి, నా పేర నీవు సేయు
కావ్య మంకిత మొనరింపు భవ్య సరణి. 32

క. అని పల్క నంతలో మే
ల్కొని నలు దిక్కులను గలయఁ గన్గొని, స్వప్నం
బునఁ గుల దైవము రఘుపతి
నను భవ్యునిఁ జేయ వచ్చినాఁ డను తెలివిన్. 33

వ. ఆహా! మ త్పూరాకృత సుకృత పరిపాకం, బతి మధుర మధు
రసాస్వాదనంబున వెగటు పడునతండు క ట్వామ్లాదికంబు రుచి
గొను చందంబునఁ బురాతన ప్రాచేతస ముఖ్య మహా కవి వచ
స్సుధా రసంబులు క్రోలు వీనుల శ్రీరామచంద్రుండును మదీ

యాల్పసార వాక్యంబు లానుటకు నుత్సహించెఁ గృతార్థుండ
నైతి ననియ మ్మహానుభావునకు, 34

షష్ఠ్యంతములు

క. సుభగ నిజ పాదుకాఖ్య
ప్రభు లంబన భూరి రాజ్య పద భరతునకుఁ,
సభయ శరణాగ తామర
ఋభ రతునకు, నతుల స ద్యశో భరితునకున్. 35

క. భీకర ది క్తట కరటి ఘ
టా కట నిర్భేద చాప టంకారునకుఁ,
భూ కాంతా పీఠ ఖ్రాడ్
జ్యా కిణ కర్కశ భుజా విటంకారునకున్. 36

క. ఖల తాటకా విపాటన
బల దర్పిత సన్మహర్షి భావిత రక్షుఁ
కుల హింసాపేతునకును,
జలనిగి వైకుంఠ తులిత సాకేతునకున్. 37

క. రక్షో గణ విక్షోభణ
దక్షోద్భట బాణ ఘాళధ ళ్యాహత ధృ
గ్రక్షో దివాంధ పక్షున,
కక్షీణ వచో నుద త్సహస్రాక్షునకున్. 38

క. శ్రీ మహిళా మూర్త్యంతర
భూమి సుతా యోగ యోగ్య భువ నాద్భుత రే
ఖా మంగళాంగ జిత సు
త్రామ మణీ దామునకును రఘురామునకున్. 39

క. *అంభోద ప్రతిమునకున్,
గాంభీ ర్యోదధికిఁ, జటుల ఘన కౌత్రవ రా

టుంభీనస ఖగ పతికిఁ,
గుంభీభవ వినుతునకును, గుణ ధుర్యునకున్. 40

క. *పక్షీంద్ర ధ్వజునకు, సం
రక్షిత గంధేభునకు నిరంతర నుత ఫా
లేక్షణ గిరి ధృతికిఁ, జల
క్షేక్షణునకు, భక్త లోక చింతామణికిన్. 41

వ. సమర్పణంబుగా, నభ్యుదయ పరంపరాభివృద్ధిగా, నభిమతార్థ సిద్ధిగా, నే రచియింపం బూనిన వైజయంతీ విలాసంబను మహా ప్రబంధంబునకుం గథా క్రమం బెట్టిదనిన : 42

---

* ఈ రెండు పద్యములు వ్రాత ప్రతిలోనివి.

శ్రీ

వెజయంతీ విలాసము

కథా ప్రారంభము

[కథా ప్రారంభము - శ్రీరంగ క్షేత్ర మహిమ - మండ గుడి యగ్రహార ప్రశస్తి - నారాయణాహ్వాయుఁడగు శ్రీ వైష్ణవ గృహస్థ - వైష్ణవి భిక్షకు యతీంద్రుని యాక్షేపము - సంతానము లేమికి నాచార్య పత్ని సంతాపము - ఆచార్య పత్నికి స్వప్నమున శ్రీరంగని సాక్షాత్కారము - విప్ర నారాయణ జననము - శ్రీవైష్ణ వాచార విమల బుద్ధి - రంగనాథునికి విప్రనారాయణుని పుష్పమాలా కైంకర్యము - విప్రనారాయణుఁడు స్వయముగఁ బెంచిన పావన తులసీ వనము - విప్రనారాయణుని శ్రీధర సేవా రతి - వసంత శోభ - గ్రీష్మ ఋతు భీష్మత - భూ వసతి నున్న రతిదేవి దేవదేవి - మధుర కళా ప్రియ మధురవాణి - మధురా నగరీ ప్రశస్తి - దేవదేవీ మధురవాణుల సింగారము - చోళ రాజాస్థానిలో దేవదేవి వీణా వాదన వైదుష్యము - దేవదేవి నృత్య ప్రదర్శనము - చోళ భూపతి యొనర్చిన భూరి సన్మానము - ఆశ్వాసాంత పద్య గద్యములు.]

శ్రీరంగక్షేత్ర మహిమ

సీ. నిలిచె నే రాజధానిఁ బయోరుహాసను
సజ్జపూజ ననంతశయనమూర్తి,
చెండె నే కటకంబునందు సంతత సర్వ
పరిపూర్తితోడఁ ద్రిపా ద్విభూతి,
పుట్టి రే పట్టణంబునఁ దృణ ద్రుమ లతా
మూర్తులై తన్నిత్య ముక్త వరులు,

ప్రవహించె నే వీట౧ బరిఖా విభూతి న
వ్వీరజా ప్రవంతి కావేరి పేర,

తే. వేద శృంగంబు, నోంకార విగ్రహంబు
నైన, శ్రీరంగ దివ్య విమాన రాజ
మెచట నివసించె, నిల దాని నెన్న౧ దరమె?
పుణ్య నికరంబు, శ్రీరంగ పుర వరంబు. 1

సీ. ఆసించు నెపుడు నత్యాస క్తి న మ్మహా
నటు౧డు నే నగరి౧ గోణంగి గా౧గ,
వాంఛించు వా గ్వధూ వరు౧ డతిప్రేమ నే
పట్టణంబున మూ౧గ౧బాయు౧ దనము,
కాంక్షించు నింద్రు౧ డుత్కం ఠతో నే రాజ
ధానిలోపల నుపాదాన పరత,
కామించు దేవర్షి గణము లే పెను బ్రోల
శ్వపచ పక్షి మృగాది జంతు వృత్తి,

తే. విరజ కావేరియై పుట్టి పరిఖ గా౧గ,
బరమ పద వల్లభు౧డు రంగభ ర్త పేర
నాయకు౧డు౧ గా౧గ, వైకుంత నగరి తాన
యైన శ్రీరంగ పురము శక్యంబె పొగడ? 2

చ. రమణ౧ జెలంగు న న్నగరి రంగవిమాన శిఖాంత రత్న కుం,
భములు నిజ ద్యుతిం బొదువ౧, బ్రత్యహముఁ జనుదేఁచి చూచి
డెందమున సదా చలించు నను దార్చు రమాపతియే, త దేక ర
త్నముగ ననంత రత్నత పృథా యనుచుం ద దపాస్త తేజు౧డై.

ఉ. ఏ తఱి౧ జంద్రపుష్క-రిణి నీ౧తలు వెట్టుచు వేల్పు చాలుష
స్నాత్మ జనాఘముల్ చనెడు చందము, ద జ్జలజాత భృంగ సం
ఘాతము లుప్పరం బెగయు కైవడియుఁ, వివరింప నొక్క-తీ
యై తెలియంగ రామి నొక యప్పటికిఁ బరికించు రుంక్మతుల్.

తే. సారెసారెకుఁ బొర కర్పూర గంధు
లాడు కావేరి నీటఁ బెంపైన పైరు
పంటధాన్యంబు లలుకంగఁ, బండినట్టి
పుడమిలో వడ్లు, కర్పూరభోగు లయ్యె. 5

వ. అందు, 6

పీ. అలికాది కాంగంబు లనుగత శ్రీచూర్ణ
ధవ ళోర్ధ్వపుండ్ర బాంధవము నెఱప
వద నాంబుజములు దివ్య ప్రబం ధానుసం
ధాన వాసనతోడ నంటుసేయఁ,
గంత దేశంబులు కమలాక్ష తులసికా
మాలికా సౌహార్దలీల నడప,
బాహు మూలములు శుంభ త్పుదర్శన పాంచ
జన్య లాంఛన మైత్రి సంఘటింప,

తే. నాజవంజవ ఖేద మహాబ్ధి మజ్జ
దఖిల చేతన సంరక్ష ణావతీర్ణ
విష్ణు పర్యాయ మూర్తులై వీట నుండ్రు
భాగవతు, లాత్మ విద్యానురాగ మతులు. 7

పీ. రమణీయ తేజోఽవిరాజులు రాజులు,
పటు పరాక్రమ సముద్భటులు భటులు,
నిజ బలాధరిత ది గ్గజములు గజములు,
చరణ వేగ జితార్క హరులు హరులు,
వివిధ క్రతు ప్రీత విబుధులు విబుధులు,
కవి తాభినవ మరు త్కవులు కవులు,
రతిరాజ కంఠ హార మణులు రమణులు,
వర ధర్మ వర్తకుల్ వర్తకులును,

తే. గలిగి కైవల్య ఫల దాయక క్షితీంద్ర
భూమిరుహ వల్లి యైన యప్పుర మతల్లి,

విలయమున నశ్వరము గాక వెలయ నరసి
శాశ్వతంబుగ నేలు నధీశ్వరుండు. 8

సీ. విలయ స న్న గ్రోధ దళ శాయి శాంబరీ
బాలకుండు, త్రిలోక పాలకుండు,
కమలా కపోల కుంకుమపత్ర రచనా వి
చక్షణుండు, గజేంద్ర రక్షణుండు,
వివిధ షోడశ సహస్ర విలాసినీ మనో
రంజనుండు, నిశాట భంజనుండు,
సనకాది సంయమీశ్వర లోచన చకోర
చంద్రుండు, సుధాబ్ధి మందిరుండు,

తే. చరణ నీరాజన క్రియాచరణ కలిత
నమ దుమా సఖ శతమఖ ప్రముఖ దివిజ
రాజ కోటీర కోటీ విరాజి తాబ్జ
రాగ రత్న ప్రభుండు, శ్రీరంగ విభుడు. 9

తే. ఆ మహాదేవు కరుణా కటాక్ష వీక్ష
ణ ప్రభావంబువలన నిజ ప్రజలకు
దురిత రో గాపమృత్యువుల్ దొలగి చెలగు
పుణ్యా రమ తల్లి, శ్రీరంగ పుర మతల్లి. 10

మ. వియదుద్భ వ్యమిత ప్రభూత మహిమ చే విఖ్యాతయై, త త్పురో
భయ పార్శ్వంబుల నప్రయత్న పరిఖా భావంబునం బొల్చి న
క్షయ పుణ్యాకర వారి, వారినిధికిఁ గారాపు దేవేరి, వా
గ్దయితాద్రీంద్ర కుమారి, కుంభభవ సాక్షి న్నారి, కావేరి నాన్.

మండగుడి యగ్రహార ప్రశస్తి

క. ఆ సరి దగ్రణికడఁ, బెం
పై సప్త శతోర్ధ్వ శిఖ ధరామర నివహా

*వాసంబు మండగుడి యన,
భూసుర పుర మొకటి వెలయు భూ సుర పురమై. 12

తే. ఇందిరా సఖుఁ డను పేర నందు నుండు
నాదినారాయణుండు లోకైక భర్త
ఘోర కలికాల కలుషాంధకార తతులు
పారయకుండఁ గృపా దృష్టి పరఁగఁ జేసి, 13

శా. పారంపర్య సమాగత ద్వయ మనుబ్రహ్మజ్ఞు, లామ్నాయ చూ
డారూఢ స్ఫుట శేముషీకు, లరిష డ్వర్గో త్థి తాతంక ధి
క్కార స్వాంతులు, నిత్య భాగవత కైంక ర్యానురక్తుల్, నవ
శ్రీరామానుజ మూర్తు, ల ప్పురమున శ్రీవైష్ణ వాగ్రేసరుల్, 14

వ. అందు, 15

నారాయ ణాహ్వాయుఁడగు శ్రీవైష్ణవ గృహస్థు

సీ. వేద వేదాంగాది విద్యా ప్రవీణుండు,
పర తత్త్వ విజ్ఞాన పారగుండు,
నిత్య భాగవ తార్చ నాత్యుత్సుక స్వాంతుఁ,
డఖిల జీవ దయా పరైక బుద్ధి,
యతులి తైకాదశీ వ్రత నిత్య శీలుండు,
ద్వాదశీ వాసరోత్సవ విధాయి,
యగణిత శమ దమాది గుణ సంపన్నుండు,
త్రిభువన స్తుత్య నిర్మ్రద యశుఁడు

తే. వంశ పారంపరీ లబ్ధ వైష్ణవాంక
పంచ సంస్కార విభవ విభ్రాజమానుఁ,
డాత్త సన్నిహి తాదినారాయ ణాంఘ్రి
యుండు, నారాయ ణాహ్వాయుం డొక గృహస్థు. 16

---

* వాసము మండంగుడి యను

శా. ఆ నారాయణు ధర్మపత్నిఁ, బతి సేవా లోల, సంశీలతా
నూన ప్రౌఢ్య దగణ్య పుణ్య, నసమా నోదార శృంగార లీ
లా నిస్సారిత విశ్వలోక మహిళా లావణ్య, విఖ్యాన్వయ
శ్రీ నీరాకర లక్ష్మి, నెన్నఁ దగు లక్ష్మీ నామధేయంబునన్. 17

క. శ్రీ రమ్యత నా లక్ష్మీ
నారాయణు లుండ్రు, మనుజ నారీ పురుషా
కారము దాల్చిన లక్ష్మీ
నారాయణు లని జగజ్జనంబులు వొగడన్. 18

వ. ఇట్లా దంపతులు కుల శీల జనస్తుత్య నిత్యానుకూల దాంపత్యం
బులం బ్రవర్తించుచుండ నొక్కా నాఁడు, 19

వైష్ణవి భిక్షకు యతీంద్రుని యాక్షేపము

సీ. మహనీయ నలినాక్ష మాలికా వలయంబు
కుఱు బోడితలఁ జుట్టుకొన నమర్చి,
శ్రవ ణాస్య ఖుర శృంగ సహితమై కప్పారు
సారంగ చర్మ మంసమునఁ బూని,
పృథుల సాలగ్రామ పేటీ సహిత మైన
కకపాల కక్ష భాగమునఁ దాల్చి,
కాషాయ కౌపీన కలిత మస్కరి దండ
కుండికల్ చేదోయిఁ గుదురుకొల్పి,

తే. యడు గడుగునకు నారాయణా! యటంచు
నరుగుదెంచెఁ దదీయ గేహంబునకును
మాధుకర వృత్తి తనుయాత్ర మహిఁ జరించు
యతి వరుం డొక్కఁ డుండు మధ్యాహ్న వేళ. 20

వచ్చిన యతి ప్రవరునకు వైష్ణవ సతి
భిక్షమెత్తిన నత డా మృగాక్షిఁ జూచి,

'యెందు ననపత్య భిక్ష నే నంద' ననుచు
నొల్లక చనంగ, నతని క య్యువిద యనియె : 21

వ. మహాత్మా! వైష్ణవ గృహంబున దేవ పూజానంతరంబున నతిథి భాగంబు విభజించి నా యుంచిన శ్రీవిష్ణు ప్రసాదంబు, బ్రాహ్మ తాన్నంబునుం బోలె నుల్లంఘింపం దగునే? మీ రెఱుంగని ధర్మంబునుం గలదె? యేతదర్థంబుచిత్తంబునకు, దెచ్చుకొండనిన నతం డది యట్లకా నిశ్చయించి, నెమ్మది సమ్మతిలి, య మ్మాధుకరంబు, గైకొని చనియె, నంత న క్కాంతా రత్నంబును యతి వాక్యంబు మనంబునకు ఘనం బైన ఖేదంబు నాపాదింప, జింతాక్రాంతయై యున్న సమయంబున, దదీయ భర్త చను దెంచి, తన్నతో వైకల్యంబు, గాంచి, యిది యేమి కారణం బనిన, న య్యతివ యతి వాక్యం బెఱింగించి పతి కిట్లనియె : 22

సంతానములేమికి నాచార్యపత్ని సంతాపము

శా. 'దొడ్డా యీ కులమందు నెంచ, దగు, సాధుస్తుత్య వంశంబునం
బొడ్డత్నంబున, దేజరిల్లు జననంబుం బొందినఁ, వేల్పు రా
గిడ్డా పోష్య జనా కీమె, యను స త్కీర్తిం బ్రదీపించినఁ
గొడ్డా లైన వధూటి జన్మ మది పేరోఁ నిష్ఫలం బిమ్మహిన్. 23

తే. దాన ధర్మము లెన్ని చందముల నైన,
దగ నొనర్చిన, గల్గునే సుగతి జగతి ?
సార లౌకిక వైదిక కాచార నియమ
కలన గల పుత్ర తిలకంబువలన, గాక. 24

తే. "దేహి" యని చేయి చాచిన దేహి కిడను,
మనకు భోగింప, దగిన జీవన మొసంగి,
నంద నానంద మిడఁడాయె నిందిరాధి
పతికి నపచార మేమి చేసితిమొ కాని? 25

వ. అనిన న య్యతివకు, బతి యిట్లనియె : 26

క. కారణము లేక చెందవు
ధారుణి నాపదలు సంపదలు, నిందులకై
యారటపడి సర్వేశ్వరు
దూఱుట, గోరుటయు వలదు తోయజ నయనా! 27

వ. అని నిజ కాంత నూఱడించె, నా రాత్రి వేకువ న య్యిందువదన స్వప్నంబున, 28

ఆచార్య పత్నికి స్వప్నమున శ్రీరంగని సాక్షాత్కారము

ఉ. నల్లని మేను, నిల్వు తిరు నామము, పచ్చని పట్టు, *నాభిపై
దెల్లని తమ్మియున్, గలుగు దేవుఁడు కుంకుమ వన్నె పుల్గు రా
బొల్లని నెక్కఁ, నల్వుఁ దెలుపుం గల పువ్వుల దండఁ దెచ్చి, యు
త్పుల్ల నిజాంజలిం జిగురుఁబోఁడి కొసంగె వెసం గృపామతిన్. 29

మ. కరుణా వారిధి, శౌరి దివ్య సుమనో గంధోల్లస న్మాల్య మా
దరణం బొప్ప నొసంగ, నప్పుడె యహో! తద్వైజయం త్యంశ వి
స్ఫురణ గర్భము దాల్చి పొల్చెఁ గడు న ప్పూఁబోఁడి భాస్వ
ద్ద్యుతిఁ,
హరిణాంక ప్రతిప త్కళా వహన శోభాంచత్ప్రతీచీ రుచిన్. 30

వ. ఇట్లు గర్భంబు దాల్చి, నవ మాసంబులు పరిపూర్ణం బైన యనంతరంబ, 31

విప్రనారాయణ జననము

క. మాసంబుల లోపల, నే
మాసము దా ననియె మున్ను మధుసూదనుఁ, డ
మ్మాసమున నింద్ర దార ర
మా సము య ప్పుణ్యవతి కుమారుం గనియెన్. 32

---

* శాల్వయున్, దెల్లని తమ్మి నాభిఁ గల

వ. ఇట్లు జన్మించిన యక్కుమార రత్నంబునకుఁ గ్రమంబున జాతకర్మ నామకరణాది సంస్కారంబు లొనఁగూర్చి, విప్ర నారాయణాభిధానుం జేసి, యర్హ కాలంబున సుపనీతుం గావించిన యనంతరంబున, 33

తే. వేద వేదాంగ శాస్త్రాది విద్య లెల్ల
గురు ముఖంబునఁ జదివి తత్పరత నతఁడు,
విష్ణు పద భక్తులఁ గని సేవించి, పుడమి
నెరఁగు మీ పాద రేణువు నే నటంచు. 34

తే. భక్తులకుఁ దొండ, రంఘ్రి శబ్దమున కడియు,
రేణుసకుఁ బొడి యనియు నీ రీతి ద్రవిడ
భాషఁ బరఁగుటఁ జేసి, త ద్భాష జనము
లతనిఁ 'దొండ రడి ప్పొడి' యంద్రు భువిని. 35

శ్రీవైష్ణవాచార విమల బుద్ధి

సీ. సాత్త్వికత్వమ్ము పుంస్త్వమువహించిన రీతి,
వినయంబు మూర్తీభవించినట్లు,
కరుణ మనుష్య విగ్రహము దాల్చిన పోల్కి,
జ్ఞానంబు సాకార మైన పగిది,
సత్యంబు పురుష వేషము ధరించిన లీల,
తాత్త్వి శరీరవంత మగు భాతి,
శాంతంబు మానవ జన్మ మెత్తిన జాడ,
హరిభక్తి తను వొందినట్టి సరణి,

తే. సకల కల్యాణ గుణ రత్న జలధి యగుచు
వెలయు శ్రీవైష్ణవాచార విమల బుద్ధి
భగవ దష్టాక్షరీ మంత్ర పరమ జప ప
రాయణుం డైన, విప్రనారాయణుండు. 36

రంగనాథునికి విప్రనారాయణుని పుష్పమాలా కైంకర్యము

క. వనమాలి కాంశమున సం
జనితంబగు వాసనా వశమున నతనికిన్
వనమాలిక లంబుజ లో
చనునకు నర్పించు బుద్ధి జనియించుటయున్, 37

సీ. భూత నిర్మాణైక చాతురి గల్గి గ
ల్పాది నెయ్యది విష్ణు డజున కొసఁగె,
నజుఁడు నెద్దాని నిజాత్మజుం డైనట్టి
మనువు ప్రార్థింప సమ్మతి నొసంగె,
మనువు నిక్ష్వాకు వేఁడిన నేది యొసఁగెనొ,
యర్చించె నాతఁ డెయ్యది యయోధ్య,
నిక్ష్వాకు పిమ్మట నెద్ది దాఁ బూజించి
జానకీపతి విభీషణున కిచ్చె,

తే. నతఁడు గొనిపోవఁ జంద్ర చో ళాధిపతికి
నిచ్చిన వరమ్ముఁ దలఁచి, వాఁ డేలు చోళ
దేశమందున నిల్చె నే దివ్యధామ
మట్టి శ్రీరంగ ధామంబునందు మిగుల. 38

తే. ఆది భోగీంద్ర భోగ శయ్యా తలమున
నుభయ దేవీ సమేతుఁ డై యున్న దేవ
దేవుఁ, గరుణాపయోధి, రాజీవ నాభుఁ
బ్రేమఁ బూజించు నవ పుష్ప దామకముల. 39

వ. ఇట్లు పూజించుచుండి, 40

తే. పరుల తోఁటల విరుల చే సరుల నెంత
పెంపుగా స్వామి కే సమర్పించుచున్న
దీనిచేఁ గూలి మాత్రంబె కాని పూర్ణ
ఫలము రాదని యొక్క యుపాయ మెంచి, 41

విప్రనారాయణుఁడు స్వయముగఁ బెంచిన పావన తులసీ వనము

క. ఆ మహి శ్రీరంగేశ
స్వామికిఁ బడమటఁ గవేరజా తీరమునఁ
భూ మకుటం బై తనరెడు
శ్రీ మకుట ద్వీప మధ్య సీమమునందున్, 42

క. దేవార్చనా నిమిత్తము
దా వేఱొక తోఁట వేయఁ దలఁచి, యతం డా
తావు గృహస్థులచేతఁ
వేవిలి సుక్షేత్ర భూమి విలువకుఁ గొనియెన్. 43

వ. ఇట్లు గైకొని, 44

తే. అది మటీయు మెత్తఁగా దున్ని, యచ్చుగట్టి,
విత్తనా లల్కఁ, యలరుఁ దీవియల యంట్లు
నాటి, కావేరి రజము సాంద్రముగఁ జల్లి,
విసువ కేతాన నెత్తుఁ గావేరి నీరు. 45

క. జాదులు, చేమంతులు, విర
వాదులు, కురువేరు, కుంద, వాసంతికలుఁ,
గేదంగులు, కరవీరము
లాదిగఁ బ్రోదిగను జెసె నారామమునన్. 46

తే. చుట్టు పంచాది వెట్టించి, కపె నందుఁ
జవుక్కముగ మూఁడు చేతుల చవికె యొకటి,
నేమమునఁ బెంచెఁ దత్పురో భూమిఁ బరమ
పావనం బైన యొక తులసీ వనంబు. 47

వ. ఇ ట్విధంబునఁ బుష్పవాటిఁ బాటించు నతండు, 48

విప్రనారాయణుని శ్రీధర సేవా రతి

శా. స్వాధ్యాయంబుఁ బఠించు సాంగకముగా, సంధ్యాద్యనుష్ఠానముల్
విధ్యుక్త క్రియ నాచరించుఁ దతితో, ప్రేల్చెఁ బ్రపూతాత్ముఁడై,
మధ్యే రంగశయానమూర్తి కిడు సమ్య గ్భక్తితో మాలికల్,
మధ్యాహ్నంబునఁ గుషి భిక్షఁ దనుపుఁ, మాధూకర ప్రక్రియన్.

క. ఈ రీతిని భైక్షము తను
ధారకముగ నతఁ డనారతము నేకత మ
య్యారామముఁ బోషించును
భూరి సముత్సుకత శిశువుఁ బోషించు గతిన్. 50

క. శ్రీధర సేవా రతుఁ డగు
నా ధరణీసురుని తోఁట నలరించుటకై
సాధు గతి వచ్చెనో? యన
మాధవుఁ డేఁతెంచె వన రమా ధవుఁ డంతన్. 51

వసంత శోభ

సీ. మదన ప్రతాపాగ్ని మంటలు వోలె లే
మావులఁ జివురు జొంపములు వొలిచె,
నసమాయుధుని కీర్తి యెసఁగు కైవడి మల్లి
కా కుంజములను మొగ్గలు దనర్చె,
స్మర గజ కర్ణ చామరము లై పున్నాగ
ములఁ బ్రసూన గుచ్ఛములు ఘటిల్లె,
జలజాస్త్ర బల రేణువులు నాఁగ సంపెంగ
గమి మరు ద్గత పరాగములు నెరసెఁ

తే. *గుసుమ బాణాసన ముహు రాఘుష్యమాణ
కాహళీ శంఖ పటహ ఢక్కల తెఱంగుఁ

---

*గుసుమబాణ సునాసీర ఘోషమాణ కాహళీ శంఖ తుత్తుంబి

దాల్చె నామని యన, మహా ధ్వని నుదార
కీర కలకంఠ సమద భృంగీ కులంబు. 52

పీ. అంగ జాఘా తాంతరంగ జాయా కాంత
ఘోర వాయవ్య కింశారుతములు,
జర దురంగమ పరిస్ఫుర దుపహ్వార గిరి
స్థైర సంచార నిర్భరుతములు,
స్మర సమీక స్విన్న సరస కాంతోత్పన్న
భూరి ఘర్మాంభ శ్మరారుతములు,
పథిక మర్దన మహా రథిక మన్మథ సహా
యోరు వీర విహార చారుతములు,

తే. హరి గతి సంచరించెఁ, గావేరికా ప్ర
తీర సారస కమల కల్హార కుముద
సార సార భ్యసంభార భార వహన
మార పరిచార మధుమాస మారుతములు. 53

వ. అప్పుడు వన్యాభిరామంబులు, వర్ధిత యామంబులు, వాచాల శుక పిక స్తోమంబులు, వలమాన భృంగంబులు, వాహ్యాళి విహరదనంగంబులు, వర్ధిష్ణు మలయ పవమానంబులు, వర్ధిత జాతి ప్రసూనంబులు, వాసిత శీత లాంభంబులు, వల్గ త్పరాగ ధూసరంబులు నైన య వ్వాసరంబులయందు, 54

క. దివమును రేలును నధికో
త్సవమున నా వైష్ణవావతంసము వికస
న్నవమాలి కాది సుమముల
నవ మాలిక లింది రాధినాథున కొసఁగున్. 55

తే. పాట లాది సుగంధ పుష్ప ప్రకరమ
లామని సృజించె శ్రీరంగ ధామునకును
హేమ పుష్పంబు లలరింతు నే నటంచు
వచ్చెనో? యన వేసవి వచ్చె నంత. 56

గ్రీష్మ ఋతు భీష్మత

సీ. చండ భానుఁడు కక్కసము చేసి మున్ను దా
మహి కిచ్చు నప్పులు మరలఁ గొనియె,
వారి పూర్ణము లైన వసు ధార కలశముల్
శివ లింగ మూర్తుల శిరము లెక్కి,
నృప మందిరములఁ బానీయ కుంభంబులు
వెస నుట్టి గట్టుక ప్రేలఁ దొడఁగె,
భువి నెల్ల జనుల దప్పులు మాన్పు తక్రంబు
దా దప్పి గొని నీళ్ళు ద్రావఁ జొచ్చె,

తే. హరుఁడు కైలాస కుధర నాథాగ్ర వసతి
విడిచి వట మూల తలమున విశ్రమించె,
సతత నిజ దీర్ఘ తా తనూకృతి నిశా ప్ర
హరము లగునట్టి గ్రీష్మ వాసరములందు. 57

మ. నవ ధూళి ప్రవితాన ధూసరిత నానా దిక్కులై, భాను వై
భవ ధూ తాతత వారి పూర మగు న బ్బల్ వేసవిన్ వాసవీ
య వధూ సౌధ శిఖావ శావళుల నాట్యం బాడఁ జేయుఁ దవిఁ
దవ ధూమధ్వజ దహ్యమాన గహ నోద్య ద్భీమ ధూమ చ్ఛటల్.

ఉ. వేఁసగి వెట్టఁ గ్రాఁగి, పృథివీ తల మంతయు వేఁడి మంగలం
బై నెక లీనఁ, బ్రాణి నివహంబులు లాజలు వోలెఁ బ్రేలఁగా,
నా సమయంబునఁ శరణమై యొక కొందలఁ బ్రోచె ధాత్రిపై
నాసవ పాన కించి దవ శాబ్జముఖీ కుచ కుంభ శైత్యముల్. 59

వ. తత్కాలంబున, 60

క. శ్రీరంగ విభుని సేవకు
సౌరాంగన లవనిఁ బణ్య సతు లైరో నా,
మా రాంగ బలము లై తగు
వారాంగన లుండ్రు రంగవసతి నసంఖ్యల్. 61

'భూ వసతి నున్న రతిదేవి దేవదేవి'

సీ. వలరాజు శృంగార వనములోఁ గ్రొమ్మావి,
కందర్ప మాయల మందు క్రోవి,
చిత్తజన్ముఁడు విట శ్రేణి కిచ్చిన యావి,
మదను సామ్రాజ్య సంపదల దీవి,
కమలా తనూజ రాగ రసంపు నడబావి,
జలజాస్త్ర మెక్కెఁంపు సన్నకావి,
పుష్పకేతను వలపుల యేటి నడు దీవి
శంబ రారాతి యార్జనపు నీవి,

తే. దాని సౌందర్యమున కీ విధాతృ సృష్టి
సరి సమం, బీడు జో డెన్న సతులు గలరె?
పచ్చవిల్కానితో నల్లి వచ్చి రంగ
భూ వసతి నున్న రతిదేవి దేవదేవి. 62

తే. అనుచు హిమశైల సేతు మధ్యమునఁ గల్గు
ధాత్రి జను లెల్ల వినుతింపఁ బాత్ర మయ్యె,
విట మృ గాఖేట పర్యట ద్విషమ బాణ
ముక్త మాయా కురంగి, య మ్మోహనాంగి. 63

మధుర కళా ప్రియ మధురవాణి

తే. ఆ తరుణి యక్క, బహు నృత్య గీత వాద్య
కళల పెన్నిక్క, వలరాజు కంచు ఢక్క,
ధర 'న హి ప్రతి' దాని సౌందర్యమునకు
మహిత శృంగార రస వేణి *మధురవాణి. 64

తే. అర్థి న య్యక్కయును, జెలియలును నృత్త
గీత వాద్య నిరూఢిఁ బ్రఖ్యాత మైన

---

* మంజువాణి.

మేళ మొనరించుకొని, ప్రౌఢి మెఱసి, చోళ
విభుని నిచులాధిపతిఁ గాంచు వేడ్క నరిగి, 65

మధురా నగరీ ప్రశస్తి

తే. కాంచి ర య్యంతు లంభోధి కాంచి రమణి
కొప్పు మాణిక్య మను పోల్కి నొప్పుదాని,
దంభ దైతేయ కుంభి మర్దన కపర్ది
మండలీ ఖండ విధు సుధా మధుర మధుర. 66

సీ. వేద శాస్త్ర పురాణ విహిత నానా కళా
శ్రేణి పారాయణ క్షోణి సురము,
ప్రథన దుర్జయ రిపూన్మథన విశ్రుత శౌర్య
నాన్య సామాన్య రాజన్య వరము,

వాణిజ్య కృషి పశు త్రాణ నిర్మల ధర్మ
జీవికా ధని కోరు భూ విసరము,

జన్మ ప్రభృ త్యగ్రజన్మ శుశ్రూ షాతి
దీప్ర విజ్ఞాన శూద్ర ప్రకరము,

తే. నిరత సేవాగ తాప్త ది గ్ధరణిపాల
తతి నివాసార్థ భర్మ నిర్మిత నవీన
జీవమణి సౌధ యూథ శోభా విరాజ
మాన శాఖా నగర మ మ్మహా నగరము. 67

తే. అట్టి మధురా నగరముఁ దొయ్యలులు చేరి,
వెసఁ బ్రవేశం బొనర్చి య వ్వేశవాటి
గోత్ర శాలిక విడిది గైకొని వసించి
రంత నరుణాంశుఁడును బశ్చిమాద్రిఁ దరిసె. 68

ఉ. రాగము నిండె, నంత< దిమిరంబును బర్వె, ననంతరంబ తా
రాగణ ముల్లసిల్లె, నట రా జొదవెన్, దరువాత< జంద్రికా
భోగము సా<గె<, బిమ్మట బుభుక్షలు దీర< జకోర పంక్తికిన్,
జాగరణం బొనర్చె< బటు సాంద్ర మధూళికలై కుముద్వతుల్.

క. ఈ విధమున న య్యామవ
తీ వైభవ మొప్పు మిగుల దృష్టించుచు, ని
ద్రా వశత శయ్యకుం జను
కైవడి రే రాజు గ్రుంకు గట్టున కరిగెన్. 70

ఉ. ఆ యెడ< దూర్పు తెల్ల నగునంతనె శుక్రు<డు దో<చె<, దారకల్
చాయల< జిల్లగింజ లయి జాటె<, బదాయుధకోటి 'కొక్కొ-రో
కో'యని క్రమ్మొసె, నద్దమునకున్ బ్రతియై శశి తాటె, సంజ కెం
పాయత మయ్యె< బ్రాచి, నుదయాచల మెక్కె< బయోజబంధు<
[డున్.

వ. అంతకు మున్నె మేల్కాంచి, సమయోచిత కృత్యంబులు దీర్చి,

దేవదేవీ మధురవాణుల సింగారము

సీ. ముఖ మజ్జన మొనర్చి నఖ రేఖ రేఖగా<
గమ్మ కస్తూరి నామమ్ము< దీర్చి,
నునుపుగా< దట్టు పున్నున దువ్వి పువ్వు దం
డలతోడ< గోరకొప్పులు ఘటించి,
సొమ్ముల సొమ్ములౌ నెమ్మేనులకు వింత
యందంబుగా< దావి గంద మల<ది,
పావడ·రంగు పైపై వన్నియలు గుల్కు-
వలిపెంపు మడు<గు< జల్వలు ధరించి,

తే. కప్పురపు< దావి చికిలి బాగా లొసంగి
యడపక త్తెలు తెలనాకు మడుపు లొస<గ

నందియలు మ్రోయ నాస్థాని కరుగుదెంచి
రింతు లల కంతు పట్టంపు దంతు లనఁగ. 73

క. ఘూ రమణుఁడు కొలు విచ్చి, హ
జారమ్మున నుండునట్టి సమయ మెఱిఁగి యొ
య్యారమ్మున నభినవ శృం
గారమ్ములు మెఱయఁ జని ప్రగల్భత మీఱన్. 74

చోళ రాజాస్థానిలో దేవదేవి వీణా వాదన వైదుష్యము

మ. విధు బింబాస్యలు గాంచి రున్నత చల ద్వీచీ సముద్య ద్వీలా
స ధురాంచ ల్లవ ణేక్షుసార మదిరా సర్పి ర్దధి క్షీర నీ
ర ధునీశాన చిరత్న రత్న రశనా రాజ త్కటి స్థార వి
శ్వ ధరా రక్షణ దక్ష దక్షిణ భుజ వ్యాళేంద్రుఁ జోళేంద్రునిన్.

వ. కని, వసంత సమయ వికస్వర మాధురీ రమా ధురీణ నిరాఘాట చాటు వా గ్వైఖరీ సుధా సారంబు త త్సభాగారంబున దైవారఁ గైవారంబు గావించి, తదీయ నిర్దేశంబున నుచిత ప్రదేశంబున నాసీనలై, 76

చ. సవరణ వీణఁ గైకొని, భుజంబున నొండొక కాయయున్, నిజాం
క వసతి నొక్క కాయముఁ దగం బొసఁగించిన, రెంటి సందునం
గువలయ పత్ర నేత్ర కుచ కుంభము పొల్చు ధృతో త్తరీయమై
గవిసెనతోడి కాయ గమకంబునఁ ద త్సదృ శోజ్జ్వ లాకృతిన్.

సీ. శ్రవణ సంకుమదంబు సంధించి, ముని వ్రేల
మృదురీతిఁ బై తీఁగె మెఱుఁగు సేయు,
శ్రుతులు విజ్జో డైనచోఁ దంత్రి బిగువుగాఁ
బీడించు, గిటగిట బిరడఁ ద్రిప్పు,
గోట నూనంబుగాఁ బాటలోపలఁ గేలఁ
జిటిపెట తాళంబు ఘటన నడుపుఁ,

బరఁగించు నప్పటప్పటికిని గద్దెపై
గెంటసంబైన క్రేఁగంటి చూపు

తే. పొసఁగి, నిజ హస్తములను నిం పొలయఁ జిత్ర
భంగి వినుపించు గీత ప్రబంధ తతులు,
చేత నాచేతనములు సంప్రీతిఁ గరఁగఁ
జంచలేక్షణ వీణ వాయించునపుడు. 78

క. ఏణాయత లోచన స
ప్రాణాయత చిత్ర గాత్ర పాంచాలిక యై
వాణియ యీ రూపో? యన
వీణియ వాయించె దోఃప్రవీణత మెఱయన్. 79

వ. అంత, నమ్మహీకాంతుం డెంతయు సంతసిల్లి, య య్యింతుల కుడుగర లొసంగి, విడుదల కనిపిన, దేవదేవిం జూపి మధుర వాణి మహీజాని కిట్లనియె: 80

ఉ. 'బాలిక, రంగశాయి గుడి పాత్ర, నృపాలవరేణ్య! నీవు మా పాలికి రంగశాయివి, కృపా మతి నానతి యిమ్ము, మాపునం గేళిక చూపు'నన్న నృపకేసరి యట్ల యొసంగ, భూమి భృ న్నాళికిఁ గేలు మోడ్చి చని, మాపటి కొల్వున నా విలాసినుల్. 81

వ. నర్తన సన్నాహంబునకు ననుకూలం బైన మేళంబుతోఁ జను దెంచి, నృపాలునిం గాంచి, నిజోచిత స్థానంబున నిలిచిన, 82

దేవదేవి నృత్య ప్రదర్శనము

చ. అరుదుగ వాద్య విద్య బిరు దందిన వాదనకారు లత్తఱిఁ గరములు రెండు నొక్కసరిగా మురజంబులు పుట్టి, ధిమ్మనఁ మొరయఁగఁజేసి, కాంస్యరవముల్ సెలఁగఁ, నియతావధానులై సరి వినిపించి రుక్తగతి జంపె ధ్రువ వాద్యట ముఖ్య తాళముల్.

వ. అంత, 84

క. రంజిత పద మంజీరక
ఖంజితము సెలంగ, రంగ సీమ నిలిచి, పు
ష్పాంజలియు, వసుమతీ పతి
కంజలియు, నొనర్చె సభ్య లభినుతి సేయన్. 85

క. లోల సమీర కిశోరక
లాలస విహృతి క్రి యాచ లాచల దీప
జ్వాలిక పోలిక నిలిచెఁ
బాలిక నృత్యాదిఁ దత్స భాగారమునన్. 86

వ. ఇట్లు నిలిచి, 87

మహా ప్రగ్ధర.

తవణింపఁ ముమ్మరం బై తవణి మలహరుల్ ఢొకితాడంబర స్ఫూ
ర్తి విజృంభింపంగ, రంగోర్వీని బిరుదు పచారించి య చ్చాటు
[కారుల్,
"హావుదప్పా! పాత్రరాయా! యహహ! బళి బళీ!" యంచుఁ బె
[ల్లెచ్చరింపఁ,
రవళిన్ నర్తించెఁ గాంస్యారవ మురజ ముఖారావ భావానువ్యక్తిన్.

సీ. నాగ స్వరంబు గానము భుజంగియుఁ బోలె
గీత మంగళము నంగీకరించి,
హస్త విన్యాస ప్రశస్త విభ్రమముల
నయ మొప్ప నర్థాభినయముఁ జూపి,
వివిధ వీక్షా విలాస విచిత్ర నటనలఁ
బాటించి భావంబు తేటపఱిచి,
చరణ నూపుర ఝణంఝణ నినాదంబులఁ
దాళ మానము దీపితంబు చేసి,

తే. లాస్య మొనరించె నక్కమలాస్య యపుడు
కోపుకోపున దొర లెల్ల దోఁపు లొసఁగ

నాయకుఁడు బాపురే! హో! పురే! యటంచుఁ
*గట్నములు పైఁడికోర బాగాలు నంప. 89

వ. అంత 90

సీ. సవ్య హస్తం బర్ధ చంద్రాభినయముతోఁ
గౌనంటి కటి తటిఁ గదియఁ జేర్చి,
కొనగోళ్ల నుదుటఁ గ్రమ్మిన పెం జెమట మాటి
మాటికిఁ దిగిచి పో మీటికొనుచుఁ,
జనుకట్టు చిప్ప చుట్టును ఘన స్తన కాంతి
చల్లించి యురముపై వెల్లివిరియఁ,
గోప ఘూర్ణిత మైన కొదమ నాగువు వోలె
ణి
నలఁత నిట్టూర్పు లందంద నిగుడ,

తే. నలస వళితంబు లైన కటాక్ష వీక్ష
ణాంచలంబులు, యువ ధైర్య కంచుకములు
చించి చీకాకుపఱచి విసంచుఁ జేసె
రామ నర్తన కేళి విరామ వేళ. 91

చోళ భూపతి యొనర్చిన భూరి సన్మానము

మ. అపు డా చోళ వసుంధరాధిపతి నా నానర్ఘ్య భూషాంబరా
ది పదార్థ ప్రకరంబు త్యాగ వహిగా దీనారముల్ వేయు నూ
ట పదారుల్ గృపసేసి పంపినఁ బ్రహృష్ట స్వాంతలై, కాంత లా
నృపతిం గేలు మొగిడ్చి వీడుకొని, నిర్ణిద్ర ప్రయాణంబునన్.

తే. నిజ పురముఁ జేరవచ్చి త న్నికట భూమి
విపులతర మైన యొక వట విటపి నీడ
నెండవడి శాంత మగుదాఁక నుండి రచట
నచటఁ దమలోన ముచ్చట లాడుకొనుచు. 93

---

* కటకములు

ఆశ్వాసాంత పద్య గద్యములు

చ. తరణి కులీన! లీన వసుధా సుర నందన జీవ మారుతో
దరణ ధురీణ! రీణ సురధామ పునఃపరిపూర ణోదితా
పరిమిత పుణ్య! పుణ్యజన భంజన! భం జన బద్ధ కంకణ
స్ఫురిత భుజాగ్ర! జాగ్ర దవబోధ సుఖామృత సింధు బాంధవా!

క. దివిజ కిరీటిత పద ప
ల్లవ సేవా నిరత భరత లక్ష్మణ శత్రు
ఘ్న విభీషణ రవినందన
పవనజ యువరా ణ్ముఖా ప్త పరివార జనా! 95

మాలిని. దశరథ కుల దీపా! తథ్య ప ఛ్యానులాపా!
విశద గుణ కలాపా! వేద వేద్య స్వరూపా!
యశరణ గణ గోపా! హవ్యవాహ ప్రతాపా!
సశర శరధి చాపా! సాగ రోత్పన్న కోపా! 96

గద్యము

ఇది శ్రీమ దాపస్తంబసూత్ర భారద్వాజ గోత్ర పవిత్ర శ్రీరామచంద్ర కరుణా తరంగిత కవిత్వ వైభవ సారంగు నృసింహమంత్రి తనూభవ పరిచిత భగవద్భాగవత కైంకర్య విధాన తత్పరాభిధాన ప్రణీతం బైన వైజయంతీ విలాసం బను మహా ప్రబంధంబునందుఁ
ప్రథమాశ్వాసము.

శ్రీ

వైజయంతీ విలాసము

ద్వితీయాశ్వాసము

[విప్రనారాయణుని సు మారామ రామణీయకము - దేవ దేవీ మధురవాణులు విప్రనారాయణునకు మ్రొక్కుట - దేవ దేవి పరిహాసము - మధురవాణి మందలింపు - విప్రనారా యణుని విటు నొనరింతు నని దేవదేవి ప్రగల్భములు - దేవదేవీ మధురవాణుల పన్నిదములు - అంధకార వర్ణనము - చంద్రోదయ వర్ణనము - విటీవిటుల వినోదములు - సూర్యో దయ వర్ణనము - విప్రనారాయణుని వంచింప దాసరిసాని యైన దేవదేవి - దేవదేవి కల్లబొల్లి పలుకులు - వేశ్యా గర్భా ణము - దేవదేవి వైరా గ్యాభినయము - వేశ్యను బేర డీయుట వినాశ హేతువని విప్రనారాయణుఁడు దేవదేవిని నిరాకరించుట - దేవదేవి వేశ్యా వృత్తి నేవగించుకొనుట - విప్రనారాయణుఁడు తన పుష్పమాలా కైంకర్యమున దేవదేవి సాయ మంగీకరించుట - ఆచార్య సేవా మహత్త్వము - దేవదేవి కైంకర్యము - దేవదేవిపై విప్రనారాయణుని కృపా పరాయణత - దేవదేవి శృంగార చేష్టలు - విప్రనారాయణుని మనోజ వికారము - వర్షాకాల వర్ణనము - ఆశ్వాసాంత పద్య గద్యములు.]

క. శ్రీమ దయోధ్యా పుర వీ
ధీ మానుష విగ్రహ! ప్రతీ తాశ్రిత లో
కామిత ఫల దాయక! సౌ
త్రామణి ధరణీరుహేంద్ర! రఘు కుల చంద్రా! 1

విభునారాయణుని సుమారామ రామణీయకము

వ. అవధరింపు మంతఁ బ్రొద్దు చల్ల నగుటయు మేళంబు సాగం బనిచి, యా రామ లారామ లక్ష్మీ ప్రియాళు లగు ప్రియాళులు, నవంధ్య సౌగంధ్య వాసిత సమీరణంబు లగు సమీరణంబులు, ననవరత మధుప్రత నర్తకీ నర్తన ఖేలనా రంగంబు లగు నా రంగంబులును, నవనీతల సుర సాలంబు లగు రసాలంబులును, నతి పృథుల ఫ లాపహసిత వనితాలి కుచంబు లగు లికుచంబు లును, నమృత మయూఖ శేఖర స్వీకృత మూలంబు లగు తమా లంబులును, నార్యా శిరోధార్యమాణ నవ మాలిక లగు నవమాలి కలును, నంగనా జన కర్ణ పూరంబు లగు కర్ణపూరంబులును, నాత్మీయ కుసుమ మాలికా వికా సోపమాన మేరువు లగు నమే రువులును, నభినవ ప్రసూన దామ వ్యామోహిత యువ కులంబు లగు వకులంబులును నాది యైన మేదినీరుహాంబుల భానుమం తుని కిరణంబులకుఁ బ్రవేశంబు లేక త్రైలోక్య జైత్రయాత్రా సమారంభ విజృంభమాణ సేనాడంబర శంబరారి సుహృద్యానం బగు నుద్యానంబు నవలోకించుచుఁ జని చని,

సీ. అనిమి షాధీశు నందన వనంబును బోలె
మందార కల్పద్రు మహిత మగుచు,
బాణవై రి కుమారు తూణీరమును బోలె
నవ పుష్ప కాండ సనాథ మగుచు,
వనజ నాభుని సుదర్శన చక్రమును బోలె
దివ్య బృందావ నోద్దీప్త మగుచు,
గగన గంగా తరంగ ప్రవాహముఁ బోలె
నవిర ళామృత ఫలోదార మగుచుఁ,

తే. బ్రౌఢ దివ్య వధూ ముఖాబ్జమును బోలెఁ
జారుతర కీర మధు వా క్ప్రచార మగుచు,

నలరు న విప్రనారాయణార్య్య పుష్ప
వాటి, సంకల్పభవ పట వాస పేటి. 3

వ. కాంచి, యందుఁ బ్రవేశించి, తన్మధ్య ప్రదేశంబున 4

దేవదేవీ మధురవాణులు విప్రనారాయణునకు మ్రొక్కుట

సీ. ప్రతి మాస వపన ముండిత మైన మస్తంబు,
పెడతలఁ దూగాడు పిల్లసిగయుఁ,
దులసికా నలినాక్షముల గొప్పపేరులు,
విపుల రంధ్రము లైన ప్రేలుఁ జెవులు,
నడువీథిఁ గల నిల్వు నామంబు పట్టెలు,
శోభితం బగు తిరుచూర రేఖ,
పిన్నలిత్రాటఁ గీలొక్కన్న కౌపీనంబు,
వితతంపు సీర్కావి వేష్టువులును

తే. గలిగి పద్మాసనస్థుఁ డై కన్ను మోడ్చి,
భగవ దారాధనైక తత్పరత నున్న
శ్రీమ దష్టాక్షరీ మంత్ర చింతనా ప
రాయణుం డైన, విప్రనారాయణుండు. 5

వ. ఇట్లున్న, 6

క. కాంచి, యనుష్ఠానము ముగి
యించి యరుగునట్టివేళ నెదుట నిలిచి, యా
చంచల లోచన లతనికిఁ
గించి ద్దూరమునఁ గేల్ మొగిచి మ్రొక్కుటయున్. 7

క. చందురుఁ గను నరవిందము
చందంబున మోము మలచి సంయమి కుల సం
క్రందనుఁ డారామ ద్రుమ
బృందము నడుచక్కఁ నపు డుపేక్షం జనుడున్. 8

వ. అప్పు డ ద్దేవదేవి యగ్రజ కి ట్లనియె : 9

దేవదేవి పరిహాసము

ఉ. మ్రొక్కిన నెవ్వ రే మనఁడు, మో మటు పెట్టుక చక్కఁబోయె, నీ
విక్కను జూడఁడాయె, నొక దీవన మాటయు నాడఁడాయె, వీ
డెక్కడి వైష్ణవుండు, మన మేటికి మ్రొక్కితిమమ్మ? యక్కటా!
నెక్కొని వెట్టిబుద్ధి మెయి నిద్దుర వోయిన వాని కాళ్ళకున్. 10

వ. అని యిట్లు నిరాకరించి పలుకు న ద్దేవదేవిం గనుంగొని మధుర
వాణి యిట్లనియె: 11

మధురవాణి మందలింపు

ఉ. చూచిన నేమి, నీవలను చూడక యుండిన నేమి, పూజ్యులం
జూచిన భక్తి మ్రొక్కుటయె శోభన, మీతఁడు బ్రాహ్మణుండు, ధా
త్రీచరులందు బ్రాహ్మణుఁడు దేవుఁడు, దేవుఁడు నీవు
మ్రొక్కినఁ
జూచునొ? పల్కునో? యటుల సు మ్మితఁడున్ సరసీరుహాననా!

ఆ. బ్రహ్మచర్యమును, జపంబు, నధ్యయనంబు,
హరి ది నోపవాస, మచ్యుతాంఘ్రి
చింతనము, దదీయ సేవానుర క్తియు,
సుదతి జగతి నితని సొమ్ము సుమ్ము! 13

మ. లలనా! యీతఁడశోకవృక్షము, రసాలంబుఁ, బ్రియాళంబు, వా
విలియున్, బొన్నయు, బొట్టుగున్, బొగడ, గ్రోవిఁ, గోఁగు,
సంపెంగ నిం,
దులఁ బోషింపఁడు దోహదంబునకు నింతు ల్వత్తురంచమ్మ! ని
ర్మల మింతిం తనవచ్చునే యితని వైరాగ్యంబు భావింపఁగన్.

వ. అనిన మంద స్మిత సుందర వదనారవిందయై య య్యిందు
వదన యగ్రజ కిట్లనియె: 15

విప్రనారాయణుని విటు నొనరింతు నని
దేవదేవి ప్రగల్భములు

చ. ప్రకట జితేంద్రియుల్ ధర, బరాశర కౌశికు లంతవారు స్త్రీ
లకు వశు, లంతకంటె మిగులన్ దృఢమై మగకచ్చ బిగ్గ, గ
ట్టుకొనగ నీతడేమి శుకుడో? హనుమంతుడొ? భీష్ముడో? వినా
యకుడొ? తలంచుమా సరసిజాయతలోచన! నెమ్మనంబునన్.

క. ఈ నిష్ఠ లింతి తారస
మైనంత దనుకనె సూ, సదాచారి యటం
చే నబ్బినదాకయు నను
మౌని జన విడంబనములు మన మెఱుగనివే? 17

క. ఇటువం టయ్యలె కారా
చిటుకు మనక యుండ సందె చీకటి వేళ
ఘట చేటీ విటులై యి
క్కటకంబున దిరుగువారు కంజదళాక్షీ! 18

ఆ. కదసి చూడ ఘోటక బ్రహ్మచర్యంబు,
పింగళా జపంబు, పిల్లి శీల,
మజగ రోపవాస, మల బక ధ్యానంబు,
నక్క వినయ మిట్టి నయము లెల్ల. 19

సీ. ముగ్ధేందు వదనల ముఖ విలాసములకు,
జిగురుబోడుల కు చ్ఛ్లేషములకు,
మహిళా జనంబుల మధుర భాషలకును,
వనితల నిశ్శ్వాస వాసనలకు,
గలకంఠ కంఠుల కలికి చూపులకును,
బాటల గంధుల పాటలకును,
మత్తేభ యానల మంద హాసములకు,
మగువల వాతెఱ మధువులకును,

తే. నంగనల పాద హస్త విన్యాసములకు,
వెంటఁ బరువెత్తు ముని వన వృక్ష తతులు
విషయ సౌఖ్యానురూప వివేకి యైన
నరుఁడు వశుఁ డౌట కేమి యచ్చెరువు జగతి? 20

క. కిలికించిత రస పూరముఁ
జిలికించి, కటాక్ష వీక్షచే నలినాక్షుల్
తిలకించి చూచినప్పుడు
పులకించక పురుష దేహములు లోహములే? 21

శా. శ్రీరంగేశునకుఁ సదా యితఁడు పూచేరుల్ సమర్పించు టా
హారార్థం బయికాని, పూని సహజంబౌ దేవతా భక్తిఁ గా,
దారామంబునఁ గూలి కెవ్వరిటు సేయం బంచిరో? యీ యప
స్మార భ్రాంతి మదాత్మ శీల *మనుచుఁ సమ్యగ్వచో వైఖరిన్.
వ. అనినఁ జెలియలికి నప్పయి ట్లనియె: 23

దేవదేవీ మధురవాణుల పన్నిదములు

శా. నీరేజాయత నేత్ర! నిందితముగా నీ వాడినన్, నీదు జి
హ్వా రంగంబున నున్న శారద యసత్యం బాడఁగా నేర్చునే?
స్మారభ్రాంతి మదంబు లే దితని కెంచఁ ధాత్రిఁ, గాఁగా నప
స్మార భ్రాంతి మ దాత్మఁ డంచుఁ బలికెన్ సమ్యగ్వచో వైఖరిన్.
వ. నావుడు న ద్దేవదేవి యగ్రజను గనుంగొని, 25

ఆ. నిర్జి తేంద్రియుండు, నిష్ఠా పరుం డని
యప్పఁ! సారె సారెఁ జెప్పె దీవు
వీని బలిమి చెఱిచి విటుఁ జేసి తెచ్చినఁ
గలదె పండెఁ మనినఁ గాంత పలికె: 26

క. నీవే కా ది ప్పురిలో
నే వేశ్యా పుత్త్రి యైన నీతని విటునిన్

---

* మిటు చెప్పం జోటు లే దిచ్చటన్

గావింపఁ జాలె నేనియు
నా వేశ్యకు నీళ్కుఁ, గట్టియలు నే మోతుస్. 27

వ. అనిన దేవదేవి యి ట్లనియె: 28

తే. అప్పరో! నీకు నేఁ గట్టియలును నీళ్కు
నెంత మోచినఁ గాని నా కెగ్గు లేదు,
నిన్నుఁ బనిగొనఁగా నాకు నీతి కాదు,
వేఱె పన్నిద మొకటి గావింపు మనిన, 29

క. నీ వీ వైష్ణవు విటునిం
గావించిన లంజెతనపు గడన విడిచెదఁ,
గావింప లేక యుండిన
నీవున్ నిడిచెదవే? యనిన నెలఁతుక యొప్పెన్. 30

క. తరుణీమణు లిరువురు నీ
కరణిం బన్నిదము నుడివి, క్రమ్మఱ లీలా
సరణిం బురికిం జేరిరి,
తరణియుఁ బశ్చిమ పయోధి దరికిం జేరెన్. 31

అంధకార వర్ణనము

క. పెరిఁగిన చీఁకటి తనుఁ గని
సొరిగి వరుణ మందిరంబు సొచ్చిన, దానిన్
బొరిఁ గొన వెంబడిఁ దానును
నరిగిన క్రియ, నినుఁడు గ్రుంకె నపరాంబుధిలోన్.

తే. ధాత్రి దినరాజు విడిచి పాతాళ మునకుఁ
జనుచు వేలంబు వెలుఁగఁజేసిన వెలుంగు
చాయ నెఱ సంజ యొప్పెఁ, దదీయ ధూమ
పటలమును బోలెఁ జిమ్మచీఁకటులు మించె.

తే. అంబ రారణ్యమునఁ బ్రబృద్ధంబు లైన
ఘోర తిమిర తమాల భూమీరుహముల

దట్టముగ నల్లుకొని పూచినట్టి మొల్ల
విరులు నాఁ బొల్చెఁ దార ల య్యిరులయందు. 34

ఆ. వెట్టిచెఱకుఁ గోల వింటిబద్దకు, మర్లు
తీవె నారిఁ జేసి భావభవుఁడు
పఱుచు పువ్వుఁబోండ్ల పెఱ చోటు లుమ్మెత
విరుల తూపు లేసి మరులు కొలిపె. 35

వ. ఆ సమయంబున, 36

చ. పరువడి జార కామినుల పల్కులు జారులకుం, దదీయ వా
క్పరణులు జార కాంతలకు సమ్మతిగా వినుపింపుచుం, బొరిం
బొరి నుభయానురాగ రస పోషణులై వెస నిందు నందునుఁ
దిరుగుదు, రాసుక్రోవుల గతిం బురవీథుల శంభళీ సతుల్. 37

ఉ. కుట్టనికా నివేశములు, గోష్ఠ తలంబులు, తత్కరీషపుం
దెట్టెలు, పాడు గోడ, లసతీ సదంబులు, నిష్కుటంబులుఁ,
ఘట్ట కుటీరముల్, పసులగాడి మఱుంగులు, గుళ్ళ పంచలున్,
గట్టని యిండ్లు జార రతి కార్య సమాచరణైక సిద్ధికిన్. 38

వ. త త్ప్రదేశములందు, 39

మ. అ సుగంధాంగ విలేపనం, బనఘ దంతాంకం. బతాంబూల, మ
ప్రస వాలంకరణం, బనుక్త మణీతా రావం, బశయ్యా తలం,
బసుఖ స్వాప, మబంధ నైపుణ, మసంప్రా ప్తాంగ సంక్షోభనం,
బసి ధారా వ్రతమైన జార రతి కృత్యం బత్తఱిన్ వర్తిలెన్. 40

మ. తవులై యేలినవార నిత్య గృహ కృత్యం బంతయుం దీర్చి తే
*కువతో నిండ్లకు వచ్చునప్పటికిఁ బెక్కుల్ రూకలుఁ దెండు మూఁ
డు విడేలాకులు పోఁక లూని విడివాటు న్గొడెలై, త త్కుటీ
భవన ప్రాంగణ సీమఁ ద్రిమ్మరుదు రంభఃకుంభ చేటీ విటుల్. 41

---

* కవతో నిండ్లకు వచ్చునప్పటికి రూకల్ కాసులున్

చంద్రోదయ వర్ణనము

క. ఆ తటి బ్రహ్లోద సమ
స్వీతం బై కువలయంబు విలసిల్ల, నవ
ద్యోత సటా పటలుం డై,
శీతాంశుఁడు పొడిచె నారసింహుఁడు పోలెన్. 42

తే. దితిజ రక్తారుణ నృసింహ దివ్య మూర్తి
బోలి యెప్పారెఁ బొడుపుఁ గెంపున విధుండు,
త ద్విశాలాంక తల దైత్య తనువు వోలె
లాంఛనం బొప్పె న మ్మండలంబునందు. 43

చ. అనిమిష మండలీ విరచి తాభ్ర ధునీ సలి లాభిషేచనం
బున, విమ లాంగుఁడౌ నృహరిపోల్కి సుధాకిరణుం డనంతరఁ
బునఁ దెలుపొందెఁ దత్స పూరము రోదసిఁ బిక్కటిల్లెనో
యన, బలితంపు వెన్నెల లజాండ విభాండము నిండె న త్తఱిన్

విటీ విటుల వినోదములు

సీ. చలువ గట్టిన చీర మొలఁ గొంతఁ గట్టియా
సగము పై వల్లెవాటుగ నమర్చి,
పని పూని రేక దిద్దిన కన్నెమల నంటఁ
గమ్మ తావుల కదంబమ్ము నలఁది,
లీలగా నూరు దోర్మూల భాగమ్ముల
వాసించు గోవ జవ్వాదిఁ దుడిచి,
తమ రాక ప్రియల కెంతయు దొల వినరా బి
సాళించు కిఱ్ఱు పాగాలు మెట్టి,

తే. చుట్టు పువ్వుల సిగలు, కస్తూరి బొట్లు,
సంది తాయెతులును, జెంప గంధములును

గలిగి సవయస్కు లగు కోడెకాండ్రఁ గూడి
విటులు విహరింతు ర ప్పీటి వేశ్యవాటి. 45

వ. మఱియును, 46

సీ. అలకముల్ మాటి యౌదలఁ బొగఁ జుట్టి పై
నడ్డకట్టు రుమాలుగుడ్డఁ గట్టి,
చెవుల కమ్మలపట్లఁ జవుకట్లు మేలి నీ
లాల పోఁగుల జోళ్లు గీలుకొల్పి,
యర చట్ట దొడిగి, మై నడ్డంబు దిగటంబు
వలిపె దుప్పటి వల్లెవాటు వైచి,
నిటల భాగమునందు నిడు సోగ తీరుగా
మల్లెపూ మొగ్గ నామంబు దీర్చి,

తే. ద్రవిడ పరిచారికలు వోలెఁ దరుణ వేశ్య
లడపములు పూని రాఁ గొంద ఱి వ్వేడంద
వెన్నెలల నారజపుఁ బీఁక వన్నె లలరఁ
గంతు గురు పల్లకీ సేవ గాంతు రందు. 47

ఉ. కొందఱు సహ్యజా జరర కోమల సైకత వేదికా స్థలిన్,
గొందఱు చంద్రకాంత మణి కుట్టిమ కేళి గృహాంతరంబులన్,
గొందఱు *మంది రోపరి కకు ప్పరిపాలిత వృక్ష వాటికా
శిందములఁ, మనోజ సుఖ లీలలఁ దేలిరి వార ల త్తటిన్. 48

సూర్యోదయ వర్ణనము

ఉ. తూరుపు తెల్లవాఱె, శశి తోయధి పాశకుఁ జేరె, వెన్నెలల్
తారలతోన జాఱెఁ, గుముదంబులు నిద్రలఁ గూరె, జక్కవల్
గేరెఁ, బ్రసూన సాయకునికిన్ బని దీఱె, ది గంతరంబులన్
దారెఁ జకోర సంఘము, లుదారత మీఱె ను సాంధ్య రాగముల్.

వ. అంత, 50

---

* మంది రాపర కకు త్పరిపాలిత

మహాప్రస్థర.

ఉదయ క్షోణీధరాఢ్యా ధ్యుషిత పిశితభు గ్యోధ యూథాగ్రహోద్య
త్కదన క్ష్మాదేవ దత్తార్ఘ్యజల కులిశ సంఘాతపాత క్షత ద్రా
క్షదవ న్మందేహ దేహ క్షర దురుతర రక్త ప్రభా మండలీకుం
డుదయించె భాస్కరుం డత్యుపరి దృఢ సముద్యోత శోభా
[కరుం డై. 52

వ. అప్పుడు,

తే. "విప్రనారాయ ణార్యుని విటుని జేసి
తెతు" నని పంత మాడిన దేవదేవి
కనక మణీ భూషణ సుగంధ గంధ మాల్య
సుపట శృంగార మెడలించి కపట లీల, 53

విప్రనారాయణుని వంచింప దాసరిసాని యైన దేవదేవి

సీ. నడి ముక్కుమీఁద సన్నపు నాభి నామంబు,
నడుమ మంజిడి కావి నిడుద రేక,
యలఁతి వీనుల విచ్చుటాకుల దుద్దులు,
సిగ వేసి ముడిచిన చిన్ని తుఱుముఁ,
జను దోయి నిటియఁ గట్టిన చుట్టు పయ్యెద,
క్రొత్త తోమిన దంత కోరకములు,
త్రికమునై నెగఁగట్టు దిగఁగట్టు దువ్వల్వ,
నేలపైఁ జీరాడు ప్రేలుఁగచ్చ,

తే. కంఠ పార్శ్వంబున సగంబు గానుపించు
తులసి తామర పూసల వలుద సరులు,
పూని, నిక్కంపు దాసరిసాని వోలె
విప్రనారాయ ణారామ వీథిఁ జొచ్చె. 54

వ. తదీయ మధ్య ప్రదేశంబునందు, 55

క. అమ్మగువ కనుంగొనియె
ముమ్మరముగఁ బట్టె నామములు మై నెల్లం
గ్రమ్మికొన, నుట్టిఁ బెట్టిన
గుమ్మడికాయయును బోలెఁ గూర్చున్నతనిన్. 56

తే. విప్రనారాయణుని మాల్య విరచనా వ్య
సన పరాయణుఁ జూచి, యచ్చటనె పుడమి
నుదురు సోఁకంగ మ్రొక్కి, య య్యెదుట మోడ్పుఁ
గేలితో నున్న వెడ దానురాలిఁ జూచి, 57

క. ఎయ్యది కుల? మెయ్యది నెల?
వెయ్యది నీ నామధేయ? మిచ్చోటికి రా
నెయ్యది ప్రస్తుత? మనినం
దొయ్యలి యా బ్రహ్మచారితో నిట్లనియెన్: 58

చ. అకలుష మైన తావక వనాశ్రమ భూమికి శంక లేక హీ
న కులుల కెట్లు రాఁదగు? మనంబున నుంచకుఁ డట్టి, దేను శూ
ద్రకుల్లమునాన, నందును వితంతును గా, నొకరింట దాసిఁ గా,
నొక మగనాలిఁ గాను, దగు లొం డెద లేదు, తనంత మానిసిన్.

సీ. ధర వర్ణముల కెల్ల గురువు బ్రాహ్మణుఁ డని
యఖిల శ్రుతులుఁ బల్కు నదియ కాదె,
బ్రహ్మ నిర్మితమైన పరమ ధర్మము శూద్ర
జాతికి బ్రాహ్మణ చరణ సేవ,
యట్టి బ్రాహ్మణులందు హరి భక్తులు త్రిలోక
పావను, లా హరి భక్తులందు
శ్రీవైష్ణవుల్ ఘనుల్, శ్రీవైష్ణవులయందు
విజితేంద్రియుండు శ్రీ విష్ణుమూర్తి,

తే. యిన్ని గుణములు గణుతింప నిపుడు స్వామి
*వలనఁ గలవని మీ తిరువడిఘ శ్రా
యింప వచ్చితి ననుఁ గటాక్షింపు స్వామి!
నాథ! యెవ్వరు లేని యనాథ ననిన. 60

ఆ. తల్లి దండ్రి యన్న దమ్ము లెవ్వరు లేక
యెంటి మింటినుండి యుట్టిపడితె?
యింతి! యింతకాల మెందుంటివి? విర క్తి
కిని నిమి త్త మేమి గలిగెఁ జెపుమ? 61

వ. నావుడు న య్యతివ యిట్లనియె: 62

దేవదేవి కల్లబొల్లి పలుకులు:

శా. స్వామీ! యే మని విన్నవింతు నతి కష్టంబైన నా జన్మ, మీ
భూమిన్ నేఁ బడినట్టి పాట్లు శునకంబుల్ సూకరంబుల్ సహా
గా ముఁ బడ్డది లేదు, మీ రనఁగ సాక్షి ద్రంగనాథుండు, దో
డ్తో మీ ముందఱఁ జెప్పినఁ దొలఁగు మద్దోషంబు నిశ్శేషమై. 63

వ. ఆకర్ణింపుము, 64

పే. వెలయు నే వీడు నిర్మల ధర్మ మహిమచే
ధాత్రి సత్యవ్రత క్షేత్ర మనఁగఁ,
బ్రవహించె నెందు వేదవతి పేరిఁట బ్రహ్మ
దేవు నింతి సరస్వతీ స్రవంతి,
కావించె నెచట నిష్కామ ధీ మహితుఁ డై
హరి గుఱించి విరించి యధ్వరంబుఁ,
జవి చూచె నెచ్చోట సవనాగ్ని హుత మహా
హుతి హవిస్సార మబ్జోదరుండు,

---

*యండె కలవు మీ తిరువళ్ళ లాశ్రయింప
వచ్చినాను గటాక్షింపు స్వామి నాథ, నాథు లెవ్వరు

తే. కటక మాత్రంబె? యది విశంకట జలగ్ర
హ గ్రహణ విగ్రహాయత్త హస్తి వరద
చిర దయావాల మోక్ష లక్ష్మీ విశాల
కటి తటీ నూత్న కల్యాణ కాంచి, కాంచి. 65

వ. అందు, 66

సీ. కలహంసి, కర్పూరకళిక, పద్మావతి,
మందారవల్లరి, మధురవాణి,
సౌందర్యలహరి, పుష్పసుగంధి, చిత్రాంగి,
కాంచనమాలిక, కనకలేఖ,
రాజమోహిని, కుమార సరస్వతి, సుశీల,
మదనాభిరామ, మన్మథకటారి,
మంజుభాషిణి, భానుమతి, రమాతిలకంబు,
కామమంజరి, చంద్రకళ, యనంగ

తే. భూమి సలి లాగ్ని పవ నార్క సోమ కామ
విధి సుధా దిష్ట ముని తటి ద్విబుధ మృత్యు
జనిత లగు నచ్చరలకును జనన మొంది
వారసతు లుండ్రు సాల శృంగారవతులు. 67

తే. అందు నొక వారసతి పుత్రియై జనించి,
వృద్ధిఁ బొందితి దేవదేవి యనుపేర,
నభ్యసించితి బాల్యంబునందు నృత్య
వాద్య సంగీత సాహిత్య విద్య లెల్ల. 68

మ. ఎలమిఁ శైశవ యౌవనాంతర వయో హేలా విలాసంబు మై
నలమఁ గన్గొని జోస్యు లిచ్చిన శుభోదంచ న్ముహూర్తంబునఁ
జెలిమిఁ భూసుర వృద్ధ బాంధవ జనాశీర్వాద పూర్వంబుగాఁ
దలిమం బెక్కఁగఁ జేసెఁ దల్లి నను నుద్యన్మోదమత్తల్లియై. 69

క. క్రొన్నన విల్తుఁడు నా కను
పన్నల వర్తిల్ల సురత సామ్రాజ్య గతిన్
గన్నెటికంబున వలపుల
మన్నెటికం బేలి విటుల మహిఁ బనిగొందున్. 70

ఉ. పంకజనాభు, హస్తిగిరి భర్త భజింపఁగ వచ్చి, నాకు నా
తేంకణ కోంకణ ద్రవిడ దేశ నృపాలకు లంటుకాండ్రు లై
కంకణ ముద్రికాళి, కయికానుక లిచ్చి వసింతు రింట నా
యంకణభూమిఁ బల్లకులు, నందలముల్ పడిగాఁపు లుండఁగన్. 71

ఉ. కిట్టున నొండొకళ్లు తమకే తమకే పిలు పంచుఁ బైపయిఁ
గొట్టెలు, పాడిపైరములు, కోకలు రూకలు ముందు ముందుగా
వట్టుగ నిచ్చి, వచ్చి, తలవాకిలిఁ గాతురు రాతిరిం బగల్
గుట్టవయస్సు మల్లరపుఁ గోడెలునై పురి రాట్కుమారకుల్. 72

తే. పైష్ణవోత్తమ! మీవంటివారి యెదుట
నాత్మ సంస్తుతి నీతి గా దైన వినుము,
నాఁటి దినములయందు మన్మందిరమున
సంతతంబును గనక వరంబు గురియు. 73

ష

ఆ. అట్టి గడన విడిచి, యవని భిక్షా వృత్తి
నేల తిరిగె దంటి వేని వినుము:
నలువ సృష్టిఁ గలుగు కులములలో నెల్లఁ
గాకులంబు లంజికా కులంబు. 74

వేశ్యా గర్హణము

సీ. అర్థ ప్రమోష ణాయత్తంబు చిత్తంబు,
బహు మృషా భాష ణాభ్యసన రసన,
యాజన్య పశ్యతోహరములు కరములు,
ప్రచుర హే యాశన భక్షి కుక్షి,

సంత తాన్యాయ ప్రచార మాచారంబు,
మతకంపు మాయల మనువు తనువు,
సకల వర్ణోచ్ఛిష్ట సదనంబు వదనంబు,
విత్త కుతర్కాభివృద్ధి బుద్ధి,

తే. యంగజ వ్యాధిగడు పుబ్బినట్టి విటుల
యాత్మ జల పూరముల తెట్టు వల్లపట్టు,
హేయ భాజన, మెన్నిట నెన్నిచూడ
వేశ్య జన్మంబు జన్మమే విప్రవర్య? 75

చ. ఎటు గణుతింప యోజనము లేబదికోటులు భూమి, దీనిలో
నటు తుహి నాచలేంద్రమున కవ్వలి వన్నియు దేవ భూములే,
యిటు హిమ సేతు మధ్యమున నెందులఁ దాఁ బరికించి చూచిన,
విటులకు సత్య శౌచములు, వేశ్యకు నేమము లే దొకింతయున్.

ఉ. ఒక్కనిఁ బిల్వ నంపి, మఱి యొక్కనిచేతఁ బసిండిఁ బట్టి, వే
ఱొక్కని యింటి కేఁగుచు, మఱొక్కని నా నడు చక్కనొక్క
[చోఁ
బొక్కలి దార్చి కూడు, భ్రమఁ బొంది విటుల్ తెలియంగ
[లేరుగా,
కెక్కడి సత్య? మేడ వల? పెక్కడి నేమము? వార కాంతకున్.

ఆ. మమత మూఢ విటులు మాన రింతియె కాక
వెల పొలంతి కెందు వలపు గలదె?
లజ్జ గలిగెనేని తజ్జాతి వలపును
జాతి వలపు నొక్క రీతి తలఁప. 78

ఉ. మేఁతలు మాంసమున్, జమురు మెత్తని యన్నము, గట్టి పెర్వ్వ
[నుఁ;
బూఁతలు గంధముల్, కపురమున్, మృగనాభియుఁ గాక
[వేశ్యకుఁ

మేఁతలు పూఁత లన్నవి గణింపఁగ మందులె? తారు మందులై
చేఁతలు, కూచిమూరములు, సేయుదు రింతియ కాక దుర్విటుల్.

క. సద్యో వశీకరణ జన
హృద్య శుభాకార విభవ మెన్నఁగ నేలా?
ప్రద్యుమ్నుఁ డైనవాఁడే
ప్రద్యుమ్నుఁడు జగతి వార ఖామల కెందున్. 80

చ. తల నిలు వర్థ మిచ్చినను, డాము కులస్థులు కాని హీనులక్
బిలువ మటన్న నేమములు భేషజముల్, వెలయాండ్రు పిల్తురే
కులజుల నైన, మున్ను తమకుం బ్రకృతంబుగ నిచ్చునట్టి రో
వెల కధికంబు రొక్క మరవీసము కాసును జేతి కిచ్చినన్. 81

క. ఆ పల్కు లాలకించిన
దీ పొల్కుచు వడయుఁ గమ్మఁ దేనియ సోనల్,
లోపలఁ బరికించిన నీ
లోపల సదృశములు వార యోషా తతికిన్. 82

తే. అవల రో వట్టి యెంత రే యైన నిద్ర
గూఁతుఁ బోనీదు, పోఁకాకు గొఱుకుకొఱకు
నాఁ డవశ్యంబుఁ బిలిపించు ననుపు విటులఁ,
దల్లి యల్లుండ్ర వెడబూచి ధన పిశాచి. 83

సీ. మునుపు జంగాలఁ జేసిన బొజ్జంగులఁ గన్న
గర్జించి ఱునకమై కఱవ వచ్చుఁ
బెట్టాకించుక తీసికట్టైనఁ బట్టిచే
దటించు విటుని గందరుగనే నఁ
బాన దక్షిణ చేతఁ బడిన ద జ్జామాతఁ
బ్రణుతించు విట శిఖామణీ యటంచు
ధనవంతు డైన మెత్తనివాఁడు చేరెనా
పుత్రి కారోపించు బోటు వలపు

తే. [1]బయసిమాలించు దన పిన్నవయసు నాఁటి
పడపు సుద్దులు దలపెట్టి ప్రాఁతజోలి,
నోరు విడివడ్డఁ బచ్చి బూతే రచించు
వివిధ మాయా మతోపేత వేశ్యమాత. 84

శా. "ఏ వేళ న్మఱి యే ముహూర్తమున మా యిల్ చొచ్చినాఁడోమనో
భావజ్ఞుండయి సర్వము న్నడుపు నా బంగారు కొండ్లయ్య. జే
జే వెయ్యేఁడులు రాజ్య మేలు" మనుచుఁ జేమోడ్చు, నీరీతి మా
యావాదంబులచే ధనం బొలుచు వేశ్యామాత జామాతలన్. 85

ఉ. ఈ విట రమ్ము పొమ్మనుటయే గుఱు, తింతియకాక మాకు నీ
యీవు లదేమి గుర్తు, విడెమే పది లచ్చలు, వడ్డ టంటిమా
దేవర చిత్తవృత్తి యొకతీ రయి యుండు, నిదేమటంచు మి
థ్యా వినయోక్తులన్ విటుల యర్థము లొల్తురు వార కామినుల్. 86

తే. అనఘ! వేశ్యావిడంబ వర్తనము లెన్న
నిసుకపాతఱ యీ జోలి యేల ప్రవ్వ,
నట్టి రో కూటిపై నసహ్యత జనించి
నా మనసు రోసినట్టి చందంబు వినుము. 87

క. ఆ రోహిణి నవరోహిణి
నే రతి రవ డుల్లి విలువ హెచ్చులుగా బం
గారములును, దారములు న
పారములుగ నే గడించు పర్యాయమునన్. 88

దేవదేవి వైరాగ్యాభినయము

మ. [2]ఒక యేకాదశినాఁటి రేయి సము లై యున్నట్టి రో వెట్టు వే
డుకకాం డ్రెవ్వరు రామిఁ బల్లవుఁ డొకండుఁ లేక లోఁ గ్రాఁగి శ

---

1 పయి సుమాళించెనా తన

2 ఒక యేకాదశినాఁడు రేయి సముతై యున్నట్లు రోవట్టు వే,
డుకకుఁ రాకయు శూన్యమై ననుపుకాఁడుఁ లేక లోఁ గ్రాఁగి

య్యకడన్ నిల్వ సహింప కిల్వెడలి యాతాయాత రీతి న్ననో
వికలత్వంబున వాడవాడల విటాన్వేషంబుఁ గావించుచున్. 89

ఉ. ఆ నడురేయి విభు భవనాంగణ మండప వేదికన్ సుఖా
సీనత నుండి జాగరము సేయు సుధీజను లర్థదీప్తిగా
భూనుత లీల భాగవతముం బఠియింపఁగ నందుఁ బింగళా
ఖ్యానము వింటి, నంటిన యఘూవ యావలఁ బోవ వీనులన్. 90

క. అది విని వేశ్యా భవ మి
ట్టిదె కా యని విరతి పుట్టి డెందంబున, బె
ట్టిద మగు నరారన క
ష్ణ దురాశా పాశమున్ దటాలున నూడెన్. 91

క. ఆ వేశ్య నాకు గురువుగ
నే వేశ్యాత్వంబు మాని యేకాకిని నై
శ్రీవేంకట పురుషోత్తమ
దేవాయత నాది దివ్య దేశములందున్. 92

తే. ప్రద్యుమ్న జనక ధర్మ స్థాపకత్వమే
సతతంబు నిజ కులాచారముగను,
పద్మనాభ ద్వయోపరి దివ్య నామమే
యనిశంబు జిహ్వా కభ్యాసముగను,
జలజ లోచన చిహ్నములె సంతతంబును
బాహు మూలముల కాభరణములుగ,
భగవ ద్విలాస వైభవమె యశ్రాంతంబు
నంతరంగంబున కాస గాఁగ,
నవిరళ భుజంగ శయన సేవానురక్తి,
చిత్తమున హాటకాంబర చింతనంబె,
కాని తక్కినవాని డగ్గఱఁగఁ బోక
భాగవత ముద్ర నొంటి నిప్పాట నుంటి. 93

మ. అకలంక స్థితి నాఁటనుండియును శూద్రాన్నంబు వర్జించి, మా
ధుకర ప్రక్రియ బ్రాహ్మ ణాన్నమె భుజింతుఁ, లేనిచో, సజ్జన
ప్రకరాగారములందుఁ జేయుదు స్వయంపాకంబు, శ్రీరంగశా
యి కృపన్ వెళ్ళెదినంబు లీ కరణి స్వామీ! నేఁటి పర్యంతమున్.

తే. వారసతు లైన యీ సీమవారి వలెనె
మోడి మానిసి నైన నే గోడు లేదు,
జిహ్వ నా ల్గచ్చరాలు నేర్చిన కతాన
లంజికా వృత్తి మనసు గొల్పక యి పైతి. 95

క. అని వనిత యివ్విధంబునఁ
దన కుల శీలములఁ దెల్ప, దానిని వేశ్యాం
గనగా నెఱిఁగి మనంబున
ననుమానము వొడమి వైష్ణవాగ్రణి యనియెన్: 96

వేశ్యను జేరఁదీయుట వినాశహేతువని విప్రనారాయణుఁడు దేవదేవిని నిరాకరించుట

క. ఇమ్ముల వేశ్యా సహవా
సమ్ములు శ్రీవైష్ణవులకుఁ జందం బగునే?
మమ్మావల నేమందురు?
కొమ్మా! యీ లోకు, లెంచుకొమ్మా దీనిన్. 97

ఉ. కాకులు రావిపండ్లు దిని క్రక్కఁ, శిలామయ దేవ మందిరా
నీకములందు రావులు జనించును, సజ్జన చిత్తవృత్తి య
వ్యాకులలీల ఘాతి గుడివంటిది, లోకములోన వేశ్యలున్
గాకులవంటివార, లటుగానఁ బ్రమాదము చేరనిచ్చినన్. 98

వ. అనిన నవ్వేదవేదికి దేవదేవి యిట్లనియె: 99

దేవదేవి వేశ్యావృత్తి నేవగించుకొనుట

ఉ. ఎందటి కైనఁ గొంగు పఱి, చెందటి కైనను బాస దప్పి, మై
నెందఱు రోఁతసేఁత లపు డే గతిఁ జేసిన నిచ్చగించుచుఁ,

డెందము తొయి(గా(గొని గడించిన కష్టపు లంజకూడు, నా
కిందక రోసి వచ్చితి సహించునె క్రక్కిన కూడు గ్రమ్మఱన్?
క. భోగేచ్ఛ నాకు(గల్గిన
సీ గతి(జరియింప నేల? యింటనె యున్న
సాగదె మునుపటి విట సం
భోగము? గంతలకు(దగిన బొంతలు లేవే? 101
క. నా మనసు రోసి విటిగిన
దీ మెయి, నీ మనసు రోయకే విటిగిన, దిం
దేమిటికి శంకపడ, ధా
త్రీమండలి(బాలు విటిగి*తే పెరు(గగునే. 102
క. వినవే సామెత మును 'తన
మనసు పదిలమైన లంజె మందిరమున నై
నను గా(పుర ముండ(గ నగు'
నన(గను ని ట్లాడ నీకు నగునె మహాత్మా? 103
వ. అని యి ట్లొప్పువడం జెప్పిన న ప్పలుకులు విని యతండు తన
మనంబున, 104

విప్రనారాయణు(డు తన పుష్ప మాలా కైంకర్యమున
దేవదేవి సాయ మంగీకరించుట

తే. రూపమున(గుంటి గాదు కురూప గాదు,
వారసతి యై గడించు నీ వయసునందు
దేశమున భిక్షమెత్తుకో దీని కేల?
మనసు గట్టి విర క్తి(బొందినది గాక. 105

తే. దాస్య వృత్తికి నిటువంటిదాని(జేర్చు
కొన(గొదువ లేదు, వలదు పొ మ్మన(గ నేల?
యిది యదృచ్ఛానులాభ మై యొదవె(, దో(ట
పనికి(జేదోడు వాదోడు పాటుపడును. 106

---

* తిరుగ నదుకునే?

క. బరవసపుఁ దోట పని కొ
క్కఁరుఁడును బొరలంగ, నీపె గలిగెం దోడై,
యిరువురము నైన రంగే
శ్వరు కైంకర్యంబు నిర్విచారత సాగున్. 107

వ. అని తలంచి యమ్మెలఁత కిట్లనియె: 108

తే. నెలఁత! సుకుమార మైనది నీదు మేను,
తోఁటపని సేయునెడఁ బ్రసాపాటు మాధు
కరము, మాతోడి లంకె నీ కరణి నుండ
నోపుదే? యన్న నతని క య్యువిద యనియె: 109

తే. అనఘ! జా త్యభిమాన దే హాభిమాన
లేశములు దాసురాలికి లేవు, మాధు
కరము నలవాటె, మీవంటి ఘనుల యొద్దఁ
బనులు సేయుటకంటె శుభంబు గలదె? 110

సీ. ప్రూ నెక్కఁ నేరను గాని, పువ్వులు గోయ
దండలు గట్ట వింతలుగ నేర్తు,
*నేత మెత్తఁగ నేర నింతియ కాని, నేఁ
గట్టిగా నీ ర్మ్మిళిఁ గట్ట నేర్తు,
ధరణీ గుద్దలి వట్టి త్రవ్వ నొక్కటి నేరఁ
గాని, నేమ ళ్మిచ్చు గట్ట నేర్తు,
బరవసంబునఁ జేని పని నేరఁ గాని, నే
నింటిలోపలి పను లెల్ల నేర్తు,

తే. బుద్ధిమతిఁ జెప్పి స్వాములు దిద్దుకొనిన
నే పనికి నైన దాసురా లోపఁ గలదు,
అర్థి మాటల రంగేశుఁ డైన నిన్నుఁ
గూర్చి వచ్చితిఁ గరుణ నీడేర్చు ననుచు. 111

---

* నేత మెత్తఁగనేర నింతె కాని, దృఢంబు
గా నిళ్మి మడవలు గట్టనేర్తు

ఆచార్య సేవా మహత్త్వము

ఏ. నిర్వాణ రాజధానికి నేఁగువారికిఁ
జక్కని త్రోవ యాచార్య సేవ,
విరజా నదీ సముత్తరణంబునకు మనో
జవ మైన నావ యాచార్య సేవ,
త్రి జగ జ్జనులకు సతీ పతి న్యాయ మై
చాగిన ప్రాప యాచార్య సేవ,
యజ్ఞాన హతులను విజ్ఞానులను జేయు
సంజీవ తీవ యాచార్య సేవ,

తే. యాశ్రయించిన వారల కర్థి నిచ్చు
విష్ణు సాలోక్య సారూప్య వివిధ దివ్య
భోగ సామ్రాజ్య వైభ వాభోగ మహిమ
శాశ్వతం బైన తేవ, యాచార్య సేవ. 112

తే. అనిశ మాచార్య సేవ గల్గిన జనులకు
దేవ భూదేవ తీర్థ సంసేవ లేల?
యనిశ మాచార్య సేవ గల్గని జనులకు
దేవ భూదేవ తీర్థ సంసేవ లేల? 113

తే. అనుచు శ్రీవైష్ణవ కథా రహస్య ధర్మ
మార్యు లెన్నుటఁజేసి, యాచార్య బుద్ధి
మిమ్ము సేవింప వచ్చితి, నెమ్మి వెరవుఁ
గఱపి, పనిఁ గొను మెద నభిమతులు లేక. 114

క. తిరుకట్టసేవ చేసెదఁ
దిరుమాళిగ నలికి పూసి తీర్చెద ముగ్గుల్,
తిరుమంజనంబుఁ దెచ్చెదఁ
దిరుపరిటము లుదికి వేగఁ దెచ్చెద దినమున్. 115

క. అన విని యతఁ డవ్వనితం
*గని యప్పులుకులకు నలరి కొమిని! రంగే
శుని కైంకర్యము మైకొని
†మన మిరవుగఁ జేయుదము సమంచిత భక్తిన్. 116

ఆ. అని తదీయ దాస్య మంగీకరించె న
ద్దాసరయ్య, యచట నా సరోజ
లోచనమును బ్రూనిలోఁ జేవ చొచ్చిన
గతిఁ బ్రవేశ మంది ప్రతి దినంబు. 117

వ. ఇట్లుపచరించుచు నతనికి న య్యతివ యిట్లనియె: 118

క. ధర మూఁటఁ బ్రోచుఁ గావున
శ్వరుఁడవు దాసులకు నీవ, సంతతముఁ దే
వర కైంకర్యము, మన్మథ
గురు కైంకర్యంబు, దీనఁ గొదవయె నాకున్? 119

దేవదేవి కైంకర్యము

సీ. అరుణోదయంబున కట మున్న మేల్కాంచి,
నది కేఁగి యాచమనంబుఁ దీర్చి,
మజ్జనం బాడి, నామము చాఁదుకొని, యాత్మ
వస్త్రంబు నతని దోవతియు నుదికి,
తిరుమంజనముఁ జేది, తిరుమాళ్ళ కస వూడ్చి,
యలికి బ్రుగ్గులు వెట్టి, యతఁడు మేలు
కని వచ్చునపుడు గన్గొని వందన మొనర్చి,
యాచరణీయ కృత్యంబు లడిగి,

తే. యతఁ డనుష్ఠాన మొనరించి యరుగుదెంచు
వేళ కారామవాటిఁ గ్రొ వ్వీరులు గోసి,

---

*గనుగొని యప్పనుల కేమి
†మన మిరువురు నేత మతి

సరులు దండలు గావించి సజ్జ నించి,
యతని ముందఱ నుంచు ని ట్లగునె యంచు. 120

తే. మెలపుతోఁ జెట్ల పాదులఁ గలుపుఁ దీయు,
నెమ్మి దోహద ధూప ధూమమ్ము లిడును,
సందె ప్రొద్దైనఁ గస వూడ్చు, మందిరమునఁ
దిరువిళకు వెట్టు, నెరపున విరులు దాఁచు. 121

తే. ధాన్యముష్టియు లావెత్తి, దాన నిత్య
మేకతంబునఁ దా స్వయంపాక మాచ
రించి, సాపాటు సేయుదు నంచు నతని
మెఱఁగి తన యింటి కేఁగి ముమ్మఱు భుజించు. 122

ఆ. చెఱఁగు మాసినపుడు, మఱుఁగున మూన్నాళ్లు
నొదిఁగి యుండి, నాలవ దివసమున
*నొరులు పోయునట్టి యుదకంబునను దీర్థ
మాడి పిదపఁ దీర్థ మాడు నదిని. 123

వ. ఆంత, 124

దేవదేవిపై విప్రనారాయణుని కృపా పరాయణత

తే. తోయజానన యన్న పానీయములకు
నాస పడ కిట్లు వెల లేని దాసి యగుచు
నెనసి పను లెల్లఁ జేయఁ గన్గొని, కృపా ప
రాయణుం డైన విప్ర నారాయణుండు, 125

సీ. ఏఁ బ్రసాపడి తోఁట కేఁతెంచు నందాఁక
బని సేయుఁ దాఁ బ్రసాపడను బోదు,
నే జేతఁ బని వట్టితేఁ జూచి ముందుగాఁ
దా నందుకొను నొడల్ దాఁచుకొనదు,

---

*నుదయ వేళ నుదక మొరులు పోయఁగఁ

నే మేల్కొనక మున్న తా మేలుకొని దేహ
శుద్ధి యై తిరుమాళ్ల శుద్ధిచేయు,
నే నిద్ర పోవుదాఁకా నిద్ర పోవ దే
పని చెప్పునో యని పాయ కుండు,

తే. విరతిమై నింట వేవుర విడిచి వచ్చి
తోఁట పనిపాటు కొదిఁగి నాతోఁ బ్రయాస
పడుచు నున్నది పరదేశి పడుచు, దీని
సాఁక కున్న నుపే క్షోపచార మొదవు. 126

వ. అని తలంచి య ద్దేవదేవిం గనుంగొని, 127

చ. లలనరొ! యెందు నీ వీఁకను లావునకుం జననేల? మాకు ని
చ్చలు పెరుమాళ్లకోవెలఁ బ్రసాదము కట్టడి సాగి వచ్చు. నా
తళిగప్రసాద మీవు సతతంబుఁ బ్రసా పడుమన్న, మ్రొక్కి య
మ్మెలఁతుక 'స్వామి చిత్త' మని మేకొనియెఁ ముదితాంగ
[రంగయై. 129

వ. అంత న వ్విప్రనారాయణుండు, 129

తే. తనకుఁ గోవెల పడితరమున నిరంత
రంబుగా సాఁగి వచ్చు శ్రీరంగవిభుని
పళ్లెరంబు ప్రసాదంబుఁ ప్రతిదినంబు
ప్రొద్దుప్రొద్దున రేపు మాపులును దెచ్చి, 130

క. కూరలు నన్నముఁ దిరు ప
ణ్యారముఁ బచ్చళ్లుఁ దిరుకణా మధు మధురా
హారములు న వ్వధూటికి
సారుచి ముప్పూటలును ప్రసాపడఁ బెట్టున్. 131

ఆ. తాను మాధుకరము మానక యెప్పటి
యట్ల వైష్ణవాలయముల కరిగి
'రంగవసతి తిరువరంగం పెరియ కోవె'
లనుచు భిక్ష మెత్తుకొని భుజించు. 132

ఉ. ముద్దియయుఁ సదా యతని ప్రేమలఁ, బిబిందికడఁ, గెలం
[కులన్,
బ్రొద్దొకచాయ వర్తిలుచుఁ, బూవిలుకాని ప్రయోగ భూతమై
యెద్దెసయుం బ్రవేశమున కించుక యేనియు సందు లేమిఁ, బె
ల్లొద్దిక రంధ్ర మారయుచు నుండెఁ దదేక పరాయణ స్థితిన్.

దేవదేవి శృంగార చేష్టలు

సీ. మూఁపుపైఁ గురులు క్రొమ్ముడి సేయు నొక వేళ,
నొక వేళఁ జెంప కొప్పారగ దిద్దు,
వెలి నాభి దోఁప సీవి సడల్చు నొక వేళ,
నొకవేళఁ గంచుకం బూడ్చి తొడుగుఁ,
దొకతొక నాడు ముద్దుల మాట లొక వేళ,
నొకవేళఁ బ్రౌఢోక్తి లొనర నెరపు,
వలిపెంబుఁ గట్టుఁ బావడ లేక యొక వేళ,
నొకవేళఁ బయ్యెద నోర చేయుఁ,

తే. గదిసి వీనులు *సొక్కఁ, జొక్కముగఁ బల్కఁ,
నొయ్య నొయ్యన సంగీత మొక్కఁ వేళ,
సకియ యస్ఖలిత బ్రహ్మచారి యైన
వైష్ణవోత్తము ప్రేమల లావణ్య లీల. 134

వ. ఇ ప్పిధంబున, 135

క. వటు మానస సు క్షేత్రముఁ
గుటిలాలక చేష్టితముల గుద్దలిఁ గొని యి
ట్టటు పాదు చేసి మోహపు
వట బీజము మరుఁడు నాటి వరిలఁ జేసెన్. 136

క. ఐహిక సౌఖ్యంబుల ని
ర్మోహుం డగు వటుని క త్తరుణీ స ద్ధాస్య

---

*సోకి సోకమిగఁ బాడు

స్నేహం బతి పరిచయమున
మోహం బై బుద్ధి చలనముం జేయుటయున్. 137

విప్రనారాయణుని మనోజ వికారము

సీ. ఆ కాంత జెప్ప వేయక చూచు ననిశంబు,
†దలఁపుచేతనె తృప్తిఁ గొలుపు మదికి,
వనజాక్షి కొంగు సోఁకిన మేను గరుదాల్చుఁ
మొగము విప్పుగఁ జేయు మగువ నగిన,
నర్థి నొయ్యనఁ గోర్కి నడుగ నుద్యోగించు,
నడుగఁ జాలమి నేటి కనుచు మానుఁ,
జెలి పల్కి మెచ్చి కోయిల పల్కి చూపించు,
నధరంబు మధువున కాసచెందు,

తే. ధరసుపైఁ జేనుఁ బొడగన్నఁ జేరఁ బోయి
హింస సేయకు మని చేతి కిచ్చుఁ దిగిచి,
తన్మయత నొంది కలికి చేఁతలనె హరి ప
రాయణుం డైన విప్రనారాయణుండు. 138

శా. ఆ విప్రోత్తము వజ్ర *పంజర నిభం బై నిశ్చలం బైన స
ద్భావం బంగన సాహచర్య గుణ సంపర్కంబునఁ లోహ మై,
గ్రావంబై, దృఢ దారువై, తరుణ వృక్షంబై, ఫల ప్రాయ మై,
వూవై, త న్మకరందమై, కరఁగెఁ బో బో నిన్నిళ్లకుం బల్చనై.

తే. గారఁ •ద్రావిన మీను సంగతి పునోజ
వేదన నతండు పొరలఁ దన్వీయు నెఱింగి
తన వలకుఁ జిక్కఁ బో 'బోడిదాస' రనుచు
డెందమునఁ జాల సంతస మందె నంత. 140

---

†వలపు వేదన వృత్తిఁ *పర్వత, •దాకిన,

వర్షా కాల వర్ణనము

తే. రంగ విభునకు విప్రనారాయణుండు
చేయు తోమాలికలకుఁ జాంపేయకములు
వేసవి యొసంగె నని *మొగుల్ విరు లొసంగ
మతిఁ దలంచెను దరువాతి ఋతు వనంగ. 141

సీ. చాతక ద్విజ పిపాసా వ్రతోద్యాపన
కార్య నిర్వాహకాచార్య వరుఁడు,
భూ పురంధ్రీ గ్రీష్మ తాప జ్వర ప్రణా
శన రసౌషధ చికిత్సా విదుండు,
మహనీయ భూమిభృ ద్గృహ విహారి మయూర
సందోహ నటన శిక్షా గురుండు.
శతపత్ర మిత్రాపహృత జగ జ్జీవన
ప్రత్యర్పణ క్రియా ప్రథిత దాత,

తే. మొనసి నీరంధ్ర బంధు రామోఘ మేఘ
జాత సంజాత వృష్టి సంఘాత వాఃప్ర
భూత భూతల శీతల వాత ధూత
నాప్త హర్షాగమంబు వర్షాగమంబు. 142

తే. 'ఆన మా యప్పు లీక పోతేని' యనుచు
ధరణి పంపునఁ దొలుకారు తరువుకాఁడు
నింగి గుడి వ్రాసి యాఁగిన భంగి నపుడు
చండకరుఁ డుండెఁ బరివేష మండలమున. 143

వ. అంత.. 144

శా. పార్థక్యాఖిల దిక్తటీ త్పటు తటిప్రద్యోత విద్యోతితా
వ్యర్థో గ్రాశని పాత జాత ఘన గర్జా డంబర వ్యాప్తి న

---

*మొల్ల విరు

త్యర్థంబుఁ ధరణీజనంబు చకితంబై "యర్జునఃఫల్గునఃపార్థఃకృష్ణ" యనఁ ధరిత్రిఁ దొరఁగెఁ బ్రత్యగ్ర వా ర్భిందు [వుల్.

క. కట పెట తొట తొట రాలెడు
పొట పొట చినుకుల ధరిత్రి పొడ నట్టువడఁ
సొట సొట నాఁకట సోలుచుఁ
దట తట పడు చాతకముల దైన్యము వాసెన్. 146

శా. అంభోద ప్రకరంబు లత్తఱి సముద్య ద్దీర్ఘ నిర్ఘాత సం
రంభాఘాత విభగ్న దిఙ్నాగ కఠోర గ్రావ ఖండావలీ
దంభాంభ శ్చర వాహినీ కలుష పాథ శ్శుంభ దంభోధు లై,
కుంభద్రోణము గాఁగ వాన గురిసెఁ ఘో రాంబు ధా రాకృతిన్. 147

క. తోరము లగు న వ్వర్షా
వారములం దొక్కఁ నాఁ డవారిత ధారా
సారంబు లంబు ధరములు
ఘోరంబుగఁ గురిసె ముసురుకొని నిసి దాఁకన్. 148

క. *ఆ నిశవేళఁ దన చవిక
లోని చిఱుత యరుఁగుపైని లోలత వటుఁడుఁ
వాన పయిఁ జినుక వాకిటి
•తీనియపైఁ జేరి దేవదేవియు నుండెన్. 149

ఆశ్వాసాంత పద్య గద్యములు

శా. యాదోరాశి విశేషణోదిత ద్యగంతారుణ్య తారుణ్య వ
ద్వైదేహీ వరణద్రురక్షణ ధను ర్వాదిత్ర వాదిత్రయా
ద్వైదంపత్య విధాన దాన గరిమా సర్వజ్ఞ పాదానతా
ర్త్యాదిత్యర్థ గతా సురేశ్వర నివాసా రక్ష సారక్షమాఃఁ 150

---

*ఆ నిశినిం దన వేశ్మము లోనను ఖిన్నాంతరంగ.

•తీనెపయిఁ

క. అలఘూకృత గుహ భక్ష్య
తక్షితాంగ హృదంగ కమల తరణి విధానా ;
ఫలముఖ కలిత సుముక్తా
ఫల దంబు నిదాన; దీన భక్తాధీనా; 151

మాలిని. అనుజ భృత శరాసా; యార్ద్రి తా పన్నిరాసా;
మనుజ కనక వాసా; మంజు సాకేత వాసా;
యనుసృత నిజ దాసా; యర్హ కార్యానువాసా;
యనుమత దరహాసా; యాతుభి చ్చంద్రహాసా; 152

గద్యము

ఇది శ్రీమ దాప స్తంబసూత్ర భారద్వాజగోత్ర పవిత్ర శ్రీరామచంద్ర కరుణా తరంగిత కవిత్వ వైభవ సారంగు న్యసింహమంత్రి తనూభవ పరిచిత భగవద్భాగవత కైంకర్య విధాన తమ్మయాభిధాన ప్రణీతం బైన వైజయంతీ విలాసం బను మహా ప్రబంధంబునందు

ద్వితీయాశ్వాసము.

శ్రీ

పెజయంతీ విలాసము

తృతీయాశ్వాసము

[దేవదేవి యాకర్షణకు లోనైన విప్రనారాయణుఁడు-విప్ర నారాయణుఁడు పంచాయుధ గురు కైంకర్యమునకు దేవదేవి నాహ్వానించుట-దేవదేవిమృషానిషేధములు-విప్రనారాయణుఁడు దేవికి భాగవత సేవా మహత్త్వము నుపదేశించుట - పరమ భక్త పణ్యాంగనా శృంగారము-దేవదేవికి విప్రనారాయణుని సపర్యలు - పంతము దీర్చుకొని యింటికిఁ బయనమైన దేవ దేవి - విప్రనారాయణుని దయనీయ విరహావస్థ - దేవదేవి విప్రనారాయణుని దన యింటికిఁ గొనిపోవుట - వేశవాటికా వినోదములు - దేవదేవి యింట విప్రవటుని విట వర్తనము-శరదృతు విలాసము - లక్ష్మీదేవి పండుగ - దేవదేవీ వృద్ధ మాతల మంతనములు - పండుగ కానుక పెట్టని విప్రనారా యణుని వేశ్యమాత వెడల నడచుట - విప్రనారాయణుఁడు తులసి తోటకు మరలి వచ్చుట - విప్రనారాయణుని విరహ యాతన - రంగనాథునితో విప్రనారాయణుని మొఱ - భక్తుని యార్తి దీర్ప రంగనాథుఁడు వటు రూపమున వెడలుట.]

క. శ్రీ జానకీ విలాసో
త్తేజక సల్లాప! వసుమతీ ద్యోపేటీ
రాజత లేపాయిత జిత
రాజ శత యశ! కలాప! రఘు కుల దీపా! !

దేవదేవి యాకర్షణకు లోనైన విప్రనారాయణుఁడు

వ. అవధరింపు మట్లు నిరర్గళ ధారా వర్షంబు గురియుచుండఁ దీని యప్పై దేవదేవి యుండుట యెఱింగి యప్పు డ వ్విప్రనారాయణుండు, 2

ఉ. వారిజపత్రనేత్ర నిటు వాన నెపంబున నింటిలోనికిఁ
జేరఁగఁ బిల్చి నా తలఁపుఁ జెప్పినఁ, జేకొనకుండినఁ బలా
త్కారము దోసమంచుఁ బలుకఁ బర భామిని గాదు, చెంతకుఁ
జేరినమీఁదఁ గుక్కుటము సేయు నుపాయముఁ జేయు టొప్ప
[గున్. 3

క. అని తా నయ్యువతిఁ గని
వనితాఁ చలి నుండనేల వాకిటి కడ, వె
చ్చని తావున కిటు ర మ్మనఁ
జని తా నాలోని గడప చక్కొనె యున్నన్. 4

క. అ య్యెడ మిక్కిలి భైత్యం
బి య్యెత కేఁతెమ్ము నీవు నింతి! నివాతం
బయ్యు న్నది యిచ్చో ననఁ
దొయ్యలి యా బ్రహ్మచారితో ని ట్లనియెన్: 5

ఉ. ఆరయఁ బెక్కు వాసరము లాయెను నే నిట వచ్చి, యెన్నఁడుఁ
జేరఁగ రమ్మటంటయు స్పృశించుట లే, దిది యేమి నాపయిఁ
గూరిమిఁ నేఁడు మీ సరసకుం జను దె మ్మని యానతిచ్చు టో
సూరివరేణ్య! న న్నొరసి చూచుటకో? మటి నిక్కమో? యనన్.

విప్రనారాయణుఁడు పంచాయుధ గురు కైంకర్యమునకు దేవదేవి నాహ్వానించుట

ఆ, నిన్ను నొరసి చూడ నున్నదే? పదియాఱు
వన్నె పసిఁడి, కొదువ లెన్నఁ గలదె?

మా యభీష్ట మైన మాట, 'చల్లకు వచ్చి
ముంత దాఁచ నేల' యింతి! వినుము: 7

క. సరసిజముఖి! పంచాయుధ
గురు కైంకర్యంబు మనసు గురువై నేర్పెన్
సరి నింకొక పంచాయుధ
గురు కైంకర్యమున నీవు గురు వగు మనుడున్. 8

ఉ. ఆ సరసీరుహాక్షి నతఁ డమ్మొయి నాడిన మన్మ థార్త వా
చా సరణిఁ గడుఁ నిజ వశంవదుఁ డౌట యెఱింగి, 'చిక్కఁ రా
దా సరి బోడ, యిప్పుడు గదా! తలయెత్తి మెలంగఁ గల్గుటల్
నా సరివారిలో' నని మనంబు ఘనం బగు వేడ్కఁ నుబ్బఁగన్. 9

దేవదేవి మృషా నిషేధములు

చ. ఎనసి *మనంబునం బతుల కింతులకుఁ వల పంకురించినన్
గొనకొని ధాత్రి నేస్గులకుఁ గొమ్మ్మలు వచ్చినయట్టు, లింక ని
ప్పనికిఁ బ్రసూనసాయకుఁడె పైతరు, వే మన సీక పీనిఁ జెం
దిన వలరాచ వెట్టి తరితీపులచేఁ దల కెక్కఁ జేసెదన్. 10

వ. అని యూహించి యతని కిట్లనియె: 11

తే. అనఘ! మీ తిరువడిఘ శే నాశ్రయించి
నపుడె మ ద్దేహ జీవ ధనాదికములు
తావ కాధీవములు గావె? దాని కేమి,
విన నవధరింపుమీ! దాసి విన్నపంబు. 12

శా. క్షేత్రజ్ఞ ప్రకృతి స్వరూప విదు, లక్షీ ఘ్రాణ జిహ్వా తను
శ్రోత్రోద్భూత సుఖ వ్యపేతు, లురు విష్ణు ధ్యాన పారాయణుల్,
మిత్రామిత్ర సముల్, భవాదృశులు స్వామీ! ప్రాకృతుల్ వోలె, నీ
•మూత్ర ద్వారము పేరి ఘోర నరకంబుఁ జేరఁ గాంక్షింతురే?

క. పర కాంత దోష, మటుపైఁ
బరికించిన శూద్రజాతిఁ, బడపు సతిన్, దే

---

* మనంబునందుఁ బతికేన్ సతికేన్ •మూత్రద్వార రతంబు పేరి

వర దాసి, నీవు మౌంజీ
ధరుఁడవు, వైష్ణవుఁడ వంటఁ దగునె మహాత్మా! 14

ఉ. 'విప్ర కులావతంసఁ! పృథివీ స్థలి నిట్లపవిత్రురాల వి,
ష్టప్రతిమాను నేక్రియ నినఁ స్పృశియింపఁగ నేర్తు' నావుడుఁ
విప్రులఁ బొందిరేని యపవిత్రులు పూజ్యు లటన్న భారతీ
య ప్రథితోక్తి గాదె వనితా! పరిహారము నీదు శంకకున్.

శా. దాసీ సంగతుఁ డైన వ్యాసు, గురు కాంతా గామి శీతాంశు, వే
శ్యా సౌఖ్యాన్వితుఁ డైన కౌశికుని, శూద్రాపత్య కన్యా రతి
వ్యాసక్తుం డగు నప్పరాశరుని, నేహా రైన వెల్వెట్టిరే?
నీ సంగంబున వారి కైన గతి తన్వీ! నాకుఁ గాని మ్మిఁకన్. 16

వ. అనినఁ గ్రమ్మఱ నమ్మగువ యిట్లనియె: 17

ఆ. నిడుద పట్టె తిరుమణియె వైష్ణవము గాని
మీర లాడు మాట తీరు చూడ
ననఘ! 'నొసలు బత్తుఁడును నోరు తోడే' ల
టన్న తీరు దోఁచు చున్న దిపుడు. 18

చ. పడపునకే సృజించె మును పణ్య వధూటుల బ్రహ్మ, యట్టి వం
గడమునఁ బుట్టియుఁ నడక గాదని రోసితి నేను, నీ వయో!
వడుగవు, బ్రహ్మ నిష్ఠుఁడవు, వైష్ణవ ధర్మ విదుండ, వా పనుల్
నుడువ జుగుప్స పుట్ట కిటు నో రెటులాడెఁ దలంపుమా మదిన్?

తే. తోన యారూఢ పాతిత్య దోష మిందు
సంభవించు భవ దబ్రహ్మచర్యమునకు
వైష్ణవోత్తమ! నా కిందువలనఁ జిక్కు
మొదలి*పాటుకు వచ్చినఁ గొదువ లేదు. 20

తే, అనఘ చారిత్ర! శ్రీవైష్ణ వాపచార
మెట్లు సేయుదు మి మ్మంటి యే నటన్న

---

*కబ్బకె,

భావభవ పుష్ప భల్ల ధారా విభిన్న
హృదయుఁ డై తొయ్యలికి నతఁ డిట్టు లనియె; 21

విప్రనారాయణుఁడు దేవదేవుకి భాగవత సేవా
మహత్త్వము నుపదేశించుట

క. అపచారము గా దిది మా
కుపచారమె కాని యో తలోదరిఁ సమ్య
క్కృపచేఁ గైకొని శంబర
•రిపుచే నోకుండ నుద్ధరింపుము నన్నున్. 22

క. ఓ సఖిఁ భగవ త్సేవకు
వాసి గణింపంగ భాగవత సేవయ, త
ద్దాసులకును గైంకర్యముఁ
జేసిన రంగేశ్వరునకుఁ జేయుఁ బె సుమ్మిఁ 23

వ. అనిన నమ్మాటకు మంద స్మిత సుందర వదనారవిందయై
యిందువదన దేవర చిత్తంబు, కర్తవ్యం బెద్ది యనిన, 24

పరమ భక్త పణ్యాంగనా శృంగారము

క. తిరువిళకు మలఁపు, మనవుడుఁ
దిరువిళకు మలంచి నపుడె దేవర దాసిఁ
దిరువడిఘళ కైంకర్యముఁ
బరువడిఁ గావించు బె ట్లభాసము గాదే? 25

క. దీపము మన్మథ రాగో
దీపము, లజ్జీకరము, మదిన్ భయ హరమున్,
దీపము, లేని రతుల్ సుఖ
లోపము, లవి చీఁకటింటిలో *వెకిరింతల్. 26

•రిపుచేఁ జాకుండ * వెక్రింతల్

వ. మఱియును, 27

క. ఆడెడు కొమ్మ పదంబులుఁ,
బాడెడు కలకంఠి మోము, భావజు కేళిఁ
గూడెడు సకి యల చోటును
జూడక రహి పుట్ట దంద్రు సుగుణులు మదికిన్. 28

వ. అనిన నతం డిట్లనియె: 29

క. ఏ పనులకు దీపము దగు,
నీ పనికిం దగ దటన్న, నింతియు ననియెన్
దీపంబు మలఁప వల, దా
దీపము మన సందుఁ జీర తెర సారింతున్. 30

క. నావుడు నది లెస్సయ వే
కావింపు మనఁ ని జాంశుకమ్ము విడిచి, రా
జీవనయన దిగ్గున న
ద్దీవీయకుం దమకు నడుమఁ దెర వైచుటయున్. 31

క. వలిపెంపుఁ జీర తెరలో
పలి దీప చ్ఛాయ వారిపై న వ్వేళఁ
బలపల నై రాఁ దెరకుఁ
వెలుపలఁ బ్రసరించె లేఁత వెన్నెల పోలెన్. 32

క. తెఱవ తెఱ వైచు నెపమున
నెఱిఁ గట్టిన వలువ విడిచి నిలిచినఁ, గడు న
త్తఱి మెఱసె నొఱకుఁ బాసిన
కిఱికంఠు నరాతి శాత ఖడ్గముఁ బోలెన్. 33

వ. ఆ సనుయంబున, 34

సీ. వెదఁ జేయ నద నైన మదను *క్రొవ్విరి చేనఁ
దార్కొన్న హరిణీ పదం బనంగ,

---

* వేవిలి చేన

ననవిల్తు కేళి వనము చక్కఁ జూపట్టు
తరు ణారు ణాశ్వత్థ దళ మనంగ,
దర్ప కాలయ బహి ర్ద్వార తోరణమునఁ
దళు కొత్తు మించు టద్దం బనంగఁ,
గందర్ప దేవు శృంగారంపుఁ దోఁటలోఁ
బొలు పారు దించెన పు వ్వనంగ,

తే. నతనుఁ డంగడి నమ్మ్మ మోహంపుఁ బనస
తొల యనఁగ, దీని కిల లేదు తుల యనంగ
నగు సువస్తువుఁ జూచె న మ్మగువ మేన
బలిత మగు వాంఛఁ గూరి యా బ్రహ్మచారి. 35

ఉ. చూచిన యంతలోఁ దనకుఁ జొప్పడుదాఁక నధిజ్య ధన్వుఁడై
లాచిన మన్మథుండు కరలాఘవ మొప్ప నిశాత పుష్పనా
రాచపరంపరల్ పఱపి ప్రయ్యలు చేసెఁ, దదీయ శీలమున్
గాచిన ధైర్య వజ్రమయ కంకటమున్ బటు శౌర్య ధుర్యతన్.

వ. ఇట్లు విగత ధైర్యుం డై య వ్విప్రవర్యుం డ య్యతివ
కిట్లనియె: 37

తే. కొమ్మ! నీ మోవి యమృతంబుఁ గ్రోలకున్నఁ
బ్రాణములు నిల్వ వతను తాపమున మేన
దయ నొసఁగు 'బ్రాహ్మణో న హంతవ్య' యనిన
వాక్య మూహింపు నావుడు వనిత పలికె. 38

తే. వీట జనోచ్ఛిష్ట మైనట్టి వేశ్య మోవి
వేద పారాయ ణాతి పవిత్ర మైన
వైష్ణ వాస్యంబు నెట్లంట వచ్చు? ననిన
*వలపు తొలఁకాడఁ బలికె న వ్వైష్ణవుండు. 39

క. ఆవుల వెనుకయు, ధరణీ
దేవుల పాదములు, యతుల దృక్కులు, కవి వా

---

* నిందుబింబాస్య క వ్వటుఁ డిట్టు లనియె

చా వృత్తి, వహ్నా వాజి
స్త్రీ వదనంబులు, కడుఁ శుచిత్వ పదంబుల్. 40

వ. అదియునుం గాక, 41

క. మృగయా విహార వేళల
మృగదంశక వక్త్రములును, మీనాం కొజిఁ
మగువల వదనంబులు శుచి
లగు, నుచ్ఛిష్టత్వ మంట ద ప్పని పట్లన్. 42

క. అని ధర్మశాస్త్ర సూక్తులు,
మను ముఖ్య స్మృతులు తెలుపు మానిని! యిఁక నీ
వనుమానము మాని వెసఁ
నను మన్మథ కేళి నేలు నావుడు వేడ్కన్. 43

క. నారీమణి య వ్వటుని మ
నోరథమును గూడి నిజ మనోరథమునుగాఁ
దారసిలి కొఁగిలించెను
మార శిలీముఖ *భయంబు మదిఁ బో నతనిన్. 44

వ. అంత, 45

సీ. ఆత్మ హస్తమునఁ బంచాయుధ చిహ్నముల్
బాహు మూలంబులఁ బొదుకొల్పి,
దల మైన చెమట బొ ట్లెలమితోఁ జె న్నొంద
నలిక భాగంబునఁ గలుగఁ జేసి,
జమిలి రేఫలకు దీర్ఘము లిచ్చి నైచ్య భా
వంబుగా దాస నామంబుఁ జేసి,
మౌని దుర్లభ మైన మణీత మంత్ర రవంబు
• శ్రవణ సంగతి రహస్యముగఁ బలికి,

తే. నెమ్మి రతిదేవ పూజా క్రమమ్ము దెలిపి,
యఖిల సంస్కారములు నిటు లాచరించి,

---

* భవ శ్రమమువో నతనిన్

మన్మథ భ్రాంతుఁడైన య మ్మాణవకుని
మృగవిలోచన నిజ శిష్యునిగ వరించె, 46

క. వటుఁ డైన వైష్ణవుని నిటు
విటుఁ జేసెఁ దేవదేవి వెడ మాయలచే
నటు శయ్యఁ జేరఁ గలిగిన
నెటు సేయఁగ లేరు వేశ్య లిల మగవారిన్. 47

క, కాయజుఁడు చేయు మాయల
కా యజుఁడు, హరుండు, నంబుజాక్షుఁడు లోనై
తో యజ నయనలఁ బాయరు
హే య జనుల్ నరు లనంగ నెంత ధరిత్రిన్? 48

తే. మున్ను కందర్ప విశిఖ నిర్భిన్న హృదయుఁ
డగుచు దిన మొక్క కల్పమై యా ర్తిఁ బొరలు
విప్రనారాయణునకు న వ్వేలఁది సురత
లీల నా రాత్రి నిమిషంబుఁ బోలి గడచె. 49

వ. ఇ ట్వివిధంబునఁ గతిపయ దినంబులు గడచిన యనంతరంబున నా రామా మణియందుఁ బ్రేమాతిశయంబున న ట్విప్రనారా యణుండు. 50

దేవదేవికి విప్రనారాయణుని సపర్యలు

సీ. దినముఁ జన్నీళ్ళ మజ్జన మాడఁ జలి దాఁకు
*నీ కంచు వేన్నీళ్ళు నెమ్మిఁ గాఁచు,
బుధవార శనివారములు బీరువోకుండ
శిర సంటు వెచ్చఁగాఁ జేసి నూనెఁ,
జమురు వట్టించి యంగములు మర్దన చేయు,
మేదించు •మేనిపై మినుపపిండి,

---

* నెమ్మేని కంచు వేన్నీళ్లు గాఁచు,
• నలుచు మై

తల నిమ్మపండ్లు జొబ్బిలఁ బిండి సీకాయఁ
బులిమి తైలపు జిడ్డు వోవ దువ్వ,
తే. జలక మాడించు, మడుఁగు చల్వలు ధరింపఁ
జేయు, శిర సార్చుఁ, గ్రొమ్మడి వేయు, విరుల
సరులు పైఁ జుట్టుఁ, దిరుమణి చాఁదుకొనిన
దాఁక నిలుచుండు నెదుట నద్దంబు పూని. 51

వ. ఇట్లు నిజ సేవా పరాయణుండైన య వ్విప్రనారాయణు మోహాతి
రేకంబుఁ గనుంగొని, జనితామోదంబున న వ్వనితా వతంసంబు,
పంతము దీర్చుకొని యింటికిఁ బయనమైన దేవదేవి

ఉ. వైపరి తొంటి నైష్ఠికపు వర్తన లన్నియుఁ గట్టిపెట్టి తా
నా పరిచర్యఁ జేసెడు దినంబును దాసరి దాస రీతి, నే
నీ పరిపాటి దార్చనగు నింటికి వీనిఁ దటాల్న, మత్ప్రీతి
జ్ఞా పరిపూర్తి యయ్యె, నిఁక జాడ్యము సేయఁ బనేమి యిచ్చటన్? 54

వ. అని తలంచి, య వ్విప్రనారాయణుం గనుంగొని, య వ్వరా
రోహ యిట్లనియె:

క. స్వామి! యల కంచినుం డిట
నే మీ తిరువడిఫు శ్రీ శ్రయించుట విని, పు
త్రీ మోహంబున ముప్పది
యామడ మా యమ్మ వచ్చినది ననుఁ జూడన్. 55

తే. వచ్చి యిప్పుడు మా యప్పవద్ద నున్న
దంచు నిర్ద్దొడ్డు వింటి, నేఁ డటకుఁ బోయి
యెల్లి వచ్చెద నిక్కడఁ దెల్లవాఱఁ
బోయివత్తునె? యనుడు నా భూసురునకు. 56

విప్రనారాయణుని దయనీయ విరహావస్థ

తే. జల్లనియె గుండె, ధాతువుల్ పల్లటిల్లె,
మొగము పస చెడె, దేహంబు బిగువు సడలె,

స్వాంతము గలంగెఁ, జే కాళ్ళ చైత్య మొదవె,
నొడలు చెమరించె, మఱు మాట వెడల దయ్యె. 57

వ. ఇట్లు గుండె జల్లన, వివర్ణ వదనుండై, మూర్ఛిల్లిన యట్లుండి, కొండొక సేపునకుఁ దెలి వొంది, తెప్పిరి, దప్పికిఁ బానీయంబు లాని, సేదఁదేఱి, పైదలిం గనుంగొని, దీనాలాపంబుల నిట్లనియె: 58

తే. నీవు నీవారి యింటికి నేఁడు పోయి
రేపు వచ్చెద నంటివి, మాపు నాల్గు
జాలు నినుఁ బాసి యెట్లుందు నో లతాంగి!
యేను వచ్చెద వెంట, నిండేటి కనిన. 59

క. నే వెఱతు మిమ్ము రమ్మన
దేవర వేంచేసిరేని *తిరువడిఘళు నే
సేవింపఁగఁ బనివినియెద
భావింపఁగ నింతకంటె భాగ్యము గలదే! 60

దేవదేవి విప్రనారాయణుని దన యింటికిఁ గొనిపోవుట

క. వేంచేయుఁ డనినఁ దెలివి జ
నించెఁ మోమునకు, మనసు నిర్మల మయ్యెన్,
జాంచల్య ముడిగె, నొయ్యనఁ
బంచ ప్రాణములు డిందుపాటును బొందెన్. 61

వ. అంత. 62

తే. ఇనుప కలప నొక్క యిక్క నిక్షేపించి
కంపక్రిందఁ గొయ్య కలప మాటి
•చేఁద బొక్కిఁ బొదను జేర్చి భాండంబుల
లోఁతు నీళ్ళ మడుఁగులోన ముంచి. 63

---

* తిరువుళ్ళము నే సేవించుక.
• చేఁద లొక్క పొదరులోఁ దూర్చి

చ. వటుఁ డప్పు డాత్మ మందిర కవాటము వాటముగా ఘటించి, వె
ల్పట నొక త్రాటఁగట్టి, పదిలంబుగఁ దాళము పెట్టి, తోఁట వా
కిటఁ బలగాడికిన్ గడె బిగించి, వెలిం బలు కంప నాటి, మి
క్కుటముగఁ జంక నత్తిరిప గూడ ధరించి, సరించె వెంబడిన్.

సీ. శ్రీవైష్ణవులు నిరీక్షించిరా, తిరుమణిఁ
దుడిపింతు రన్నట్టి జడుపు మాని,
స్మార్తులు చూచిరా, సభఁ బరిహాసంబుఁ
జేయుదు రన్నట్టి సిగ్గు విడిచి,
బాంధవుల్ వినిరా, యపాంక్తేయుఁ డని యిల్లు
చేరనీ రన్న విచార ముడిగి,
ప్రభువు లెఱింగిరా, యభివాదనమున స
న్మానింప రను నభిమాన మెడలి,

తే. వైష్ణవముఁ బట్టె తిరుమణి వశముఁ జేసి,
బ్రహ్మచర్యంబు జండెము పాలు చేసి,
విట జ నోచ్ఛిష్ట మైన య క్కుటిల వేశ్య
యింటున నతండు బ్రాహ్మణ్య మంటుపఱచె. 65

క. తోయజభవ కులుఁ డా గతిఁ
గాయజు బారిఁ బడి 'కాముకస్య కుతో ల
జ్జా' యను మాట నిజంబుగఁ
*బోయెఁ దొడుకొని వేశ్య పోయిన దారిన్. 66

వ. ఇ ట్వ్యిధంబున న ట్వ్యిప్రనారాయణుండు కురంగ నయన పిఱుం
దన శ్రీరంగపురంబునకుం జని యందు, 67

వేశవాటీ వినోదములు

సీ. వారట ధ్వజ ధను ర్జ్యా రట ద్భృంగ ఝుం
ఝూట ఝుంఝుం క్రియా సంకులంబు,

---

* బోయె న టా వేశ్య తొడుక పోయిన జాడన్

లంజికా విట మనో రంజక స్ఫుట వచ
శృంభళీ సంభ్ర మోజ్జృంభణంబు,
క్రుద్ధ వేశ్యాంబికా రుద్ధ నైజ ప్రియా
యల్లకావని లుఠ త్ప్రల్లవంబు,
గోత్రశాలా దివారాత్ర మూ ర్తీభవ
త్ప్రాసవేష్వాస ధర్త్రాసనంబు,

తే. హావ లావణ్య గణ్య పణ్యాంగనా క
దంబ శృంగార చేష్టా విడంబ వివిధ
ఖేలనా సాంద్ర మద నేంద్రజాల కపట
నాటకము గాంచె బురి వేశ వాటకంబు. 68

సీ. కచ్చించి సొగటాలు గణికలతో గుక్క-
టాండముల్ పణముగా నాడువారు,
ద్రవిణముపై పన్నిదము లొడ్డి మాత్సర్య
గతి గోడి పందెముల్ గట్టువారు,
వైచిత్రిగా గోల గాచి పన్నిద మాడి
*చెఱకు మోపులు లీల నఱుకువారు,
గుటీ చూపి యట కేగి పఱతెంచు నందాక
నొసగిన భక్ష్యముల్ మెసగువారు,

తే. నాధ్యులై గోత్రశాలల నధివసించి
విటుల వేశ్యాజనముల చక్కటులు దీర్చి
వారలును గల్గి శంబరషైరి సంత
పేట యన నొప్పు న వ్వేశవాటమునను. 69

సీ. లంబ స్తనములు మూలస్థానముల నంట
గడితంపు అవికల గట్టి త్రోచి,

---

* చెఱకు కోలల మోపు

పుత్రికా నిర్మాల్య పుష్ప దామంబులఁ
దొట్టి కొప్పులలోన దోఁపి తురిమి,
పుక్కిళ్ళ వీడెంపుఁ దొక్కు మెండుగఁ జేసి
*గండ గర్తంబులఁ గాపు పెట్టి
బొరుసు మోముల బిట్టు వోఁ బచ్చి పసపున
మేదించి నూనెచే మెఱుఁగుపెట్టి,

తే. శునకములుఁ దేటి తమ దిక్కు చూడ రోయు
వయసుతో నుండు ర మ్యోశవాటియందు
సూనశర భుక్త నిర్ముక్త శుష్క పత్ర
భాజనమ్ములు వృద్ధ వేశ్యా జనములు. 70

సీ. కట్టువర్గము లమ్మగారి పుట్టంబులు,
తిలకంబు పూఁత చెందిరపుఁ బిండి,
కంఠ భూషణము లక్కలిదేవి పాదాలు,
భోగ విత్తము వారజోగు కొలుచు
లారాధ్య దైవతం బంబికా శక్తియు,
నత్యర్ఘ మద్యంబు నిత్య సేవ,
శ్రవణీయ సుఖ గోష్ఠి బవినీల సంగీత,
మెల్లార సివ సత్తు లిష్ట సఖులు

తే. నగుచుఁ, దముఁ జూచి విట జనుల్ నగుచు నుండ
నందనల పంచసాయక మందిరములఁ
గామ జాగిలములు వోలె వేచి యుండ్రు
వేశ్య మాతలు త ద్ద్వార వేదికలను. 71

సీ. చిట్టి కుంకుమ బొట్టుఁ బెట్టు నెన్నుదుటికి
నింపారు పూఁత చంద్రంపు బొట్టు,

---

* కంఠ

జమిలి ముత్తెపు గంటసరి దాల్చు నర్తికి
దట్టంపు దోలుపాదాల పేరు.
వలిపంపు సన్న చల్వలు గట్టు మేనికి
మాత పుట్టపు వెట్టి మైల బట్ట
కపుర వీడ్యము వెట్టి గాని యా నోరికి
గొఅమాలినట్టి యా గొంటువక్క

తే. కటకటా! 'పువ్వు లమ్మి నంగడినె కట్టె
లమ్మ జేసెను మిమ్ము దైవ' మ్మటంచు
వృద్ధ వేశ్యల వగపింతు రుద్ధత ప్ర
వర్తు లగు ధూర్త విటులు దుర్వారు లిటులు. 72

వ. ఇట్లనేక ప్రకారంబు లయిన వేశ్యా విట ప్రకారంబుల
గనుంగొనుచు న వ్విప్రనారాయణుండు దేవదేవీ పురస్సరం
బుగా దదీయ గృహంబు ప్రవేశించి యందు, 73

దేవదేవియింట విప్ర వటుని విట వర్తనము

సీ. సకినెల పట్టెమంచము, బట్టు తలగడ,
బటువుబిళ్ళలు, సూర్యపుటపు బటిపు,
జేదివ్వె ప్రతిమ, చౌశీతి బంధముల మే
ల్కట్టు, గొజ్జగినీటి గాజు కొప్పె,
వటివేళ్ళ సురటి, జవ్వాది పక్కెనతట్టు,
పునుగు బింగాణి, కప్పురపుగ్రోవి,
గొడుగు బావలు, గందవొడిపెట్టెయును, సాన
గడియార, మంచ ముక్కాలిపీట,

తే. వెండి కాళించి, పటికంపు గిండి చెంబు,
జాలపళ్ళిక, పైడిబాగాల బరిణె,
పంజర శుకంబు, మణిత శబ్దము బరించు
పావురపు జోడు గల రతాగారమునను. 74

తే. దేవదేవీ సమేతుఁ డై భావభవ వి
హార గతి నుండె నాన్య, విచారుఁ డగుచు,
ప్రతిన నీడేర్చుకొని యుదంచిత మనఃప్ర
మోద పరిపూర్తి నుండె న ప్పైదలియును. 75

క. అటు దేవదేవి యవ్వటు
విటుఁ జేసె నటన్న వార్త వినినప్పుడె కా
ర్పటిక గతి దాసురాలై
తటుకున న య్యప్ప లంజెతనముఁ బాసెన్. 76

శరదృతు విలాసము

క. కందంబులు నరిగిన నర
విందము లలరించి రంగవిభు పూజకు నో
నందంబులు సేయుదు, నను
చందంబున నేఁగుదెంచె శరదృతు వంతన్. 77

సీ. కార్తిక చంద్ర విస్ఫూర్తి వక్త్రముతోడఁ,
జంద్రికా మంద హాసంబుతోడ.
*హరి దంత రాచ్ఛ విస్ఫుర ణాంబరముతోడ,
విమల కహ్లార నేత్రములతోడఁ,
దారావళీ స్వచ్ఛ హారావళులతోడ,
నతుల రాజ మరాళ గతులతోడ,
నభ్ర విభ్రమ కళాధభ్ర మధ్యముతోడ,
విమల కోమల పదాబ్జములతోడ,

తే. వితత సత్కాశ చామర ప్రతతితోడ,
సకల కవిరాజ సంస్తుత్య వికలు నైక
జీవనస్థితి నెరసె నానా వనీత
లముల శారద సమయ విలాస లక్ష్మి. 78

---

* హరిణాంబుద చ్ఛవి

వ, ఆ సమయంబున. 79

లక్ష్మీదేవి పండుగ

సీ. ప్రచుర మై యొక చోట, బాటీర కర్పూర
కస్తూరి కాదుల కమ్మ తావి,
దండిగా నొక చోట, బిండివంటల వెంట,
ప్రభవించు తైలాజ్య పరిమళములు,
రహి నొక చోట, గూరల తాళిపోతల
తోరంపు సంభార సౌరభములు,
రమణ నొక్కొకచో నురభ్రాది మస్తముల్
గమరించు మాంపంపు, గమురు గౌలు

తే. గ్రమ్మికొని యొక్కచో నంబికా సమర్చ
నా సముద్భూత మైరేయ వాసనలును
లంకె దోదోపు లాడంగ లక్ష్మీదేవి
పండు గేతెంచె, గన్నుల పండు వగుచు. 80

వ. ఆ దినంబునందు, 81

ఉ. అచ్చిన వంక నైన, దమ రావల నప్పుల చూసి యైననున్,
ముచ్చిలి యైన, దేవధనముల్ దెగనమ్ముడు వెట్టి యైననున్,
బెచ్చుగ సంతరించి, తమ పేదతికంబు, దలంప, కర్థముల్
దెచ్చి, యనుంగు వేశ్యలకు, దీర్తురు పండుగ దండుగల్ విటుల్.

క. మింత జన దత్త మేషక
కంత సముద్భూత రవము కడు నెమ్మది ను
త్కంతం సలిపె, వేశ్యా కల
కంఠుల కత్తటి గృహోపకంఠములందున్. 83

వ. ఆ సమయంబున 84

దేవదేవీ వృద్ధ మాతల మంతనములు

తే. గణికా భుజంగ సంఘటన యాతాయాత,
జామాతృ భయద వాచాప్రభూత,
వివిధ మాయోపాయ విరచనా ప్రఖ్యాత,
కర్కశోపల సదృ క్కఠిన చేత,
నందనీ పల్లి వానంద దత్త విభూత,
జనపాత శూన్యాంగజ ప్రపాత,
యజ్ఞాత గోత్ర నామాకార నిజ తాత,
యుద్ధత శత సమాయు స్సమేత,
తే. *వైత్రహృ జ్జన్య సన్న్యస్త శస్త్ర జాత, 85
కలుష వీక్షా తిరస్కృత జ్వాల దలాత.
పరుష వాచార్భటీ సముత్పాద్యమాన
దీర్ఘ నిర్ఘాత, య ద్దేవదేవి మాత. 86

తే, విత్త మీలేని విటకోటి వెడల మీటి,
విరహ పరితాపములు తేచి, వెతల నేచి,
మదనభటి యనంగ బేరొదవి వెలయు
విపుల మైరేయ మణిక యా వృద్ధ గణిక. 87

తే. ఊరి వేశ్యల కెల్లను వారి వారి
విటులు పండుగ తగవు లంపుటలు చూచి
విప్రనారాయణుని విటవృత్తి దమకు
నీవి లేకున్కి గని దేవదేవి కనియె. 88

క. తమ్మి వల పంట కుండగ
గ్రమ్మి, విటులగ గలయునేర్పు గఱప మనలకు
గొమ్మరొ! తామరపాకును,
గుమ్మరిపురువులును బరమ గురువులు సుమ్మీ! 89

---

*వైత్రరథ సఖ సన్న్యస్త

వ, అని విప్రనారాయణు గుఱించి,

క. చక్కఁదన మెంత గలిగిన
రొక్కమునకుఁ గాని వల్వరు మనందు జనుల్
రొక్కములు జోలె లాతని
చక్కఁదనం బేమి చూచి సకియ! వలచితో ! 90

క. నవ మదను నైన మెచ్చవు,
తవిలితి వీ యబల, బోడితలకు వలచితో ?
ధవళాక్షి ! వీని ప్రేలుం
జెవులకు వలచితివొ ? పిల్ల సిగకు వలచితో ? 91

ఆ. రమణి! వేఁడు "తిరువరంగం పెరియ కోవె"
లనుచు బికిర మెత్తినపుడె, జనులు
వీఁడె దేవదేవి విటుఁ డన్నఁ *దల వంచు
కొనఁగ వలసె నాకుఁ గువలయాక్షి! . 92

ఆ. తొత్తు పేరఁ బెట్టి, దొడప పేరను బెట్టి,
పిల్లికూన పేరఁ బెట్టి, యిల్లు
వెళ్ళలే దటంచు మెల్లన ముదుగులు
పాఱ విడుచుచుండుఁ బొట్టఁ బొట. 93

ఉ. వేసరి యే మటన్న నిలు వెల్వడఁ జాలఁడు, చేత నంటిమా
దాసరిబుట్టయుఁ ముదుక ధావళి దట్టియుఁ గాని కాన, మో
కేసరిమధ్య! నీ ప్రతిన గెల్చె, నిఁక బరిపాటి నొయ్య నీ
దాసరి నోసరింపవలదా సరి వేశ్యలు నవ్వకుండఁగన్? 94

వ. అనినఁ దలి కా గణికా మతల్లి యిటనియె: 95

క. పొది నప్పయు నేనును బి
న్నిద మాడినకోస మితనిఁ దెచ్చితి, నిఁక నా

---

*విని తల, వంచుకొనుచుఁ దిరుగవలసె మాకు

కొదవ పని దీఱె, నిఁక నీ
కొదవయె యని పల్కఁ దల్లి కూఁతున కనియెన్: 96

ఆ. తెఱవ! నీవు నోరు దెఱవ కుండఁగఁ గాక
చొరవ గొనుచు నిల్లు చొర వశంబె?
పఱవఁ బొమ్మనేది బరువఁపే నాకు నీ
యఱవఁ దోఁక గోసి యఱవఁ జేతు. 97

క. ఇటు చూడు నా ప్రతాపము
ఎటులం జోఁపిడుట నాదువిద్య, మొదల నీ
వటుఁ డేమి బ్రాఁతిఁ నా యా
ర్భటికిఁ బూతాలు బెదరి పాఱుచు నుండున్. 98

క. వెచ్చానకు లే దనఁగా
నిచ్చటి కేఁతెంచి యాతఁ డిచ్చిన మేలే,
వచ్చినది లాగుకొని మఱి
చొచ్చీ యనిపింతు నిదియ సూ మత మనుచున్. 99

పండుగ కొనుక పెట్టని విప్రనారాయణుని వేశ్య వెడలనడచుట

తే. పసపుఁ బిండియును సాఁబాలు గూర్చిన పూఁత
బొట్టుపైఁ జెంద్రంపు బొట్టు వెట్టి,
క్రొత్త కమ్ములతోడి కూనలమ్మ పటంబుఁ
గటి విప్పుగా రెండుకట్లు గట్టి,
మేలిమి పైఁడి పాగాల సంగతిని న
ర్తన మాడు పెద్దపాదా లమర్చి,
కప్పు పయ్యెద క్రిందుగా జాఱు చనుదోయి
పొరి బొట్టకడుపుపైఁ బొరలఁ బెట్టి,

తే. విప్రనారాయ ణోచ్చాట విధికి దేవ
దేవి యంపిన మంత్రశ క్తియును బోలి,
సోలుచును వచ్చె మధు మదాలోల విహ్వాత
వివిధ మాయా ప్రభూత య వ్వేశ్య మాత. 100

వ. ఇట్లు వచ్చి నిలిచి, విప్రనారాయణుం గనుంగొని, 101

ఉ. అల్లునిగారి యమ్మ కిపు డాఁకలి గాదొకొ ? యింటి కేమియుఁ
జిల్లర వెచ్చసచ్చములుఁ జీరలు నంపవు, తోడి వేడ్కఁకాం
డ్రెల్లను బండువుఁ దగవు లీయఁగఁ, దాఁకి తలంప వీవు, చేఁ
బెల్లుగ రొక్కఁ మీక పిలుపింతురె వారసతుల్ విటావళిన్ ?

సీ. నీ పట్టె తిరుమణి నీ తిరుచూర్ణంబు
గణికకు వెండి బంగారు లౌనె ?
నీ పుట్టగోఁచియు నీ కావి వేష్టువుల్
వారకాంతకుఁ బట్టుచీర లౌనె ?
నీ ముష్టి గూడయు నీ తుల్సి పేరులు
వేశ్యకుఁ బండుగువేఁట లౌనె ?
నీ వేద శాస్త్రముల్ నీ సంధ్య జపములు
*లంజెసానికిఁ బంజుల గము లౌనె?

తే. పెట్ట నోపితివా యెప్పటట్టె యుండు,
పెట్టలేకున్న వేంచేయు పెందలకడ
మొదల •రోయింతులకు నొక్కఁ ముడుపె గాక
నీ సదాచార మేలయ్య దాసరయ్య ? 103

వ. అని మఱియు ననేక ప్రకారంబుల నవ్వటునకుఁ గర్ణ కఠోరం
బుగాఁ బచ్చి దొరల నుచ్చా వచనంబుల భర్జించిన, లజ్జించి
యతండు. 104

---

* లంజకుఁ గమ్మల పంజు లగునె ?
• వెలయాండ్రకును రొక్కఁ ముడుపె

విప్రనారాయణుఁడు తన తులసి తోటకు మరలి వచ్చుట

తే. వేశ్యమాతయునై, వయో వృద్ధ యైన
యది సురాపాన మొనరించె, నిట్టి వేళఁ
గోఁతి కలు ద్రావి యుండఁ, దేల్గుట్ట, భూత
మావహించుట గాదె స్వభావ మరయ? 105

ఉ. *సిద్ధ, మపాత్రురా లిది, నిషిద్ధపు నోటను సి గ్గొకింత లే
కుద్ధత లీలఁ జాలఁ బరు షోచ్చరణంబుల బూతు లాడెడుఁ,
బుద్ధి గణింప ని ల్వెడలి పోవుట కార్యము, పోవ కున్న నీ
వృద్ధ పిశాచి కీవలయు విత్తము, నా కది యెందుఁ గల్గెడిన్?

క. రూక లఁట! కోక లఁట! మజి
యాకులు పోఁక లఁట! గొఱియ లఁట! యవి నాకుఁ
లేకుండుట తథ్యం, బటు
పోకుండుట నీతి గాదు, పోవనె వలయున్. 107

వ. అని నిశ్చయించి,

చ. కరమున ద్రాని •కుండికయుఁ, గంబళ మంసమునందుఁ, [జంకపైఁ
దిరిపపుగూడయున్ గొని, తదీయ నివాసము నిర్గమించె, యె
వ్వరు దనుఁ జూతురో! యనుచు వంక ముసుం గిడి, నమ్ర
వక్రుఁడై
యరిగె నతండు, పంచశరు నల్గుల మూఁటకుఁ దొంటి తోఁటకున్.

వ. ఇట్లు చని, యందొక్క తరు మూలంబున నాసీనుండై, యతఁడు
తన మనంబున, 110

---

* శుద్ధ యపాత్రురాలిది, యశుద్ధపు నోరను

• లట్టువ

విప్రనారాయణుని విరహ యాతన

చ. జనని ధనాశ నిట్లు విరసంబులు *నన్నని వెళ్లఁదోలుటల్
వినదు సుమీ యొకింతయును వీనుల నప్పుడు దేవదేవి, య
వ్వనిత యెటింగెనేనియు నవశ్యముఁ దల్లి నదల్చి నన్నుఁ బి
ల్వను జెలిఁ బంచునో ? మదిఁ గలంకము మానుపఁ దానె
వచ్చునో ? 112

వ. అని మఱియును, 112

క. ఆ రీతిఁ బ్రేమ గల్గిన
నారీ తిలకంబు రాదె నా వెంటనె? లే
దా రీతి, యింక శంబర
వైరాతిఁ దరించునట్టి వల నెయ్యెదియో ? 113

తే. సతికిఁ బతికి సమానమై జరుగ దేని
నిరయమున లేదు వలపంత నిగ్రహంబు,
సతికిఁ బతికి సమానమై జరిగె నేని
స్వర్గమున లేదు వలపంత సౌఖ్య మెన్న. 114

చ. తలఁచిన నిద్రరాదు, [1] చలిదార్కొను మోసలఁ, బేర నెవ్వనిం
బిలిచిన గుండె జల్లుమనుఁ, బేర్చు మనఃపరితాప వేదనల్,
నిలిచినచోట నిల్వ ధృతి నెక్కొన, దక్కట! రంగ రంగ! తా
వలచిన యింతిఁ బాయు [2] వగ వద్దు సుమీ! పగవాని కేనియున్.

ఉ. నున్నని బాహు మూలములు, నూత్న సుధా రస మొల్కుపల్కులున్,
దిన్నని మేనుఁదీవయు, మదించిన సిబ్బెపు గబ్బి గుబ్బలున్
గన్నుల నవ్వు, నెమ్మొగముఁ, గన్నులఁ గట్టినయట్లు నాకు నౌ
చున్నది, నా మతి భ్రమణమో? మరు మాయయొ? కొమ్మనై జమో?

---

* పల్కులు వెల్వరించుటన్,

[1] చెవిఁ దార్కొనఁ గానల పేర, [2] దశ

తే. లాలనముఁ జేసి మన్మథ కేళి నేఁడు
కుసుమ కోమలి యెవ్వానిఁ గూడు నొక్కొ?
యతఁడు తొలు జన్మమునఁ బెరుమాళ్లఁ బైఁడి
పువ్వులను బూజ చేసిన పుణ్యతముఁడు. 117

తే. అతివ వైష్ణవ మత రహస్యములఁ జాలఁ
బరిచయముఁ గన్నయట్టి ప్రపన్నురాలు,
శూద్ర సంపర్కమున కేల చొచ్చు? మరల
నిచ్చటికి నెంత ప్రౌఢైన వచ్చుఁ గాక. 118

మ. తతి * నూఁ గ్లేఁబదు లెప్పుడున్ ధనము చేతం గల్గి వర్తించు పు
ణ్యతపశ్శాలికిఁ గాక, నిర్ధనునకుఁ నా కేల సిద్ధించు నా
సతి సంపర్క, మవక్ర విక్రమ విరాజ ద్రాజ దోర్దండ మం
డిత సామ్రాజ్య వధూటి చేరఁజనునే నిర్భాగ్య దామోదరున్?

క. ధన మూలము జగ మంతయు.
ధనవంతుని గాని వేశ్యతల్లి దరిద్రుఁ
డన కూఁతుఁ జేరనీయదు,
ధన మేడది దాని కొసఁగఁ దరతరమైనన్? 120

సీ. ముసిఁడిమ్రాఁకున సైతమును బండ్లు గల్పించి
చెఱకున కేల సృజింపఁడాయెఁ?
బూతి గడ్డకు సైతమును గంధ మొనరించి
కుందనంబున కేల కూర్పఁడాయెఁ?
బొలము బొళ్లకు సైతమును బూలు గల్పించి
శ్రీగంధమున కేల సేయఁడాయెఁ?
బుట్టక్రోవుల సైతమును దేనెఁ బుట్టించి
గేదంగి కేల గల్గింపఁడాయె?

---

* నూఁ జేఁబదు లీను బుచ్చుకొనఁ జేతఁ గల్గి

తే. ధర నిరక్షర కుక్షుల ధనులఁ జేసి
విద్య గలవారి నేల దుర్విటులఁ జేసె?
బ్రహ్మ నన నేటి? కతని నేర్పరిగ నెంచి
పుడమి వర్ణించు కవులఁ జెప్పెడిది గాక! 121

ఆ. తమకు నేమి త్రవ్వి తలకెత్తి రమరు? లీ
యుర్వి మనుజు లేమి యొసఁగ రైరి?
నింగి వార సతుల నిర్మాతృకలఁ జేసి,
పుడమి మాతృ భూతముల సృజించె. 122

క. నల్లి గల శయ్య నిద్రయుఁ,
జిల్లి గల ఘటంబునందుఁ జేర్చిన నీరుఁ,
దల్లి గల వేశ్యఁ, దగిలిన
పల్లవ సుఖములును బోధి పల్లవ సఖముల్. 123

క. లత కూనలు జవ్వనమున,
వితతంబుగ వార్ధకము ప్రవేశం బైనఁ
శత కంచుకంబు లూడ్చిన
కృతక ఫణుల్, వారసతులు కేవల మరయన్. 124

సీ. ధనము కొప్పెర దండఁ బెను భూత మున్నట్లు,
గంగరేవు మొసలి గాచినట్లు,
రస కూపమున నంటి రాకట్లు గలయట్లు,
మొగిలిపువ్వున ముండ్లు మొలిచినట్లు,
అమృత కుంభము నగ్ని యావరించినయట్లు,
శ్రీగంధమునఁ బాము చేరినట్లు,
తేనెతెట్టెకుఁ జుట్టురా నీఁగ లున్నట్లు,
పట్టెమంచము నల్లి పట్టినట్లు,

తే. అవని వేశ్యల పేరి శ్రేయస్సులకును
దల్లు లనియెడి విష్ణ్వాధిదైవతముల

విధి విచారము లేక యె వ్విధి సృజించె?
వేశ్య రతి సౌఖ్య మెఱుఁగునే వేద జడుఁడు? 125

క. లోలత విటుఁ డైనం దా
నేలా తల్లుల సృజించు నిటు వేశ్యలకున్?
గీ లెఱుఁగక చెఱిచెను విధి.
కూళగు గొడ్రాలు బిడ్డకు ట్టే మెఱుఁగున్. 126

తే. బ్రహ్మచర్యంబునకు నంతరాయ మొదవె.
జలజముఖి మైత్రియును గొనసాగదయ్యె,
వసుధఁ బరికింప నిది సుమీ "వ్రతము చెడ్డ
సుఖము దక్క" దటన్న వచో నిరూఢి. 127

తే. ప్రాగ్భవంబునఁ జేసిన పాతకంబు
నతను సంతాప మను పేర ననుభవింపఁ
జేయుచున్నాఁడు శ్రీరంగశాయి, వగవ
నేల? కర్తవ్యం బౌట మేలు గాదె? 128

ఆ. శతభిషగ్వరుండు, సక లౌషధీ నాథుఁ,
డమృత ధాముఁ, డింది రానుజన్ముఁ,
డట్టి రాజు రాజయక్ష్మచేఁ గృశియించుఁ,
గర్మ మనుభవమునఁ గాక తెగునె? 129

రంగనాథునితో విప్రనారాయణుని మొఱ

మ. నిల దీ యంగము రంగనాథ! వరమే నిన్ వేఁడెదన్, నన్మహీ
సలి లాగ్ని శ్వస నాభ్ర తత్త్వముల నా చంద్రాస్య నెమ్మేనఁ, బొ
య్యలి ఘర్మాంబుల, నింతి నేత్రములఁ, గీరాలాప ప్రాణంబులన్,
జలజాతేక్షణ మేనిలోని బయలన్, సాయుజ్య మొందింపవే!

వ. *అని పలుకు సమయంబున, రమా తనయుండు నయ నోత్పలం
బుల నరుణ చ్ఛాయ మూల్కొల్పి, యిషు కోదండం బెక్కిడి, నాఁ

---

* ఈ సుదీర్ఘ వచనము వ్రాత ప్రతిలోనిది.

సారించి, పంచ బాణంబుల వంకలు చక్కఁనొత్తి, శింజిని మ్రోయించిన యా నినదంబు శత సహస్ర షట్పదంబుల మ్రోఁతలు బెండు పఱప, శరాసనంబు గుణ ధ్వని చేసి, యా విప్ర నారాయణుం గాడ, నలిన భవు జనని పేరం బరగిన బ్రహ్మాస్త్రం బను మొదలి బాణంబుఁ బరగించిన, నారాయణ నామంబు గావునఁ బ్రాణంబులు గొనంజాలక, మూర్ఛిల్లం జేసెఁ. ద దనంతరంబున నింది రానుజన్మ మిత్ర బాణంబు ప్రయోగించి, మిగిలిన మూఁడు బాణంబుల హృదయంబు నాటించి, యంతటఁ బోక కుసుమ శరుండు మరియును స వ్యాపసవ్యంబుల గణుతింపరాని సాయ కంబుల ముంచినఁ, బిదప నతండు కొండొకతడవునకు సేద దేరి దిక్కు లేమికిం జింతించి, పద్మ నాట్య స్థలంబునఁ బక్షి నడుమఁ జొక్కమగు పైరులో నున్న చుక్క జగడంబైన య ద్దివ్యధామంబునం దగు రంగధాము బాహ్యంబున బహు ప్రకారంబులం బ్రార్థింప, భీత చేతస్కుండై మనఃపద్మంబునఁ బ్రార్థించి, యాప దుద్ధరణంబునకు శ్రీహరి చరణ స్మరణంబ శరణంబని నిటల తట ఘటి తాంజలియై యి ట్లనియె :*

ఆ. రంగ! రంగనాథ! రంగేశ! రంగప్ప!
రంగశాయి! యో పురాణ పురుష!
నీ కృపా విభూతి నీ బంటు బంటుల
పాద ధూళి మీఁదఁ బరఁగఁ జేయు. 132

సీ. అక్షీణ కరుణా కటాక్ష వీక్షణ రమా
రక్షి తాపాంగ సారంగ విభుని,
బర్హ్యా హార పశ్యతో హర గరు
ద్రథ సార్వభౌమ తురంగ విభుని,

శయనీభవ త్సహస్ర ఫణా మణి ప్రభా
రాజి రాజ త్తనూ రంగ విభుని,
బహు ముఖ బ్రహ్మాండ భాండ కాండాంత శ్చ
రాచ రావలి బాహ్య రంగ విభుని,

తే. మానసమ్మున దలచెద మన్మథ ప్ర
హార సంతాపి తాభీర చారు భీరు
బృంద సహకేళి ధామ కళిందజా త
రంగ రంగ ద్విభుం డైన రంగనిభుని, 133

వ. అని వేడిన, 134

భక్తుని యార్తి దీర్ప రంగనాథుఁడు
వటు రూపమున వెడలుట

సీ. శరణాగ తావన స్ఫురణా సముల్లస
త్కరుణా కటాక్ష కింకర శుభుండు,
కమలా కుచ ద్వయీ విమ లానులేప కుం
కుమ లాలితాంక వక్షో విభుండు,
ప్రపదా నిశానత త్రిపదాననాధిప
ద్విపదాన వాహితాధిక విభుండు,
శతకోటి రవి విభా తతి కోటి హసిత క్షి
తీకోటి మానవాధిక ప్రభుండు,

తే. శక్తి హీనత వే శ్యానురక్తిఁ బొరలు
భక్తు పరితాప ముడుప నుద్యుక్తుఁ డగుచు
రంగ దాత్మాంఘ్రి నర్తకీ రంగ దంత
రంగ వాంఛా ప్రదాయి, శ్రీ రంగశాయి. 135

సీ. వెడఁద నెన్నుదుటిపై వెదురాకు వెలుపుతో
దిద్ది తీర్చిన పట్టె తిరుమణీయును,
నామంపుఁ బట్టెల నడుమ శుద్ధ సువర్ణ
వర్ణమై తనరు శ్రీచూర్ణ రేఖ,
కంబు కంఠమునఁ బంకరుహాక్ష మణులతో
భాసిల్లు తిరు తుల్సి పూస పేర్లు,
మెఱుఁగారు పొక్కిలి మెలపుతోఁ దాల్చిన
సంవ్యాన మగు నొంటి జన్నిదంబు,

తే. గ్రొత్త పిన్నలి మాఁజిఁ గీలొల్కిపిన్నట్టి
పసపుఁ గౌపీనమును, బచ్చ పట్టు తగటు
నమరఁ జిన్నారి చిఱుత ప్రాయమున మున్ను
జగతి బలి వేఁడినట్టి వేషము ధరించి, 136

క. సార మణి ఖచిత మగు బం
గారపుఁ దన గిన్నె వార కామిని కొసఁగన్
శ్రీరంగ దివ్య ధామ వి
హారుఁడు స్వయ మర్థచోరుఁ డై కొని చనియెన్. 137

ఆశ్వాసాంత పద్య గద్యములు

శా. కల్యా ణైక నిదాన! దానవ జనఘ్న త్రాసవ త్కర్మతా
చ్ఛిల్యర్షీంద్ర వితాన! తానవయుత శ్రీప ద్రజః పోషితా
హల్యా శాప నదీన! దీన జన రక్షా శాహరోద్భూత కౌ
సల్యా గర్భ నిదాన! దానవ హరా! సౌరాన్వయ గ్రామణీ! 138

క. బర్హి తురంగమ! జనక స
మర్హా ధను ర్దళన! యాభియాత్రా వేళా
నిర్హేతుక గౌతమ ముని
గార్హస్థ్యాపాద పాద! కమల వినోదా!. 139

మాలిని. ఉదిత సుఖ తరంగా? యుద్ధ ధీ రాంతరంగా!
పద విమలిత గంగా! భవ్య తేజో యుగంగా!
విదిత కపి తురంగా! విద మాయా కురంగా!
ప్రదర నిధి నిషంగా! భవ్య భావానుషంగా!. 140

గద్యము

ఇది శ్రీమ దాపస్తంబ సూత్ర భారద్వాజగోత్ర పవిత్ర శ్రీరామచంద్ర
కరుణాతరంగిత కవిత్వ వైభవ సారంగు నృసింహమంత్రి
తనూభవ పరిచిత భగవద్భాగవత కైంకర్య విధాన
తమ్మయాభిధాన ప్రణీతం బైన వైజయంతీవిలాసం
బను మహాప్రబంధంబునందుఁ
దృతీయాశ్వాసము.

ఓ

వైజయంతీ విలాసము

చతురాశ్వాసము

[విప్రనారాయణుని శిష్యుఁడ ననుచుఁ గపట వటుఁడు వేశ్యమాతకు బంగరు గిన్నె నొసంగుట - వేశ్యమాత సంతోషాతిశయము - విప్రనారాయణుని దేవదేవి యింటికిఁ దోడితేరఁ గావేరి పయనము - విప్రనారాయణుని ప్రమ దాతిరేకము - దేవదేవి యింటికి విప్రనారాయణుని రాక - దేవదేవి నయగారములు - వృద్ధ వేశ్య ప్రియోక్తులు - విప్రనారాయణునికి వేశ్యల వివిధోపచారములు - శ్రీరంగనాథాలయములోని సువర్ణ పాత్రాపహరణము - బంగారు పాత్రకై తలవరి యన్వేషణము - అగసాలివాఁడు తెల్పిన యాచూకి - దేవదేవి యింట సువర్ణ పాత్రము పట్టువడుట - జియ్యరు సమ్ముఖమున వేశ్యల సాక్ష్యము - విప్రనారాయణుని వాజ్మాలము - వేశ్యమాత యంగలార్పు - ధర్మసభలో న్యాయనిర్ణయము-విద్వత్సభా జనులు విప్రనారాయణునకు దేశబహిష్కరణ శిక్ష విధించుట - శ్రీరంగని సాక్షాత్కారము - విప్రనారాయణ కృత రంగస్తవము - శ్రీరంగనాథుని లీలావినోదము - వైష్ణవోత్తములు విప్రనారాయణునకు బ్రహ్మరథము పట్టుట - విప్రనారాయణుని సన్నుతి - శ్రీరంగనాథుని యనుగ్రహము - దేవదేవికి వైరాగ్య నిష్ఠ కలుగుట - ఆశ్వాసాంత పద్య గద్యములు.]

క. శ్రీ త్రిభువన జీవ : స్తుతి
పాత్రావయవ : ప్రసన్న భావ : విరాజ
ద్గాత్ర పరిచార కాధిక
చిత్రిత ముని చిత్తధామ : శ్రీ రఘురామా !. 1

వ. అవధరింపు మట్లు దేవదేవి గృహంబు ప్రవేశించిన, నతనిం
గనుంగొని యవ్వేశ్యమాత యి ట్లనియె : 2

విప్రనారాయణుని శిష్యుఁడ ననుచుఁ గపట వటుఁడు
వేశ్యమాతకు బంగరు గిన్నె నొసంగుట

ఆ. ఎందునుండి వచ్చి? తెవ్వ రా యనవు? పే
రెద్ది? యిటకు రాఁ బనేమి? యనిన
వేశ్యమాత కనియె *విజన కాలాశ్రయా
కృత వటుండు శాంబరీ వటుండు. 3

ఉ. ఓ యలివేణీ! యి ప్పురినె యుండుదు, ననుఁ్యఁడఁగాను, విప్రనా
రాయణు కూర్మి శిష్యుఁడను, రంగఁ డటందురు పేరు, మీకు నేఁ
డాయన పంపినాఁ డొక యనర్ఘ్య సువస్తువు, కొమ్మ! యందుకో
మ్మా, యని గిన్నె నిచ్చె, వెడమాయల వెల్లికి, లంజె తల్లికిన్. 4

చ. సతతము బ్రహ్మ శర్వ సుర సంయమి ముఖ్యుల నాత్మమాయ మో
హితులుగఁ జేయు సామి, వెల యింతిని మోహితఁ జేయలేక ప్రా
కృత జనునట్ల, తాను దిను గిన్నె నొసంగెను బంటుకోసమై,
మతకరి వేశ్యమాత వెడమాయ లజేయలు విష్ణు మాయకున్. 5

వేశ్యమాత సంతోషాతిశయము

వ. ఇట్లు గిన్నె నొసఁగిన గైకొని, ప్రమోదమాన మానసయై
యతని నంతర్గృహంబునకుఁ దోడ్కొని చని, నూత్న రత్న
కంబ శాస్తరణంబున సుఖాసీనుం గావించి, 6

---

*విలస ద్భుజాబ్జారి దేవటుండు

తే. జాలవల్లికతోడ బాగాలుఁ, దెల్ల
నాకులును, గైరవళ్లు, గంధాక్షతములుఁ,
గప్పురముఁ, బైఁడి చెఱఁగుల *దుప్పటియును
నెదుటఁ బెట్టిన న వ్వటుఁ డిట్టు లనియె: 7

క. ఓ కామిని! విడె మేటికి
మాకుఁ సదా వటువులకును, మహి నిది మీరున్
మా కొసఁగ రాదు, మేముఁ
•గైకొనఁగా రా, ద టనిసఁ గామిని పలికెన్. 8

క. మీ రొల్లకున్న మీ యయ
గారికి నిం డనిన, నతఁడు గణి కాంబికతో
వారికి నిచ్చుట మా కప
చారము, వారలును బ్రహ్మచారులు గారే? 9

వ. అనిన వేశ్యాంబ వటున కి ట్లనియె: 10

క. ఆయన బమ్మాచా రెటు
లాయెను? మాయింటి రాయఁ డై వీడియమున్
జేయఁడొ? యనవుడు, నతనికి
మీ యింటనె యిదియు నిండు మెచ్చది మాకున్, 11

ఉ. మట్టెత వోలె మా పడుచు మార్మసలఁ, జళికింపఁ బూని నీ
వెట్టితనాలు మాన వని వేడ్కఁ నిటూడఁగ, నింటనుండి తాఁ
జిట్టునఁ గోపగించుకొని చెప్పఁడు చేయఁడు లేచిపోయె మీ
వెట్టియగారు, మంచి గురువే దొరికెన్, జదు వెట్లు చెప్పునో? 12

చ. అలుకలు మాని రమ్మనవయా యయగారిఁ, దమమ్మ కింత బు
ల్పులకుఁ బనేమి, తా నలిఁగి పోయిన యప్పటినుండి పిల్లయున్

---

*దుప్పటంబు,

•గైకొన ననుచిత మటన్నఁ గాంత యతనితోన్.

బలుకదు, మమ్ముఁగూడి పెను పండుగ నొల్ల కిదేటి కింటిలోఁ
గలఁత, లటంచుఁ బల్క, నల కైతవ మాణవకుండు దానితోన్.

క. నే రమ్మని నన్ వచ్చునె?
మీరలె పిలువఁ దగుఁ గాక, మీ యల్లునిఁ దో
తేరఁ దగువారిఁ బంపుఁడు,
మీ రెఱుఁగని తగవు గలదె మేదినియందున్? 14

క. నావుడు న వ్వేశ్యాంబిక
యా వటునిం జూచి పిలువ నంపఁగ లే మ
య్యా, వింత యయ్య యేడకుఁ
బోవునొ? తా వెఱుఁగ, మెటకుఁ బోదు మటన్నన్. 15

ఉ. ఏయెడ కేల పోవు నతఁ, డెవ్వరికైన జిక్కువాఁడె, నేఁ
డాయన మీకు నీవఱకు నచ్చిన య ప్పిటు దిద్ది, తా సుఖో
పాయత నున్నవాఁడు, శ్రుతిపాఠము సేయుచుఁ దొంటి తోఁటలో
మా యయగా, రటంచు నల మాయలమారి చనెన్ దటాలునన్.

క. దయ యెటువంటిదొ రంగే
శయనునకును దాసుపై? నిజ శ్రీపాద
ద్వయిఁ ద ద్వేశ్యాగారము
గయకంబెఁ బవిత్రతరముగా నొనరించెన్. 17

తే. అటుల వటుఁ డేగ నంత న క్కుటిల మతులు
పసిఁడి గిన్నియఁ జూచి, యప్పాఱు కేడ
దిట్టి వస్తువు? మనలఁ గన్గట్టు నట్టి
రీతి షలె నున్నయది దీని రీతి యనుచు. 18

క. చెన్నారు పసిఁడి గిన్నియఁ
గన్నారం గనియు నమ్మక పరీక్షార్థం
బ న్నారీమణు లపు డది
సొన్నారిం బిలిచి తెచ్చి చూపించుటయున్, 19

తే. అత(డు నది చూచి దానిపై వితత మైన
శంఖ చక్రాంకముల విలాసంబువలన
దేవ ధన మౌట(దెలిసియు(దెలియనట్లు
గిన్నె బటువైన దిది పదార్వన్నె పసి(డి. 20

క. మీ వెల(ది కూడ(బెట్టిన
రో వెల(జేయించుకొంటిరో? యెవరైనఁ
రోవాటున నిడిరొ విటుల్?
తా వెట్టిదొ? యనిన వేశ్యతల్లి యతనితోఁ. 21

సీ. మా దేవదేవి, సహోదరియును దాను
నిచుళేశు(డగు చోళనృపతి(గాంచి,
*యతనికి గీతాది గతు లెల్ల వినిపించు
నవ్వేళ, నోడ బేహారి యొక(డు
నృపతి కీ గిన్నె కానుక(జేసి పొడగన్న,
సంగీత విద్యా ప్రసంగ వేళ
వచ్చిన దగుట, న వ్వసుమతీ నాథుండు
నుచితజ్ఞు(డై మాకు నొస(గె, ననిన

తే. దాని కపటోక్తులకు నట్ల తప్ప దనుచు
వా(డు మెయికొని, "యే దాత యీ(డు మీకు(
గోరిన పదార్థ?" మని తాను వారి(బొగడె
బాహిరంబున నా పశ్యతోహరుండు, 22

వ. త దనంతరంబ. 23

క. వీడియ మత్తనికి నిడి, యా
నాడింధము ననిచి త జ్జనని సుతతో నో

---

*యతని గీత ప్రబంధావళుల్

చేడియ! యి న్నా శ్చెఱుఁగము
బోడఁడు బంగారు పిట్టపో! పరికింపన్. 24

తే. ఇంత బంగారు గిన్నియ సంతరించు
వాఁడు దీనికి జో డైన పైఁడి పళ్ళె
రంబు, చిట్టిపొటి గిన్నెలు, చెంబు, సంత
రించకుండునొకో యమ్మ! యెంచుకొమ్మ! 25

తే. మండగుడిపేరి నగరాన నుండు నితని
తండ్రి లక్షాధికారి, యాతఁడు గడించి
నట్టి సొమ్ములు గాఁబోలు, నిట్టి వెన్ని
గలవొ? * యన్నియు నొయ్యన వలయుఁ గొనఁగ. 26

వ. అని యతని మగుడఁ బిలువఁ దలఁచి, 27

విప్రనారాయణుని దేవదేవి యింటికిఁ
దోడితెఱఁ గావేరి పయనము

క. సీగఁగిఁ బంపుదమొ? మన
గౌరిఁ బంపుదమొ? యంబికఁ బుత్తమొ! కా
వేరిన్ బంపుదమో? యె
ల్లారిఁ బంపుదమొ? యని తలఁచి వారలలోన్, 28

క. ఆరయ సమయోచిత వా
చా రచన ప్రౌఢి మిగుల సడిసన్నది కా
వేరియ కుంఠెనపని గడి
దేఱినయది పంప వలయు దీనినె యనుచున్. 29

సీ. గమకించు చమరి వాలము లోనఁ గీలించి
యుప్పరంబుగ నోరకొప్పు దిద్ది,

---

* యవి యన్ని రాఁదీయవలయుఁ జుమ్మి

నాభినామంబు నెన్నడుమఁ గస్తురి రేఖ
మోసుగాఁ బాపట మోయఁ దీర్చి,
తాటంక వలయ మధ్యమునఁ జెందొవ పువ్వు
లవతంసకముగాఁగ హత్తుకొల్పి,
మడుఁగుఁ జెంగావి పావడమీఁద వెలి పట్టు
చీర కుచ్చెలు నేల జీఱఁ గట్టి,

తే. మెఱుఁగుఁ దీఁగెయుఁ బెద్ద ముక్కఁబయుఁ బెట్టి,
దండ తాయెతులును సంది దండ లునిచి,
కీలు గాజులు, గౌడసరాలు దొడిగి,
ప్రేమఁ గైనేసి య ద్దాసిఁ బెంపు చేసి, 30

వ. అప్పు డమ్మొదుసలి యి ట్లనియె: 31

తే. ఏ నపుడు కోపగించుక యిల్లు వెడలి
పొ మ్మనిన నల్ల దాసరిబోడ పోయి
తోఁటలో నున్న వాఁ డఁట, బోటి! నీవు
సమ్మతిలఁ బల్కఁ. యతనిఁ దోడ్తె మ్మటన్న. 32

క. అ మ్మాటకు నది యిట్లను
సమ్మతి కా కేమి? పిలుపు సమ్మతి గాదా?
రమ్మని యంపే చాలును,
బమ్మఁడు నా వెంటఁ బెద్ద పరుగున వచ్చున్. 33

క. వలపు గల యంటుకానికిఁ
బిలుపే దేవేంద్రపదవి, ప్రియురాలు దనుఁ
బిలిచె ననువార్త విన్నను
నిలిచినచో నిలువ నేర్చునే నిముసంబున్? 34

వ. అది యెంత పని? యిప్పుడే పోయి తోడి తెత్తు నని చని, య
వ్విప్రనారాయణుం గనుంగొని యి ట్లనియె; 35

తే. డొంగవలె వచ్చి యిచ్చట డొంగినా వ
దేమయా! బావగారు! పెద్దామె కోప
గించినందులకా? బళా! మంచివాఁడ,
వే మ నందును ముసలా పె యే వివేకి? 36

ఆ. అప్పు డిల్లు వెడలి యటు వీథికై నీవు
పోవ, దేవదేవి పొగిలి, మిగులఁ
దల్లిఁ గోపగించి, మళ్ళఁ బిల్వ మటంచు
నంపె నన్ను, నీవు నంతలోన, 37

ఉ. ఎక్కడఁ బోయితో? యెఱుఁగ కేనును వెంటనె వచ్చి, యప్పు డే
దిక్కున నిన్నుఁ గానక, మదిన్ వెఱ గందుచు, దేవుఁడాన నీ
బిక్కర మెత్తు న య్యఱవ పిళ్ళల వాడల నింతసేపు నీ
యిక్కువ లన్నియున్ వెదకి, యే నిట వచ్చితి లేచిరావయా! 38

విప్రనారాయణుని ప్రమదాతిరేకము

వ. అనిన నతం డి ట్లనియె: 39

క. రమ్మనెనా? మఱి యే మనెఁ
బిమ్మట నీ యక్క? నీకుఁ బెరుమా ళ్లానే,
యమ్మ నదల్చెనె? యా బిడ
సమ్మతినే వచ్చినావొ? సత్యమె? చెపుమా! 40

క. మీ యక్క పిలువు మనెనో?
మీ యమ్మయుఁ బిలువు మనెనొ? మృష లాడితివా?
మీ యక్క తోడు నీకుఁ,
మీ యమ్మకుఁ దప్పుదువు సుమీ కావేరీ! 41

క. అని మఱియు మఱియు న ట్లడి
గిన మాటలె యడుగుఁ, బ్రియసఖీ వార్తల, నూ

తనతం బునరుక్తముగా
విను, నది కాముకుల మదికి వేడుక గాదే! 42

క. మధురములు సతుల పాటలు,
మధురంబులు సతుల ముద్దు మాటలు మిగులన్,
మధురము తా వలచిన చెలి,
*మధురములు తదీయ దూతి మాటలు మటియున్. 43

వ. ఇ ట్లిధంబున శపథ పూర్వకంబుగాఁ దన్ను నడిగిన న వ్వాడు గునకు వినయ సంభమంబున గంభీర వా గ్విజృంభణంబుగా నా శంభళి యి ట్లనియె: 44

క. మా యక్క పిలువు మనియెను,
మా యమ్మయుఁ బిలువు మనెను, మా యయ తోడే,
మా యంబికమ్మ యానే,
•వే యిఁకఁ బదవయ్య! యేల వేదనఁ బొరలన్? 45

వ. నావుడు నతండు తన మనంబున. 46

దేవదేవి యిఁటికి విప్రనారాయణుని రాక

క. ర మ్మనక పోదు, తాత్ప
ర్య మ్మధికము దేవదేవి, కది సహజంబే,
య మ్ములి బేరజ మ్మది
ర మ్మనె నను మాట నమ్మరా దెప్పటికిన్. 47

ఆ. ములిదాని మాట వెస నమ్మి పోరాదు,
పోవ కుండ రాదు దేవదేవి
ర మ్మనంగ, దీని కెమ్మెయి నుండుఁ గా
ర్య మ్మటంచు సంశయమ్ము నొంది, 48

---

* యధరంబు, తదీయ దూతి కాలాపంబుల్.

• లే యిఁక బద దోస మాన లేదను చాలున్

తే. దైవ యత్నమ్ము లేక చెందవు శుభాశు
భములు, దైవంబుఁ బరిహరింపంగ రాదు,
కానఁ బ్రారబ్ధ కర్మంబు, దీని కేమి,
కొంచ కైనట్టు గాని మ్మటంచుఁ జనియె. 49

వ. ఇట్లు చనుదెంచిన యతనిం గనుంగొని, దేవదేవి యి ట్లనియె:

దేవదేవి నయగారములు

ఉ. * ఆయె మఱేమి, మంచి గురు వౌ నయగారవె, యట్లు పోదురా?
మాయలవానికిఁ బలపు మాయ మటన్నది నిక్క మయ్యె, ము
న్నాయమ యే మటన్న నగవై వినుచుందురు గాని, పాటిగాఁ
జేయరు శాంతి దాల్చు గుణశీలురు, మీ రలుగంగఁ జెల్లునే? 51

క. నా పేరఁ బెట్టి నిన్నును,
నీ పేరం బెట్టి నన్ను నిష్ఠురములు వా
చా పరుషము లాడిన నే
లోపలి లాహిరి జనంబులోఁ జరియింతున్. 52

క. మొదలె సివవెట్టి, యటుపయి
ముది, మది వెసఁ దప్పి కోపమున నాడిన నీ
వది యెఱుక చేసికొని యలు
గుదువా? నేఁ గాక యామె గుఱుతా నీకున్? 53

వ. అని యిట్లు దేవదేవి యూరడించినఁ దదీయాంబ చనుదెంచి
యి ట్లనియె: 54

వృద్ధ వేశ్య ప్రియోక్తులు

ఆ. నవ్వు చేసికొంద్రు, నా మాట కలుగరు
వృద్ధటంచుఁ బెద్ద పెద్ద దొరలు,

---

* ఆయమకేమి, మంచి గుటియై నయగారవె!

దేవరట్ల మీరు, శ్రీవైష్ణవులు, మా [1]య
వజ్ఞ మాట లెగ్గ పట్టఁ దగునె? 55

న. అని యి వ్విధంబున [2]న వ్వృద్ధపిశాచి యతి శాంతురా లై
సాంత్వన వచనంబులు పలుకం గనుంగొని, యతం డంతరంగం
బున నది యంతయు దేవదేవికిఁ దనయం దనురక్తి గలుగుట
నెఱింగి, పుత్రిక నతిక్రమింపలేక ప్రియోక్తు లాడుటగా భావించు
కొనియె, నదియునుం గాక, 56

క. కేవల పైత్య భ్రాంతుఁడు
భూ వలయము దిరుగు నన్న పోలిక, వఱుఁ డై
తా వలచినట్టి
స్త్రీ వలచినయట్టు లుండుఁ జిత్తములోనన్. 57

వ. అనంతరంబ, 58

విప్రనారాయణునికి వేశ్యల వివిధోపచారములు

తే. విట శిఖామణి యైన య వ్వటు శిఖామ
ణికిని సంపెఁగ మానియ నెలఁత శిరసు
నంపెఁ, [3]గేల్దోయి తాళంబు లతిశయిల్ల
బోడితలమీఁదఁ దాండవం బాడుచుండ. 59

తే. అ వ్విధంబున శిర సంటి, యంగ మర్ద
నంబుఁ గావించి, మాష చూర్ణంబుఁ బ్రోమి,
మజ్జనం బార్చి, చెంగావి మడుఁగు లిచ్చి,
[4]నామములు పెట్టుకొనఁ జేసి, ప్రేమ నతని, 60

తే. గంధ కర్పూర కస్తూరికా విలేప
నాదుల నలంకృతుని జేసి. యవలఁ దాను

---

[1] యపాస్తు మాట [2] నవ్వాక్షేయణీ [3] గేల్దమ్మి సూళాది తాళములను [4] నామ తీర్థంబు దీర్చు ననంతరంబ

శిరసు మజ్జన మాడి, నల్వురుస వన్నెఁ
దీర్చుకొని త, న్మనోవాంఛఁ దీర్చె నతివ. 61

శ్రీ రంగనాథాలయములోని సువర్ణపాత్రాపహరణము

మ. అట రంగేశ్వరు నర్చకుల్ నియత మౌ నద్దేవు మధ్యాహ్న మ
ప్పటి నైవేద్యము వేళ దేవళములో *బంగారపుంగిన్నె నె
ప్పటిచోఁ గానక, చంచలాత్మలయి లోఁబల్మందసం బాదిగాఁ
దట సంస్థానము లెల్లఁ జూచి యటుపైఁ ద ద్పాత్ర లేకుండినన్.

తే. వారలును దేవళపు టధికారి యైన
జియ్యగారికి విన్నవించిన, నతండు
నదరిపడి లేచి, మటియును వెదకవలయు
ప ట్టరసి, యెందుఁ గానక పరితపించి, 63

క, గిన్నె యిటు మున్ను దేవర
సన్నిధి నేఁ గంటి, వింత! జను లీ లోనే
కన్నపు దొంగలు వచ్చిరె?
మిన్నక యీ లోని వారె మ్రింగి రటంచున్, 64

క. బడిపనులవారి, గొల్లల,
గుడినంబుల, జంగవరుసఁ గొని, చే కొలఁదిఁ
బడిమారుఁ ద్రిదండంబున
నెడమఁ గుడిఁ నారసింహ మెత్తిన రీతిన్, 65

తే. ఇట్లు కోలాహలంబుగాఁ బెట్లఁ బెట్టి
వీఁక నందఱ నచట చెయ్యాఁక చేసి
ముమ్మర మ్మైన యారివేరమ్ము మదికిఁ
బుట్టి యతఁ డేగెఁ దలవరి కొట్టమునకు. 66

---

*బంగారపుం గోర

బంగారు పాత్రకై తలవరి యన్వేషణము

సీ. కొనముక్కపై నుండి కనుబొమ్మలకు వెళ్ల
నాభినామంబు సన్నముగఁ దీర్చి,
చెవి చెంత కొరగ వేసిన కోర సిగయందుఁ
దెల్ల చెంగుల బట్ట వెళ్లఁ గట్టి,
యనుకువేళ్లను గంధమును నాభినుండి మూఁ
పులదాఁక బంగారుపూఁత బూసి,
చెఱఁగుదిక్కునఁ దోఁక చెఱఁగు తూలఁగ నీలి
కాసెచే హనుమంతకాసె వేసి,

తే. తొడవుఁగత్తులు, గుదెలును, గడల, నొంటి
పోఁక, వీడెము లమర మై తేకరముల
నొంటరులు గొల్వఁ దలవరి మండపమున
నధివసించిన దండనాయకుని గాంచి, 67

వ, తీర్థ ప్రసాదంబు లిచ్చిన, నతండు ప్రత్యుత్థానంబు చేసి, యందు
కొని, వేంచేసిన ప్రయోజనం బేమిఁ యని యడిగిన. నతం
డి టనియె : 68

తే. అవసరము లెల్ల ముగియ ననంతరమున
రాత్రి పవళింపువేళ శ్రీరంగశాయి
యానవా లారగించు పదాఱు వన్నె
బంగరపు గిన్నె పోయె నీ పట్టపగలు. 69

క. ఆసన్నత స్వామికి నిజ
దాసుఁడ వైనట్టి నీవు తలవరిపని యా
జ్ఞాసిద్ధిఁ జేయఁ, గోవెల
లోఁ బొమ్మటు లైన నిన్ను లోకులు నగరే? 70

ఉ. పోనెడలేదు, గిన్నెఁ గొనిపోయిన ద్రుచ్చులు నూరువెళ్ళకీ
లోనె యడంగి యుండ్రు, పురిలో వెదకింపుము చీఁకటిం బర

స్థా..... .....క సన్నిధి మా కపరాహ్ణ కాల సే
వా నియమం బటన్న(దగువారల(బంపి యతండు చయ్యనన్.

తే. ఊర(గల్గిన యగసాలివారి నెల్ల
నింటియొద్దకు నొండొరు నెఱు(గ కుండ
రేయి(బిలిపించి, శ్రీరంగశాయి గిన్నె(
దస్క-రు(డు దార్చినట్టి విధంబు(జెప్పి. 72

క. కంచును రాగియు వెండియు(
గాంచనమును మౌక్తికాదికము లగు మణులుక్త
బంచాణమువా రిండ్లకు(
గొంచక కొనివత్తు రమ్ముకొనుటకు(జోరుల్. 73

క. అట్టియది మాకు నెవ్వ(డు
నెట్టన నెఱి(గించు, నాతనికి నిచ్చెద నే(
గట్టిన యా దుప్పటి, నే
నెట్టియెడం బ్రచుర మతని నెన్న(డు(జేయన్. 74

వ. ఇట్లు పట్టణంబునం గల లోహ కారకుల కెల్ల(బ్రత్యేకంబుగా
రహస్యంబునం జెప్ప నట్టియెడ, 75

అగసాలెవా(డు చెప్పిన యాచూకి

తే. అందు వేశ్యా గృహంబున హైమ పాత్ర(
గన్న యగసాలిబత్తు(డా గిన్నె సుద్ది
నేకతంబున(దలవరి కెఱుక చేసి
చనియె నుడుగర మెచ్చు(గైకొని ముదమున. 76

వ. దానికి(బ్రమోదమాన మానసుండై తలవరియు న మ్మఱునా(
డరుణోదయంబున, 77

సీ. చల దయఃపత్రికోజ్జ్వల దండ కాండముల్
ఘలుఘల్లు మనుచు ముంగల(జెలంగ,

నునుపార జికిలి చేసిన విచ్చుకత్తులు
తపన దీప్తులఁ దళత్తళ యనంగ,
హనుమ దాకృతులు వ్రాసిన కంచుటరిగలు
జాళించు రవళి ఫెళాలు మనఁగ,
నదరుఁ గ్రోవుల మ్రోఁత కదరి న ల్దిక్కులఁ
నా ర్తరావముల వాయసము లరుగ,
తే. ముందటను గంచుకొమ్మ మి న్నంది మొరయ,
జార చోరుల గుండియల్ జ ల్లనంగ,
వెడలి కోలాహలంబుగా వేశవాటిఁ
జేరి య ప్పట్టణము తలవారి గాంచె, 78

వ. అందు, 79

దేవదేవి యింట సువర్ణపాత్రము పట్టువడుట

సీ. ఎఱమట్టి పూఁతచే మెఱుఁ గారు గోడలఁ
బైఁ క్రింద సున్నపుఁ బట్టియలును,
ద్వారబంధమున సిందూరంపు బొట్లును,
గడపపైఁ బసపు నక్షతల చాలు,
భాగమునఁ గ్రొన్నెత్తురు జిట్టలు,
చూరుల మాంసంపుఁ దోరణములు,
తీనెపై నంబికా దేవి పాత్రంబులఁ
బూజచేసిన మద్య పూర్ణ ఘటము,
తే. గలిగి ఘనసార కస్తూరికా సుగంధి
గంధ పుష్పాక్ష తార్చన బంధు రాభి
నవ కలశ భాసి గృహదేవ భవన సూచి
తేందిరం బైన యా వేశ్య మందిరంబు, 80

వ. కని, తదీయ బహిర్ద్వార ప్రదేశంబునఁ దాను నిలిచి పరివార జన నివహంబునం ద ద్గృహంబు శోధింపం దగువారిఁ బనిచినం జని వారును, 81

క. అందులఁ దగిన గృహంబుల
కందువ లన్నియును వెదకఁగా నొకచోటన్
జందనపు మందసంబునఁ
గుందనపుం గిన్నె గాంచి, కొని చని దానిన్. 82

క. తలవరి యెదుటం బెట్టిన
నల వేశ్యఁ, దదీయ మాత, న గ్గిన్నియ జి
య్యల కడకుఁ గొని చనఁగా
లలనామణి తల్లి వారలకు ని ట్లనియెఁ: 83

క. *ఇటు లేము నెఱుఁగ మేమియు
విటుఁ డొక్కఁడు గిన్నె మాకు వేడుకతోఁ దా
నిటఁ దెచ్చి యిచ్చి యింటను
విటుఁ డై యున్నాఁడు, తగ వివేకించ వయా! 84

వ. అన విని య త్తలవరి యతనిం దోడితెం డని నిజ భృత్యులం
బనిచినం జని, వారలు తదీయ శయనాగారంబున నున్న య
వ్వీ'పనారాయణుం గనుంగొని, 85

క. దండము దండ, మి దెవ్వరు
తొండరడిప్పొడులు! గిన్నె దొంగిలినారో?
రం డిట, వేంచేయుం డిదె,
దండ మిడఁ వచ్చినాఁడు, తలవరి మీకున్, 86

క. అని బహు విధముల సోల్లుం
తనముల నాడుచును దొంగనాసామీ! గొ

---

*క. ఈ పాపము మే మెఱుఁగము
మా పవలీ గిన్నె, నిన్న మా కంపినవాఁ
డా పట్టెల దాసరి,డా
లోపల నున్నాఁడుగా, పిలుం డా సామిన్.

బ్బున వేంచేయుం డనుచును
జని యతనిఁ జియ్యగారి సమ్మ్ఖమునకుఁ, 87

వ. తోడ్కొని చని, యత్తలవరి వారల నక్కునక పాత్రంబుతో జియ్యల కొప్పించిన, నతండు వేశ్యం గనుంగొని, యగ్గిన్నియ మీకు నేక్రియం జేరె నెఱింగింపు మనిన, న ద్విప్రనారాయణునిం జూపి యది యిట్లనియె: 88

జియ్యరు సమ్మ్ఖమున వేశ్యల సాక్ష్యము

సీ. ఈ దాసరయ్య తా నేఁడాదినుండీ మా
దేవదేవికి విటుఁ డై వసించుఁ,
దోఁటలో బికిర మెత్తుచుఁ బ్రసాపడుచున్న
వాని నింటికిఁ దెచ్చె వలపుచేత,
*నెదురు పెట్టును గాని యెఱుఁగ మీతనివంకఁ
బడెడు బియ్యము స్వయంపాకమునకు,
నెన్నఁడు విడె మైన 'నెఱుఁగ మీతనివంక
నే నిన్నఁ గోపించి యిల్లు వెడలి

తే. పొమ్మనినఁ బోయి, యొక చిన్న బమ్మచారి
చేత గిన్నియఁ బుత్తెంచె, నాతఁ డితని
శిష్యుఁ డనియెఁ, బరామరిసించుఁ డనిన
ద్విప్రనారాయణుఁడు సభా వితతి కనియె: 89

ద్విప్రనారాయణుని వాజ్మ్మూలము

క. నా కెక్కడి శిష్యుఁడు? నే
నేకాకినీ, లెస్స తెలియుఁ, డిది నిజ మైనఁ
శ్రీకాంతుని గిన్నియ నే
నీ కాంతకుఁ దెచ్చి యిచ్చు టిదియును నిజమే. 90

---

*కూతుదూల పిరాటియై తా నెదురుపెట్టుఁ

క. ఈ మాటే గుటీ సేయుఁడి
యే మాటలకున్ బనేమి యిఁక నావుడు న
జ్జామాత మాటలకు వే
శ్యామాత సరోషచిత్తయై యి ట్లనియెన్. 91

వేశ్యామాత యంగలార్పు

తే, రంగఁ డని పేరు సైత మెఱుంగఁ జెప్పి
య వ్వడుగు, శిష్యుఁడను నే నటంచు వచ్చె,
నతనిఁ గడు గట్టిచేసెను, ననువుదొంగ
కేది గుటీ? కలతో నిజ మెటు దోఁచు? 92

క. తనవంటి పిల్లసికయే,
తనకుం బలెఁ దులసిపేర్లు, తనవలెనే చాఁ
దిన తిరునామము, తూ పీ
తనివంటి దొకింత నలు పతం డరయంగఁ. 93

చ. వడి నదలించినం బడుచువాఁడు భయంపడి యేడఁ జెప్పునో
తొడిఁబడ నంచు, వాని నిటఁ దోడ్కొని తేరక, తానె వచ్చియా
గడుసరి దొంగ మ మ్మొడియఁ గాపెడు శిష్యుఁడు లేఁడటంచు,
[ముఁ
*గుడికడ దుష్టము ల్పలుక కొండొక శోధన దీని కెమ్మెయిఁ. 94

చ. తెఱవల మే మెఱుంగుదుమె? 'తెల్లని వెల్లను బాలటందు' మి.
ట్లరయక వేడ్కఁకాఁ డగుచు నక్కట! యీ కొఱగామిచే మముం,
జెఱుప నుపాయ మెంచి యిలు చేర్చెను దేవర సొమ్ముఁ దెచ్చి,
[యీ
యఱవ కువాళి, యింత యురి యౌ నని కానక మోసపోయితిఁ.

---

*గుడికడ దిష్ట దిబ్బెమున

ధర్మ సభలో న్యాయ నిర్ణయము

క. అని యిట్లు •దేవదేవీ
జననీ వాక్యములు విప్రసత్తముఁ డపు డా
డిన మాటలు విని, విద్వ
జ్జనముల న జ్జియ్య ధర్మసభఁ గూర్పించెఁ. 96

వ. ఇట్లు గూడిన విద్వత్సభా జనులు గొందఱు విప్రనారాయణుం
గనుంగొని, 97

చ. వటుఁడ వౌ! యగ్రజన్ముఁడ వౌ! వైష్ణవుఁ డట్టి! యతండు
[గ్రమ్మఱన్
విటుఁడ వౌ! దేవతా ధనము వేశ్యకు ద్రుచ్చిలి యిచ్చినాఁడ వౌ!
యిటువలె నౌనె భ్రష్టుఁడు? హరీ! జగదీశ్వర! రంగ రంగ! యీ
కుటిలునిచేత వైష్ణవులకున్ దలవంపులు వచ్చె దిక్కులన్. 98

మ. అభియాతు ల్కొ దలీ మతంబునకు మాయావాదు, లాత్మీయ దు
ర్వ్యభిచారం బది మేరువం తయిన మాయన్ మిథ్య లేదం ద్రు, పె
ల్లభియోగింపుదు రన్య దుష్కృత్తము గోరంతైనఁ గొండంతగాఁ,
ద్రబుధుల్ హాస్యరస ప్రియుల్ మనల నీ పా పైన మన్నింతురే? 99

వ. అని యిట్లు హరిదాసు లయిన శ్రీవైష్ణవ జనంబులు మనంబుల
ఘనం బగు ఖేదంబు లొందుచుండ, నవ్వల నితర మతంబులవా
రతని నుద్దేశించి, 100

ఉ. చోరుఁ డనంగ రా దొరుల సొమ్ములు ద్రుచ్చిలినం ద్రుపన్ననిఁ,
జారుఁ డనంగ రాదు పెలుచం బరకాంతలఁ గూడినఁ, దురా
చారుఁ డనంగ రాదు ననిశంబును వేశ్యలతో రమించినఁ,
బోరన మీర లీతనికిఁ బూనుఁడు ద్రహ్మరథంబు వైష్ణవుల్! 101

వ. అని సోల్లుంఠనము లాడుచుండి రా సమయంబున జియ్యరు
సభాసదుల కి ట్లనియె: 102

• దేవదేవి జ. నని వాక్యమ్ములును, విప్రనారాయణుఁ డా ;

తే. పరగ దేవర సొమ్మ్ము దేవరకుఁ జేరె,
దొంగ యెటు వోవ నేమి యనంగఁ జెల్ల,
దరసి శిక్షింప కుండిన నాత్మ పదిల
పడదు, గావున ముచ్చు నేర్పఱుపవలయు. 103

విద్వ త్సభా జనులు విప్రనారాయణునకు దేశ బహిష్కరణ శిక్ష విధించుట

వ. అని మఱియు వేశ్యాంబ పలుకులును, విప్రనారాయణు వాక్యం బులును సభాంతరంబున సవిస్తారంబుగా వారలకుం దెలిపి ధర్మంబు లెట్లుండు ననిన, వారలు దమలోన, 104

తే. పెట్ట లే దని తర్కించు నట్టి విటుని
వేశ్య లూరక పిల్తురే విత్త మీక?
హేమ పాత్రిక(జూచి కా, కితని పట్టె
నామములు చూచి పిలిపించినారె మరల? 105

క, ఏడాదిఁగట్టి వేడుక
కాఁడె యిత(డింట నుండె(గాని, యితరు(డే
వాఁడుఁ గా లేఁడని యీ పూఁ
బోఁడి యనియె, నిత(డు నట్ల పొందుగ(జెప్పెఁ. 106

క. ఈ యర్థంబున గిన్నియ
నీయన యీవలయు(గాని, యితరులకు వృథా
రో యిడ(బ నేమి? యదవద
నేయక యిది ధర్మ మని వచింపుఁడు పెద్దల్! 107

తే, ఎవ్వరేనియుఁ గొనిపోయి యీక, గిన్నె
నడిచి పోవదు వారింటికడకుఁ దానె,
యెరులు గొనిపోయి యెసఁగఁ బ్రయోజనంబు
గలుగ, దటుగాన నీత(డీవలయు దీని. 108

ఉ. కొంచక రేయునుం బవలుఁ గోవెల కీతఁడు పువ్వుదండ ల
ర్పించు నెపంబునం, బరిచరింపుచు నుండినటుండి యెయ్య నే
పంచను బొంచి, యర్చకులు వద్దఁ దొలంగిన సందుఁజూచి, లం
కించఁగ నోపు నీ పసిఁడి గిన్నియ, సంశయ మేల దీనికిన్ ?

వ. అని నిశ్చయించి, య వ్విప్రనారాయణునందుఁ జోరత్వం బాపా
దించి, సభాసదు లందఱు నేకత్వంబున న త్తెఱంగు జియ్య
కెఱింగించిన విని, యతండు దీనికిం దగు శా స్తి యెట్లుండు?
ననిన వార లి ట్లనిరి: 110

ఆ. *ధనముఁ గొనుట యొండెఁ, తల గొఱుగుట యొండె,
నాలయంబు వెడల నడచు టొండెఁ,
గాని చంపఁ దగిన కార్యంబుఁ జేసినఁ
జంపఁ దగదు విప్ర జాతిఁ బతికి. 111

క. •అని విజ్ఞానేశ్వరుని వ
చన మున్నది గాన నట్టి శా స్తి యొకటి యీ
యన కొనరింపం దగు న
య్యనువునఁ జేయించి పంప నగు నొం డెడకున్. 112

ఆ. ధనము నెరయ లేదు, తల మున్నె గొఱిగించు
కొన్నవాఁడు, గాన నన్ని తలఁపు

---

*ఆ. కాంచనంబు గొనుట, కడు ముండిఁ జేయుట,
తొడరి సీమ వెడల నడచుటయును
గాని, చంపఁదగిన కర్మ్మల నైనను
జంపఁ దగదు విప్ర జనుల నృపతి.

•క. అని మును విజ్ఞానేశ్వర
మనియెడి స్మృతి వచన మున్న దటుగావున శా
స్తిని నొకటి సేయఁదగు, ని
య్యనువునఁ జేయించి విడువ నగు నిందులకున్.

లుడిగి, సీమ వెడల నడచుచె శాస్త్రో క్త
శిక్ష యితని, కట్ల సేయుఁ డనుచు. 113

శా. ఈ మాడ్కిఁ గుడి జియ్యతోడ సభవా రేకోక్తిగా నాడఁగా
నా మాటల్ వినుచుఁ వినమ్ర వదనుండై విప్రనారాయణుం
డీ మే నేటికిఁ దొంగ నై చనిన న న్నెవ్వారు ••మన్నింతుఁ రీ
సీమఁ శుద్ధుఁడ నౌదు, దేహము విసర్జింతున్ హరి ప్రీతిగఁ.

వ. అని యిట్లు తను త్యాగంబునకుఁ గృత నిశ్చయుం డై, 115

సీ. అరియు, శీతాంశు సోదరియును, హరియును,
వాలు, నిల్లాలుఁ, దొల్చూలు నగుచు,
హరుఁడు, నండజ కులేశ్వరుఁడు, సాగరుఁడును,
దేహంబు, వాహంబు, గేహ మగుచు,
నరుఁడుఁ, గంస క్షమావరుఁడుఁ, బంచ శరుండు
మిత్రుండు, శత్రుండు. పుత్రుఁ డగుచు,
హేమంబు, శిఖి పించ దామంబు, నామంబుఁ.
బొంబట్టుఁ, దలచుట్టు, బొట్టు నగుచుఁ,

తే. గౌస్తుభ మణీ వరంబు, గంగా ఝురంబుఁ
గెంపుఁ బదకంబుఁ, బద కంబు సొంపు నగుచు,
వెలయు నే దేవుఁ, డా దేవు, నిలిపె నాత్మ
రంగనాథుఁ, ద్రిలో కాంతరంగ నాథు. 116

వ. ఆ సమయంబున, 117

శ్రీరంగని సాక్షాత్కారము

సీ. నిక టాక్ష శశి భాను లొకట సహస్ర మై
కరముల శంఖ చక్రములు మెఱయ,

•• రమ్మందు రే సీమన్?

శ్రీ కాంత, వక్షస్థలీ కౌస్తుభంబున
బంగారు ప్రతిమ నాఁ బ్రతిఫలింప,
ఛత్రాయమాణ శేష ఫణామణి ప్రభల్
దిననాథ దీపులఁ బొనుగుపఱుప.
వాహీభవత్ ఖగేశ్వర కర ప్రవ దంఘ్రి
సరి దంబులకు సురల్ శిరసు లొగ్గ,
తే. వాస వానల యమ దైత్య వరుణ వాయు
వై శ్రవణ శర్వ గీర్వాణ వరులు గొలువఁ
గరుణఁ బ్రత్యక్ష మయ్యె భక్త ప్ర జాంత
రంగ వాంఛా ప్రదాయి శ్రీరంగశాయి. 118

సీ. రభటిల్లు దివ్య దుందుభి నినాదంబులు
గంభీర గర్జా విజృంభణముగ,
నటియించు నప్సరఃకుటిలాల కావళీ
ప్రచుర విద్యుల్లతా నిచయముగను,
ప్రసరించు దేవతా విసర రత్న విభూష
లమరేంద్ర చాప విభ్రమములుగను,
వడి రాలు పూఁదేనె జడివాన సోనలు
ధారాళ ధారాంబు పూరముగను,
తే. విప్రనారాయ ణాత్మ భూమి ప్రవృద్ధ
వేదనా గ్రీష్మ సంతాప నోదనముగ
*మెలఁగు నంబరచరు లను మేఘ తతులు
గురిసె నప్పుడు మందార కుసుమ వృష్టి, 119

వ, అంత న వ్విప్రనారాయణుం డాదినారాయణు దివ్య మంగళ విగ్రహంబు లోచ నానందంబుగా సందర్శించి, రోమాంచ కంచుకిత సర్వాంగుం డై, సాష్టాంగ దండ ప్రణామం బాచ రించి, కేలుదోయి ఫాల భాగంబునం గీలించి, 120

---

*నంబరేచర హ స్త మేఘంబు లపుడు
గురిసె బృందార మందార

విప్రనారాయణ కృత రంగ స్తవము

సీ. సతత లోక త్రయీ శరణాయ శరణాయ
పావనాయ సురాధి పావనాయ
హరిదశ్వ రజనీక్ష దక్షాయ దక్షాయ
శంకరాయ నిజార్ధ శంకరాయ
సనకాది హృదయ రంజనకాయ జనకాయ
నాయకాయ గిరీశ నాయకాయ
హేలా శయన కాశనేశాయ నేశాయ
కారణాయ నతౌఘ కారణాయ

తే. దేవ! రంగేశ! తే నమస్తే నమోఽస్తు
దేవ! మాం పాహి పాహి త్వ మేవ శరణ
మన్య దైవం వినా త్వా మహం న వేద్మి
సర్వసాక్షీ భవా్ఞ సమ స్తం త్వ మేవ. 121

క. కుధర ధనుర్ధర ముఖ్య వి
బుధ రాజ స్తుత్య! మిమ్మ్ర బొగడ నవిద్యా
త్మ్రధరుండ, ననర్హ్రడ, నే .
నధర స్పందన నొనర్ప నఖిలాధీశా! 122

క. నాపయిని దేవతా వి
త్తాపహరణ నింద ప్రాప్త మైనది, దీనిఁ
బాపి, విమలాత్మ్ర జేయు ద
యాపర! లక్ష్మీశ! త్రిభువ నైక నివేశా! 123

వ. అనిన న ద్దేవుండు కోవెల పారుపత్తెంబున నధికారి యైన
జియ్యరున కి ట్లనియె : 124

శ్రీరంగనాథుని లీలా వినోదము

క. లీలా వినోదమునకై
యీ లాగున నేన వీరి నిరువురి రతిరా
జ్యేలిం గూర్చితి, మ ద్వన
మాలిక యితఁ, డప్సరఃప్రమద యీ సతియుఁ. 125

క. రో వెలకు నేనె యిచ్చితి
నీ వెలఁదికి గిన్నె, వేశ్య కిచ్చిన యది గై
కోవచ్చునె మరలఁగఁ నా
యీవికిఁ దిరు గెందుఁ గలదెఁ యిం డది మరలఁ. 126

వ. అని యాన తిచ్చి, సకల జనులు గనుంగొన న య్యాదినారాయ
ణుండు విప్రనారాయణు శరీరంబునఁ బ్రవేశించె, నందుల
కాశ్చర్య ధుర్య లై యఖిల జనంబు లతని కత్యంత భయ భక్తి
వినయ సంభ్రమంబులం బునఃపున రభివందనంబు లాచరించి
రంత, 127

వైష్ణవోత్తములు విప్రనారాయణునకు బ్రహ్మరథము పట్టుట

తే. బ్రహ్మసభ యెల్ల భక్తి న ప్పరమ వైష్ణ
వోత్తముని బ్రహ్మరథమున నునిచి, పట్ట
ణమున కేఁతెంచి రధిక సంభ్రమము మీఱ
జియ్య ముందటి కొమ్మునఁ జేరి మోవ, 128

తే. ఇ వ్విధంబునఁ బట్టణం బేఁగి, రంగ
ధాము సన్నిధి కరిగి, యతండు దండ
వ త్ప్రణామంబు లిడి, "తిరువాయ్ మొళి" ప్ర
బంధ సూక్తుల వినుత లర్పణ మొనర్చి, 129

విప్రనారాయణుని సన్నుతి

శా, ఆరూఢాత్మ వయో మదాంధతను శంకాతంకముల్ లేక, స్వే
చ్ఛా రీతిఁ గడు నే నొనర్చిన యనాచారంబు లోఁగొంటి, నీ
కారుణ్యంబున కేది మేర? యని వక్కాణింతు సర్వేశ! యో
శ్రీరంగేశ్వర! శాశ్వతశ్రుతి శిర స్సింహాస నాధీశ్వరా! 130

శా. శ్రీరంగ తుఁగచకుంభ పాళి, శిఖి రోచి ర్మండలిఁ, దుగ్ధ పా
థోరాశిఁ, దులసీ వనంబునఁ, ద్రిపాదూతిఁ బలెఁ మన్మనో
గారాప్తిఁ వసియించి సంసరణ దుఃఖంబుఁ నివారింపు మో
శ్రీరంగేశ్వర! శాశ్వత శ్రుతి శిర స్సింహాస నాధీశ్వరా! 131

వ. అనుచు సన్నుతించినఁ, బునఃప్రసన్నుం డై యతండు కోరిన
యట్ల యొసంగి య ద్దేవదేవుం డి ట్లనియె: 132

శ్రీరంగనాథుని యనుగ్రహము

క. వనజ భవ వంశ వర్ధన
ఘన మగు నీ పుష్ప మాలికా కైంకర్యం
బున నీకుఁ గల్గు సంతత
మును మత్సామీప్య పదవి ముల్లోకములఁ, 133

మ. వసుధన్ మామక గోపికా జన రతి వ్యాపార మే లీల వే
ద సమం బై వెలసెఁ దదీయ సరణిఁ ద్వత్పుణ్య చారిత్రము
న్దెసలం బ్రస్తుతి కెక్కఁ దీని వినిన న్వింన్పించినఁ బ్రాసినఁ
రసనం బేర్కొనఁ గన్నవారలకు మ ద్రాజ్యంబు నే నిచ్చెదఁ.

తే. అనఘ! 'తొండ రడి ప్పొడి' యనఁగఁ బరఁగు
నీకు నాళ్వారి పేరు నొఁగాక యనియె,

నతఁడు తొండరడిప్పొడి యాఱువార
లనఁగఁ బ్రఖ్యాతిఁ జెలు వొందె నవనియందు. 135

దేవదేవికి వైరాగ్య నిష్ఠ కలుగుట

తే. జియ్యరును దేపదేవికి నెయ్య మెసఁగ
విహిత వస్త్రాభరణ సమన్వితము గాఁగఁ
గనక పాత్ర సమర్పించి యనుపుటయును
న త్తలిరుఁబోఁడియు విర క్త చి త్త యగుచు. 136

క. పెరుమాళ్కు నా గిన్నియ,
యిరు బర్వుల పసిఁడి కాన్క యిడి, తన కిదియే
తిరువారాధనగాఁ గొని
సిరివరు రంగేశ్వరుని భజింపుచు నుండెన్. 137

ఆశ్వాసాంత పద్య గద్యములు

ఉ. న్యాయ గుణ ప్రదీపన వన చ్ఛవి లజ్జిత భారతీభవా
వ్యాయత నవ్య దేహ చరణాబ్జ కృతార్థిత తద్విదేహ య
త్యాయత బాహుదండ విహితావహచండ సుబాహుదండ గా
ధేయ మఖాధ్వ రక్షణ సుధీజన బోధ నయాధ్వ రక్షణా! 138

క. దశరథరాజ పురా జ
న్మ శత కృతాగణ్య పుణ్య మందార ఫలా!
స్వశరీర చాప టంకా
ర శరదర్గ్గ జితేంద్ర రాజ మృగేంద్రా! 139


సుగంధి. పాద పాంసు పాలి తాక్షపాద దార వేదనా!
వేదనా తదీయతాభి వేద్య భృ త్సనాదితా!

నాది తాంగ జారి చాప నాధవేది జాలకా !
వేదిజాల కాంక్షి తాభి వృద్ధ కల్ప పాదపా ! 140

గద్యము

ఇది శ్రీమదాపస్తంబసూత్ర భారద్వాజ గోత్రపవిత్ర శ్రీరామచంద్ర
కరుణా తరంగిత కవిత్వ వైభవ సారంగు నృసింహ మంత్రి
తనూభవ పరిచిత భగవ ద్భాగవత కైంకర్య విధాన
తమ్మ యాభిధాన ప్రణీతం బైన వైజయంతీ విలాసం
బను మహాప్రబంధంబునందు సర్వంబును
జతుర్థాశ్వాసము.

సంపూర్ణము



ఎమెస్కో ప్రధమ శత పుస్తక జాబితా


1. చిందుక్రింది పోకచెక్క-
   విశ్వనాథ సత్యనారాయణ (నవల) (2-వ ముద్రణ)
2 బ్రతికిన కాలేజీ-పాలగుమ్మి పద్మరాజు (నవల) (2-వ ముద్రణ)
3. సాక్షి-ముళ్ళపూడి వెంకటరమణ (సినీ స్క్రిప్టు)
4. గ్రహణంవిడిచింది-ద్వివేదుల విశాలాక్షి (నవల) (2-వ ముద్రణ)
* 5. విచిత్రనళీయం-చలం (హాస్య, వ్యంగ్య కథలు)
* 6. పిడికెడు ఆకాశం-గొల్లపూడి మారుతీరావు (నవల)
* 7. హాస్యసర్జన్-కొమ్మూరి వేణుగోపాలరావు (నవల)(2-వ ముద్రణ)
* 8. నిరీక్షణ-ఉన్నవ విజయలక్ష్మి (నవల)
* 9. కాశ్మీరపట్టమహిషి-పి. గణపతిశాస్త్రి (నవల)
*10. ఆత్మబలి-సి. ఆనందారామం (నవల)
11. సుఖంకోసం-వీరాజీ (నవల)
12. బంధమూ, అనుబంధమూ-పి. వి. కృష్ణమూర్తి (నవల)
13. స్వీట్‌హోం-ముప్పాళ రంగనాయకమ్మ (నవల) (3-వ ముద్రణ)
14. నూరు శరత్తులు-మంజుశ్రీ (నవల)
15. కోనేరు, సెలయేరు-వాసమూర్తి (నవల)
16. ఇదే దారి-బలివాడ కాంతారావు (నవల)
17. బుద్ధుని జాతక కథలు-శ్రీ శివశంకరస్వామి
18. అహం-అనర్థం-ముద్దంశెట్టి (నవల)
19. స్వయంవరణం-మహీధర రామమోహనరావు (నవల)
*20. అదృష్టచక్రం-'హరికిషన్' (నవల)
21. వక్రగతులు-ఇతర కథలు-మధురాంతకం రాజారాం
22. గిరీశం ది గ్రేట్: సెకండ్ స్టెప్-వడ్లమన్నాటి (వ్యంగ్యరచన)

23. సామాన్యుడి కామన-హితశ్రీ (నవల)
24. ప్రాణాంతక ప్రణయం-వి. యస్. అవధాని (నవల)
25. శ్రుతితప్పిన రాగం-పి. వి. రాజమన్నారు (నవల)
*26. చిట్లీ చిట్లని గాజులు-విశ్వనాథ సత్యనారాయణ (నవల)
*27. దైవమిచ్చిన భార్య-చలం (నవల)
28. రత్నకంబళం-రేవనూరి శమంత (నవల)
29. వారధి-ద్వివేదుల విశాలాక్షి (నవల) (2-వ ముద్రణ)
30. అపరాజిత-వాకాటి పాండురంగారావు (కథలు)
*31. పూల తెరలు-కోమలాదేవి (నవల)
32. అది ప్రశ్న, ఇది జవాబు-అవసరాల రామకృష్ణారావు (నవల)
33. ఇద్దరం ఒకటే-వీరాజీ (నవల)
34. కల్యాణ ఘడియ-అద్దేపల్లి వివేకానందాదేవి (నవల)
35. ప్రేయసి: ప్రియంవద-ఉషశ్రీ (జంట నవలలు)
36. దరిజేరిన ప్రాణులు-ఇల్లిందల సరస్వతీదేవి (నవల)
37. హారతి-కొమ్మూరి వేణుగోపాలరావు (నవల) (2-వ ముద్రణ)
38. వెన్నెల కాసేసింది-గొల్లపూడి మారుతీరావు (నవల)
39. సరళీస్వరాలు-నందుల సుశీలాదేవి (నవల)
40. మంచుపల్లకి: మరి తొమ్మిది-శ్రీపతి (కథలు)
41. దుఃఖితులు-రంధి సోమరాజు (నవల)
42. చైత్రపూర్ణిమ-పి. గణపతిశాస్త్రి (కథలు)
43. బ్రతుకుజోడు-ఏ. లక్ష్మీరమణ (నవల)
44. సిపాయి కూతురు-కొవ్వలి లక్ష్మీనరసింహారావు (నవల)
45. కొత్త నీరు-డి. కామేశ్వరి (నవల)
*46. లేడీ డాక్టర్-నందూరి విఠల్ (నవల)
47. పూదోటలో గంటుముళ్లు-గంటి (శిఖా) వెంకటరమణ (నవల)
48. జీవితదృశ్యాలు-మంజుశ్రీ (కథలు)
*49. లావణ్య-మాలతీ చందూర్ (నవల)

50. ఆరాధన-యద్దనపూడి సులోచనారాణి (నవల) (3-వ ముద్రణ)
51. సౌదామిని-విశ్వనాథ సత్యనారాయణ (నవల)
52. కన్యాశుల్కం-గురజాడ అప్పారావు (నాటకం) ([illegible]వ ముద్రణ)
53. జీవితాదర్శం-చలం (నవల)
54. చీకటి కడుపున కాంతి-సి. ఆనందారామం (నవల)
55. ఇంతకీ నే నెవరు?-కపిల కాశీపతి (నవల)
*56. మనుషులు, మనసులు-పవని నిర్మలా ప్రభావతి (నవల)
57. వెలుగులో నలుపు-గంధం యాజ్ఞవల్క్యశర్మ (నవల)
58. పెళ్ళి చెయ్యకుండా చూడు-కొడవటిగంటి (కథలు)
59. కవిద్వయము-నోరి నరసింహశాస్త్రి (నవల)
60. సంఘంచేసినమనిషి-పోలాప్రగడ సత్యనారాయణమూర్తి (నవల)
61. అచలం: చంచలం-దేవనూరి సుశర్మ (నవల)
*62. చీకటివారి: చిన్నవదినె-కె. రామలక్ష్మి (నవలికలు)
63. రాజశేఖర చరిత్రము-కందుకూరి వీరేశలింగము (నవల)
64. నల్లరేగడి-పాలగుమ్మి పద్మరాజు (నవల)
65. ఏటిఒడ్డున నీటిపూలు-కొలిపాక రమామణి (నవల)
66. మహానగరంలో స్త్రీ- లత (నవల)
67. చిలకమర్తి ప్రహసనములు-చిలకమర్తి లక్ష్మీనరసింహము
*68. మైదానం-చలం (నవల)
69. హాట్‌హోం-శార్వరి (నవల)
70. ఆనావీలక్: జీవనరాగం-సోకిస్ (నవలికలు)
71. 1968 కథానికలు-సంకలన: పతంజలి, మురళీధర్
*72. పుణ్యభూమి-బలివాడ కాంతారావు (నవల)
73. బేదునిజాలు-పరిమళా సోమేశ్వర్ (నవల)
74. చిత్రకారుడి భార్య-మురయా (నవల)
75. రామానుజుని ప్రతిజ్ఞ-పి. రాజగోపాలనాయుడు (నవల)
76. దూతమేఘము-విశ్వనాథ సత్యనారాయణ (నవల)

*77. హరివిల్లు-ద్వివేదుల విశాలాక్షి (నవల)
*78. కొత్త ఇల్లు-తాళ్ళూరు నాగేశ్వరరావు (నవల)
79. ముత్యాల పందిరి-పోరంకి దక్షిణామూర్తి (నవల)
80. గద్వాల చీర-పన్యాల రంగనాథరావు (నవల)
81. మేఘాల మేలిముసుగు-మాలతీచందూర్ (ననల)
*82. గణపతి-చిలకమర్తి లక్ష్మీనరసింహము (హాస్య నవల)
83. బ్రతుకు బొంగరం-రావులపాటి సీతారాంరావు (నవల)
*84. శారదరాత్రులు-వేదుల శకుంతల (నవల)
85. స్నేహబంధం-అంగర వెంకటసత్యనారాయణరావు (నవల)
86. హంపీకన్యలు-యవనవ్వనం-చలం (నవలికలు)
87. విద్యార్థి సాహితి—కథాంజలి
88. నిశ్శబ్ద సంగీతం—సి. ఆనందారామం (నవల)
89. తొణికిన స్వప్నం: తొలగిన స్వర్గం-రేవనూరి శమంత (నవల)
90. కంఠాభరణము-పానుగంటి లక్ష్మీనరసింహారావు
(సాంఘిక నాటకం)
91. నాటకాలరాయుడు-గొల్లపూడి మారుతీరావు (సినీస్క్రిప్టు)
92. త్రిశంకుడి స్వర్గం-మధురాంతకం రాజారాం (నవల)
*93. మల్లిక-పణతుల రామచంద్రయ్య (నవల)
94. ప్రేమించు ప్రేమకై-కె. రామలక్ష్మి (నవల)
95. మనిషి-నండూరి విఠల్ (నవల)
96. బుద్ధిమంతుడు-ముళ్ళపూడి వెంకటరమణ (సినీ స్క్రిప్టు)
97. మాతృమందిరము-వేంకట పార్వతీశ్వరకవులు (నవల)
98. రెండవ అశోకుడి మూణ్ణాళ్ళపాలన-
పాలగుమ్మి పద్మరాజు (నవల)
99. ఆత్మీయులు-యద్దనపూడి సులోచనారాణి (సినీనవల)
100. ఒకేపాటకు రెండు రాగాలు-
కొమ్మూరి వేణుగోపాలరావు (నవల)

* పునర్ముద్రణలో ఉన్నవి



పాఠకుల సౌకర్యానికై సరికొత్త మార్పులు!
సరికొత్త సదుపాయాలు!! సరికొత్త పద్ధతి!!

సరిగ్గా సంవత్సరానికి, సొంతానికి, సంపూర్ణపక్షమైన ఒక చిన్న గ్రంథాలయం కూర్చుకోడానికి ఘనమైన ఉపాయం హెచ్. ఎల్. పి.

—అదే ఇంటింటా స్వంత గ్రంథాలయం ప్రణాళిక:

ఏమి చేయాలి? ఏమేమి వస్తాయి?

మీరు చేయవలసిందల్లా ఒక్కటే:

నెల నెలా రూ. 7-50 చొప్పున వరసగ్గా 12 నెలలు కట్టండి.

అంతే. అంతకుమించి మరేం చేయక్కర్లేదు.

ఇక చూచుకోండి దాని ఫలితం.

(1) మీరు కట్టే ఆ మొత్తం రూ. 90 కు రూ. 136 ల ఫలితం ముడుతుంది. ఫక్తు రూ 100 లకు దేశంలో పెద్దపెద్ద సంస్థలన్నీ ప్రచురించిన సుమారు 3,500 ఉత్తమ తెలుగు పుస్తకాలు, 400 కు పైబడి ఇంగ్లీషు పుస్తకాల (Jaico & Orient Paper Backs) జాబితాలనుండి మీ యింతట మీరుగా ఏరికోరుకునే మంచి పుస్తకాలు వస్తాయి.

(2). రూ. 20 లకు పైగా విలువ చేసే పది పుస్తకాలు. మా ఉచిత పుస్తకాల పెద్ద జాబితానుండి మీ అంతట మీరుగా ఎన్నుకునేవి. అదనంగా, ఉచితంగా వస్తాయి.

(3) రూ. 6 లు ఖరీదుచేసే మా మాసపత్రిక 'పుస్తక ప్రపంచం' సంచికలు ఆ 12 నెలలూ మీకూ మా ఖర్చుతో వస్తాయి.



(4) వీటన్నిటికీ ప్యాకింగ్ రవాణాలకు దాదాపు రూ. 8-50 దాకా అయ్యే ఖర్చులు మేమే భరిస్తాము.

(5) రూ. 1-50 ఖరీదుచేసే మా పెద్ద క్యాటలాగు వేరే ఉచితంగా వస్తుంది.

అంటే—ఈ చందా మీరు కట్టే మొత్తానికి పైన—అంతలో సగానికి సగం ఉచితంగా వస్తుంది. [illegible] లెక్కగడితే మీకు సగానికి సగం [illegible] లాభ మన్నమాట.

ఇక ఇవి అందే విధానం:

మొదటి నెల చందా రూ. 7-50 కట్టగానే:

(1) మీరు ఏరి కోరుకునే 4 ఉచిత పుస్తకాలూ, (2) ఆ నెల 'పుస్తక ప్రపంచం' పత్రికా, (3) 1500 తెలుగు, 400 పైగా ఇంగ్లీషు పుస్తకాల వివరాలున్న కేటలాగులూ, (4) మీ చందా వివరాలు మీకై మీరు వ్రాసి పెట్టుకోవడానికి రికార్డు పుస్తకమూ వెంటనే అంది పోతాయి.

6 నెలలు చందా కట్టేసరికి?

మా తెలుగు, ఇంగ్లీషు పుస్తకాల కేటలాగుల్లోనుంచి మీరు ఏరి కోరుకునే రూ. 4[illegible]ల పుస్తకాలూ, మరో 4 ఉచిత పుస్తకాలూ అందుతాయి.

12 నెలలు పూర్తి కాగానే?

మరో రూ. 55 ల పుస్తకాలూ, మరో 8 ఉచిత పుస్తకాలూ అందుతాయి. ఈ 12 నెలలూ—నెలనెలా మీకు 'పుస్తకప్రపంచం' పత్రిక మీ ఇంటికి ఉచితంగా వచ్చి వాలుతుంది.

పై వాటికి ప్యాకింగ్ పోస్టేజి, రవాణా ఖర్చులన్నీ మేమే భరిస్తాము.

గడువు పూర్తయ్యాక మాటేమిటి?

12 నెలలూ పూర్తి చేస్తే మీకు కొన్ని యావజ్జీవిత సదుపాయాలు కలుగుతాయి.

(1) యావజ్జీవితమూ మా పంపిణీ పుస్తకాలన్నిటి పైనా 10% కమీషన్; రూ. 20 లకు పైబడ్డ అదరకు అదనంగా రవాణా ప్యాకింగ్‌లు ఉచితం.

(2) అవసరమైనప్పుడు రూ. 50 లు మించకుండా పుస్తకాల నెలలోగా డబ్బు చెల్లించే అరువు పద్ధతి మీద మా వద్ద తీసుకోవచ్చు.

(3) 'పుస్తక ప్రపంచం'చందాలో కూడా 10% తగ్గించబడ్డాయి.

(4) ఉత్తరోత్తరావచ్చే పెద్దా, చిన్నా క్యాటలాగులన్నీ ఉచితం.

(5) "ఇంటింటా స్వంత గ్రంథాలయాలు" ఇంటగల వారి పేర్లు ఛాయాచిత్రాలతో సహా, పబ్లిసిటీకి ఉపయోగించుకోగల విధంగా తీర్చి దిద్దిన సువర్ణ గ్రంథంలో మీ పేరూ, ఫొటో కూడా చేర్చబడతాయి.

పోతే, ఎప్పుడైనా వీడైనా అభ్యంతరం వస్తేనో? లేక అసలు మానేస్తేనో?

మీకేం నష్టముండదు. చందాగాదులు ఒకవేళ ఎప్పుడైనా, ఏ కారణంచేతనైనా అభ్యంతరంలేనే ఎంచా మానివేయవలసినా నిరభ్యంతరంగా మానివేయవచ్చు. అప్పటికి, వారు కట్టిన సొమ్ము వారికి పుస్తకాల రూపంలో మళ్ళీ తిరుగుతుంది. కాకపోతే ఈ లెక్కలో, వారికి అంతవరకూ పంపిన ఉచిత పుస్తకాలూ, 'పుస్తక ప్రపంచం' సంచికలు ధరా, రవాణా ఖర్చులు మినహాయిస్తాం.

H. L. P. ఇంత వరకు సాధించినది-

* ఇప్పటి వరకు దాదాపు 29,000 చేరాము.
* వారు కోరుకున్న పుస్తకాలు 7,00,000 పైగా అందజేశాము.
* ఇందులో 1,60,000 పుస్తకాలు ఉచితంగా పంపాము.
* ఇవన్నీ 56,000 పైగా బంగీలలో ఖర్చులు మేమే భరించి వాటా చేశాము.
* పుస్తక ప్రియుల మాస పత్రిక 'పుస్తక ప్రపంచం' 11,00,000 ఉచితంగా పంపాము.

నేడే మీరు చందాదారుగా చేరి- మీ 4 ఉచిత పుస్తకాలూ మా ఎమెస్కో ప్రధమ శత పుస్తక జాబితానుంచి ఎన్నుకోండి.

చందా కట్టే విధానం:

(1) మా ఎమెస్కో ప్రధమ శత పుస్తక జాబితానుంచి మీకు నచ్చిన 4 పుస్తకాలు ఎంచుకుని, క్రింది కూపనులో ఆ నెంబర్లు వేయండి. (2) పూర్తిచేసిన కూపనూ, మొదటి నెల చందా రూ. 7-50 మనియార్డరూ-

"ఇంటింటా స్వంత గ్రంథాలయం" ప్రణాళిక,
ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్,
రాష్ట్రపతిరోడ్డు, సికింద్రాబాద్-అనే చిరునామాకు పంపండి.

(3) తరువాత నెలనెలా రూ. 7-50 వంతున ఆయా నెల ఆఖరులోగా చందా మొత్తం రూ. 30 పూర్తి అయేదాకా పై అడ్రసుకు పంపుతూ వుండాలి-అంతే.

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, రాష్ట్రపతి రోడ్డు,
సికిందరాబాదు వారికి—

అయ్యా, మీ 'ఇంటింటా స్వంత గ్రంథాలయం' ప్రణాళికలో నన్ను ఒక చందాదారుగా చేర్చుకొనగోర్తున్నాను. మొదటి నెల చందా రూ. 7-50 మనియార్డరు ద్వారా పంపినాను. తొలి విడత ఉచిత పుస్తకాలు నాలుగూ ఈ క్రింద వేయబడిన నంబర్లవి పంపగోర్తున్నాను. మీ నిబంధనలకు బద్ధుణ్ణి.

[.] [ ] [ ] [ ]

పేరు..... ఇట్లు,

చిరునామా..... .....

ఊరు..... తేది.....

Blank Page



సారంగు తమ్మయ

వైజయంతీ విలాసము

స్వామి శివశంకరస్వామి సరస్వతీవిరచితము

ప్రవృత్తిచే జేతనుల నుద్ధరింప
జగతి నవతరించిన నిత్యసూరులు
పన్నిద్దటాళ్వారులలో విష్ణుచిత్తు
శ్రీయఃపతి వైజయంతి
వనమాలాంశ సంభూతుడు
తన పేరె 'తొండరడిప్పొడి'
(భక్త పాదరేణువు)గ దిద్దికొన్న
ప్రవన్న భావ సంపన్నుడు
రమణీ రంగుల వలఁ జిక్కియు
రంగ కృప పండించుకొన్న భక్తకవి
శృంగారగాథా మధుర మహాప్రబంధము

సరసకవి సారంగు తమ్మయ
వైజయంతీ విలాసము
(విప్రనారాయణ చరిత్రము)

Check List

Book Number	CrPoi246	**Date**	24/02/2021
Front Cover	Yes	**Back Cover**	Yes
Blank Pages	CT, 9		
Missing Pages	NO		
Prepared	Srinivas	**Scanned**	K. Yameema
BOOK SIZE	H 7 W 4.1	**Pages**	185